Smt. Roda Mistry :—It is already mentioned that the post is highly essential because the District Women's Welfare Officer is a touring Officer and when she is on Tour, the Liaison Officer will look after the work which is very important. In view of the increased work in the department also, the posts are quite essential.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ముఖ్యసేవికలు అంటే వారి పని ఏమిటి ? విలేజస్‌లో వారు ఏమి పని చేస్తుంటారు ?

Smt. Roda Maistry:—Mukhya Sevikas look into the work at the particular district headquarters level and at villages. They do not go into the entire district as Liaison Offieer is expected to go and the duties of the Mukhya Sevikas are quite different to that of the duties of the Liaison Officer.

KHADI AND VILLAGE INDUSTRIES BOARD

98—

* 223 (1071) Q.—Sri T. C. Rajan:—Will the hon· Minister for Small Scale Industries be please to state:

(a) what is the total amount of arrears of loan of Khadi and Village Industries Board in all categories pending till now ;

(b) what action does the Government propose to take to collect those loans; and

(c) how many loanees have fulfilled the conditions of the loan, and what action the Government propose to take against those who did not comply with the conditions ?

(a) The Minister for Small Scale Industries (Sri G.C. Venkanna):- Out of a total loan of Rs. 232.47 lakhs released by the Andhra Pradesh Khodi & Village Industries Board in all categories of Industries etc, a sum of Rs. 70·47 lakhs has been recovered leaving a balance of Rs. 162.00 lakhs as on 31-3-1969·

(b) The Khadi Board has been requesting the District Collectors concerned to initiate coercive proceedings for recovery of dues from the loanees as arrears of land revenue in pursuance of Sec. 19 (1) of the Board's Act· But the said Section has been struck down by the Andhra Pradesh High Court in July 1969. The Board is therefore filling civil suits for recovery of the dues.

Cases of misapporpriation have been referred by the Board to the Police for investigation and filing of charge sheets in the competent Courts and in some cases Civil suits had also been filed for recovery of dues on the basis of legal opinion.

(c) Out of 1709 units to whom loans were advanced by the Board, 687 units fulfilled the conditions of loan while 1022 units did not fulfil them. As already stated, in reply to clause (b) above the Board initiated coercive action against those who did not comply with the conditions of loan.

శ్రీ టి.సి. రాజన్ :—మంత్రిగారి స్టేటుమెంటునుబట్టి రెండుకోట్లకుపైగా అప్పులు యిస్తే అందులో 70 లక్షలు మాత్రమే న్యాయంగా. సక్రమంగా వినియోగించినట్లు, కోటి 62 లక్షలు దుర్వినియోగం— నిబంధనల ప్రకారం వినియోగించకపోవడమో లేక సొంతానికి వినియోగించుకోవడమో/జరిగింది. రెండు సంవత్సరాలనుంచి వసూలుచేస్తాము, వసూలు చేస్తాము అంటున్నారు, కాని ఏ ప్రయత్నమూ జరగలేదు. 1700 యూనిట్సులో 1022 యూనిట్సు ఏమాత్రం పని చేయతేదని తెలుస్తున్నది. వారికి అప్పులు యిచ్చేటప్పుడు సెక్యూరిటీ, జామీను తీసుకొని యిచ్చారా? లేకపోతే పర్సనల్ సెక్యూరిటీ పైన యిచ్చారా? జామీనువుంటే వారిపైన దావాలు వేయడానికి ప్రయత్నం చేస్తారా? దీనిని రాబట్టడానికి ఒక గడువు నిర్ణయిస్తారా?

శ్రీ జి.సి. వెంకన్న :—కొన్ని యిన్స్టిట్యూషన్సుకు యిచ్చారు, కొన్ని ఇండివిడ్యువల్సుకు యిచ్చారు. ఇన్స్టిట్యూషన్సు సక్రమంగా పనిచేయకుండా— ఒక్కొక్కదానిలో ఒక్కొక్కవిధంగా లాప్సెస్ వుండడంవల్ల యాక్షను తీసుకోవడం జరుగుతోంది. ఇండివిడ్యువల్సునుంచికూడా వసూలు చేయడం జరిగింది. రెవిన్యూ రికవరీ యాక్టుపైన వసూలుచేయడం జరుగుతూ వుండేది, అది హైకోర్టులో కొట్టేయడం జరిగింది. అందువల్ల యిప్పుడు దానిపైన సివిలు వ్యాజ్యాలు వేయడం జరుగుతోంది. మిస్ప్రాప్రియేషను చేసినవారిని పోలీసుకు అప్పగించి వారు ఎంక్వయిరీ చేయడం, దానిపైన యాక్షను తీసుకోవడం జరుగుతోంది. ఒక కేసులో 1 సంవత్సరం కన్విక్షనుకూడా యివ్వడం జరిగింది. రెండు వేల రూపాయల జుర్మానా వేయడం కూడా జరిగింది.

FOREIGN EXCHANGE FOR IMPORTED RAW MATERIALS

99—

* 199 (1954) Q.—Sri R. Mahananda:—Will the hon· Minister for Small Scale Industries be pleased to state:

(a) what is the quota of foreign exchange for imported raw materials for Small Scale Industries in our State in 1966-67 and 1967-68 ;

(b) whether the Government represented to the Union Ministry for Industries about the imbalances in our State about the starting of Industries ; and

(c) how many import licences for raw materials and components are issued in our State for Small Scale Industries in 1966-67 and 1967-68 ?

Sri G. C· Venkanna:—(a) and (b) In June 1966 the Government of India liberalised their policy relating to the grant of import licences for the period April 1966 March 1967 for the import of essential raw materials, components and spares for small scale industries. No quota of foreign exchange as such has been fixed for Small Scale Industries in State under this Policy. The State Government have no various occasions invited to the attention of the Government of India to the need to accelerate the pace of Industrial Development in the State and remove imbalances in the economy.

| (c) Year | No. of licences | Value in lakhs |
|---|---|---|
| 1966-67 | Not available | 255.00 |
| 1967-68 | 907 | 217.00 |

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—232 లక్షల రూపాయలు ఇచ్చామని అన్నారు. ఖాదీ ఉత్పత్తికోసం ఇచ్చారా ? లేక దంపుడుబియ్యం, ఇటికరాయి, సోపు ఇండస్ట్రీవంటి గ్రామపరిశ్రమలకు ఇచ్చారా ? వివరాలు ఇస్తారా ?

శ్రీ జి. సి. వెంకన్న :—పరిశ్రమలకోసం ఇచ్చారు,

శ్రీ జి. శివయ్య :—ఖాదీబోర్డువ్యవహారంఅంతా ఇది ఒక రాజకీయ పక్షానికి లాభంకోసం డబ్బులు పంచినట్లు తెలుస్తున్నది. ఇటువంటి పార్టీ చీలిపోయినతరువాత అధికారపార్టీవారు మిగతావారిపై రికవరీ కోసం చర్య తీసుకుంటారా ?

శ్రీ జి. సి. వెంకన్న: —ఇందులో రాజకీయాలులేవు. శివయ్యగారికి తెలుసునేమో కాని నాకుతెలియదు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యశెట్టి :—ప్రాపర్టీ లేకుండా అప్పులు ఇచ్చినట్లు తెలుస్తున్నది. ప్రాపర్టీలేకుండా అప్పుఎట్లాఇచ్చారు ? అది ఎట్లాజరిగిందో తెలియచేస్తే ప్రాపర్టీలేకుండా అప్పులు తీసుకోడానికి మేమందరంకూడా ప్రయత్నంచేస్తాము.

శ్రీ జి. సి. వెంకన్న: —పర్సనల్ సెక్యూరిటీమీద చిన్నలోన్సు ఇచ్చారు. సోషలిస్టు పాటరన్ ఆఫ్ సొసైటీ అని ఏమీలేనివారికి అప్పులు ఇవ్వాలని అంటున్నారు. ఇక్కడ ఆస్థులుఉంటేనే అప్పులుఇవ్వాలని అంటున్నారు. చిన్నఅప్పులు పర్సనల్ సెక్యూరిటీమీద ఇచ్చారు. దుర్వినియోగం జరిగితే వసూలుచేస్తారు.

శ్రీ వై. సుబ్రహ్మణ్యం (గుడివాడ) :—ఈ బోర్డు పేరు చెబితేనే నవ్వుబాటుగాఉంది. ఇదిప్రాణప్రదమైన ఖాదీ గ్రామపరిశ్రమలుగురించి అక్కడ ఎక్కడా ఏకులులేవు, రాట్నంలేదు నేసేవాడులేడు. లక్షలు అంబర్ చర్కామీద పెట్టారు. అంతా ఋణగ్రస్తం ఐపోయింది. ఒకకోటిరూపాయిలు ఖాదీతయారుచేసే ఆంధ్రదేశంలో తిరుప్పూరు ఖాదీతెచ్చి విక్రయిస్తున్నారు. దీనినిగురించి ద్వంద్వ పరిపాలన సాగుతోంది. ఈఋణాలు ఇస్తేనేకాని ఖాదీ కమిషనరు డబ్బుయివ్వము అంటున్నాడు. వారు ఇచ్చేదిలేదు అంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో లక్షలకొలది స్పిన్నర్స్, వీవర్స్, కార్డర్స్ నిరుద్యోగులై దిక్కులేకుండా ఉంటున్నారు. దీనినిగురించి తగిన పునర్విచారణచేసి తగిన వసతి కల్పించాలని ప్రార్థన.

శ్రీ జి. సి. వెంకన్న :—ఈమధ్య ఢేబర్‌గారు వచ్చారు. చర్యా పుత్తి జరిగింది. ఏవిధంగా పునరుద్ధరించాలనే ఆలోచనచేయడం జరుగుతోంది.

శ్రీ ఆర్. మహానంద :—కేంద్రప్రభుత్వానికి రిప్రజెంటుచేస్తున్నాం అన్నారు. ఫారిన్ఎక్ఛేంజి లేనందువల్ల ప్రారంభించిన పరిశ్రమలు మూలపడి ఉన్నాయని మంత్రిగారికి తెలుసునా? వాటిని రివైవు చేయడానికి రాష్ట్రం మొత్తానికి కావలసిన ఫారిన్ ఎక్స్చేంజి విషయంలో ప్రభుత్వం రిప్రజెంట్ చేసారా?

శ్రీ జి. సి. వెంకన్న: —గౌరవసభ్యులుచెప్పినట్లు ఫారిన్ ఇంపోర్టెడు రా మెటీరియల్ స్కేర్సిటీ ఏర్పడింది. కోటాసిస్టములేదు. కాబట్టి లిబరలైజు పాలసీక్రింద ఇవ్వడంఉంటుంది. స్కేర్సిటీబట్టి ఎంతభాగంవస్తే అంతాఇవ్వడం ఉంటుంది.

NON-COLLECTION OF ROYALTY FROM THE CEMENT PRODUCER

100—

* 170 (4092) Q.—Sri T. Purushothama Rao :—Will the hon. Minister for Commerce be pleased to state:

(a) the reason for not collectiong royally from the Cement Producer of Adilabad District for the period 1956 to 1964 as per the Audit report of 1967; and

(b) the amount due in the shape of royalty; and

(c) the name of the said person?

The Minister for Commerce (Sri Ankineedu Prasada Rao):—(a) & (b) In the Audit Report it was stated that even after coming in to force of the Mines and Minerals (Regulation and Development)

Act, 1957 royalty was continued to be collected from the Company on the basis of mineral (lime stone) actually consumed in accordance with the terms of the mineral renoved from the leased area and which was said to have resulted in a short collection of Rs. 67,630 for the period from June, 1958 to Sept. 1964. The matter was looked into and it was found that the royalty was being collected as per the Act on the quantity of the mineral removed and that there was no short collection as mentioned in the audit report. This position was brought to the notice of Public Accounts Committee also.

(c) M/s. A. C. C. Ltd., Mancherial.

## ADJOURNMENT MOTION

### *re*:-Suspension of Village Officers of Telangana.

Mr. Speaker :—There is one adjournment motion given notice of by Sri N. Ramachandra Reddy, Sri V. B. Raju, Sri Konda Lakshman Bapuji and Sri P. Narasinga Rao with regard to the suspension of Village Officers of Telangana by the Collectors of the Districts concerned.

I would like to hear the Members regarding the admissibility of the adjournment motion. I will ask the Revenue Minister to make a statement and I will decide about the admissibility tomorrow. Now, Sri V. B. Raju to speak.

శ్రీ వి. బి. రాజు (సిద్దిపేట) :—అధ్యక్షా, నేనుక్లుప్తంగా మనవిచేస్తాను. 8–4–69 నుంచి తెలంగాణా గ్రామోద్యోగులు సమ్మెలో ఉన్నారు. అప్పుడు ఒకసారి వారినిపిలిచి ప్రభుత్వం మాట్లాడడం జరిగింది. ఇప్పటికి కూడా మొత్తం తొమ్మిదిజిల్లాలలో చాలాభాగంలో ఈసమ్మెనడుస్తోంది. దీనివల్ల ఏమినష్టం జరుగుతుందనేది మనం ఆలోచిస్తే అసలు ప్రభుత్వరెవెన్యూ వసూలు విషయం అలాఉంచండి. గ్రామాలలో లావోనీ రూల్సుక్రింద భూమిపంపకం ఆ రికార్డులన్నీ గ్రామఉద్యోగులవద్ద ఉంటాయి గనుక వారిసహకారం లేనిదే ఈ పనిజరగదు. గ్రామపరిపాలన అరాజకపరిస్థితిలో ఉంది. ఇంతకంటెనష్టం కలిగేది మరొకటిలేదు. ప్రభుత్వబొక్కసానికి నష్టం, ప్రజాఅవసరాలకు నష్టం దీనివల్ల విపరీతంగా జరుగుతోంది. గ్రామఉద్యోగులు వతన్‌దారీ రద్దుకాకూడదని ఆందోళనచేసారు. దానివిషయంలో ప్రభుత్వనిర్ణయం తీసుకున్నతరువాత వారు హైకోర్టుకు వెళ్ళారు. పరిష్కారం ఏమిటో తెలియదు. ప్రభుత్వం దీనిపై ఏమిఆలోచిస్తున్నదో కూడా తెలియదు. వారికి రెవెన్యూ వసూలుపై ఒకస్కేలుపై కమిషనుఇస్తారు. రెవెన్యూవసూలు చేయకపోవడంవల్ల వారికిఏమీరావడంలేదు. పనిచేసినా చేయకపోయినా ఇచ్చేజీతంవారికిలేదు. వసూలుచేస్తే వచ్చేకమిషనుమాత్రమే. ఇటువంటి కార్యక్రమాలు జరుగకపోతే సామాన్యజీవితంనడిపే నీరడీలు, సేత్‌సిందీలు గ్రామంలో పేదవారిలో పేదవారుకాబట్టి వారికి ఇబ్బందికలుగుతోంది. ఈ అరాజకపరిస్థితివల్ల సమాజంలో ఒక అస్థిరపరిస్థితి ఏర్పడుతోంది. ఈరకంగా ఏప్రెలు 1969 నుంచి ఇప్పటివరకు జరుగుతోందంటే ఎంతనిర్లక్ష్యంగాఉన్నారో

అర్థంఅవుతుంది. కొంతమందిసభ్యులము శ్రద్ధతీసుకొని ప్రభుత్వ ఉద్యోగులతోను రివెన్యూ సెక్రటరీతోను చెప్పడంజరిగింది. వారినిపిలిచి న్యాయంగా సామరస్యంగా పరిష్కారం చేయాలని ఈవిధంగా వదలడంవల్ల పరిస్థితులు చెడిపోతాయని. ఈసభకార్యక్రమాన్ని ఆపి చర్చకు దీనిని తీసుకోవలసిఉంటుంది. ఇంతకంటె ప్రమాదకరమైన పరిస్థితి ప్రభుత్వయంత్రాంగానికి మరొకటిలేదని స్పష్టంగా మనవిచేస్తున్నాను.

(Sri Ahemed Hussain in the Chair)

శ్రీ జి. రాజారాం (బాల్కొండ) :—అధ్యక్షా! శ్రీయుతులు రాజుగారు యింతవరకే తెలంగాణా గ్రామోద్యోగులు గత సంవత్సరం నుంచి సమ్మెపైన ఉన్నారు. వారి కోరికలను గవర్నమెంటుకు అప్పుడప్పుడు నివేదించుకున్నారు గాని యింతవరకు గవర్నమెంటు ఏమీ చర్య తీసుకోలేదని చెప్పారు. మొన్ననే వారి డిమాండ్సు కన్‌సీడ్ చేసే బదులు, గ్రీవెన్సెన్స్ దూరం చేసే బదులు డిస్మిసల్సు సస్పెన్షన్స్ మొదలుపెట్టారు. బోధన్ తహసీల్దారు యిచ్చిన ఒక ఆర్డరును తమ దృష్టికి తెస్తున్నాను. As per the instructions contained in the Government Memo-communicated in the Collectorate reference cited-- who are on strike replaced under suspension with immediate effect as they failed to report to duty. బోధన్ తాలూకాలో 20 మందిని ఫిబ్రవరి 2వ తేదీన సస్పెన్షను చేయడం జరిగింది. ఆరుమూరు, కామారెడ్డి, యావత్తుతాలూకాలలో సస్పెన్‌షన్ ఆర్డర్సు కలెక్టరు యివ్వడం మొదలుపెట్టారు. దీనివల్ల అసంతృప్తి కలగడమే కాకుండా అన్‌రెస్టు కూడా బయలుదేరినది. ఇది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది అని భావిస్తున్నాం. కాబట్టి దీనిని చర్చించడానికి వీలుగా ప్రభుత్వం ఈ అడ్జర్నమెంటు మోషనును అడ్మిటు చేసి రెండు గంటలు డిస్కసు చేయడానికి అవకాశం యివ్వాలని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్):— అధ్యక్షా! 8–4–69 నుంచి విలేజ్ ఆఫీసర్సు సమ్మెమీద ఉన్నారు. దానివల్ల ప్రభుత్వానికి నష్టం అయితే కానీయండి, బాధ లేదు. కానీ ప్రజలకు కూడా చాలా యిబ్బంది కలుగుతున్నది. తక్కావీ లోన్సు కావాలన్నా సొసైటీ నుంచి అప్పు కావాలన్నా కోర్టులో లాండ్ డిస్‌ప్యూట్స్‌లో సర్టిఫికెట్సు కావాలన్నా ఏమీ దొరకకుండా తెలంగాణా మొత్తం విలేజి అడ్మినిస్ట్రేషను స్థంభించిపోయింది. ఎన్ని మెమోరాండాలు పెట్టుకున్నా సమస్యను పరిష్కారం చేయడానికి బదులు కేలస్ యాటిట్యూడ్ అవలంబించారు. సఫర్ అయేది తెలంగాణా ప్రజలేకదా అనే వైఖరితో రివిన్యూమంత్రిగారు ఆలోచిస్తున్నారేమో తెలియదు. ఈ సమస్య పరిష్కరించకుండా ఆల్టర్నేటివ్ అరేంజిమెంట్సు కూడా చేయలేదు. వారి డిమాండ్సు సరియైనవి కాకపోతే పిలిచి ఆల్టర్నేటివ్ అరేంజిమెంట్సు చేసి విలేజి లెవెలు అడ్మినిస్ట్రేషను చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. పార్ట్ ఆఫ్ ఖమ్మం, పార్టాఫ్ నల్గొండ, పార్ట్ ఆఫ్ వరంగల్లు తప్పితే తక్కిన 8 జిల్లాలలో హండ్రెడ్ పర్సంట్ సమ్మె చేస్తున్నారు. ప్రజలు నానా బాధలకు గురిఅవుతున్నారు. వారి డిమాండ్సు ఏమిటో, వాటిని ప్రభుత్వము

ఎంతవరకు అంగీకరించకలుగుతుందో లేదో అవన్నీ చర్చించడానికి అయిదు పది నిముషాలు చాలవు. అందువల్ల రూలు 68 క్రింద అడ్జర్నమెంటు మోషను యివ్వడం జరిగింది. దీనిని చర్చకు అడ్మిటు చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— అధ్యక్షా! ఇది చాలా ముఖ్యమైన విషయము. దీనికి సంబంధించిన కొన్ని వివరాలు జిల్లా కలెక్టరు నుంచి తెప్పించుకుంటే యింకా ఉపయోగకరంగా ఉండేది. అయినా మనవిచేస్తున్నాను. ఖమ్మంమెట్, నల్గొండ వరంగల్ ఈ మూడు జిల్లాలలో స్ట్రయిక్ ఉందని చెప్పడానికి అవకాశం లేదు. అసలు తెలంగాణాలో ఒక రిజిస్టర్డ్ అసోసియేషన్ ఉంది. తెలంగాణా పతన్‌దార్స్ అసోసియేషన్ ఉంది. అది రికగ్నైజ్డు అసోసియేషన్. They are not on strike as I could see ఇప్పుడు తెలంగాణా విలేజి ఆఫీసర్సు అసోసియేషన్ అనేది ఉంది. వారు మట్టుకు స్ట్రయికు మీద ఉన్నారు. ఆ జిల్లాలలో కూడా చాలామంది చేరినారు, అధ్యక్షా! ఇంకా కొంతమంది చేరుతున్నారు. మరి వారు అడిగిన కోరికలు యిక్కడ సూచన చేసిన ప్రకారం (1) Recognition of hereditary system–that is a matter with the Court. (2) Increase of scales by three times. గవర్నమెంటు పరిస్థితిని బట్టి ఉంటుంది. (3) సెపరేట్ తెలంగాణా. ఈ మూడు కోరినట్లుగా చెప్పబడినది. ఇక్కడ కూడా అధ్యక్షా! నేను విన్నవరకు ఒక మహబూబ్‌నగర్ జిల్లాలోనే వీరిలో కొంతమంది అన్‌క్వాలిఫైడ్ పీపుల్ ఉన్నారు. మామూలుగా ప్రభుత్వం అన్‌క్వాలిఫైడ్ పీపుల్ ఉంటే తీసివేసి క్వాలిఫైడ్ వారు దొరికితే చేర్చడం జరుగుతూ ఉంటుంది. అందువల్లనే నేను విన్నది మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడెక్కడైతే అన్‌క్వాలిఫైడ్ పీపుల్ స్ట్రయిక్ మీద ఉన్నారో వారందరికి నోటీసు యిస్తే దాదాపు 4–500 మంది వారం పదిరోజులలోపల చేరిపోయినారు మిగతా జిల్లాలలో ఏమిజరుగుతోందో తెలియదు. నిజమే మనము పట్టాలు యివ్వాలనే ఈ కాలంలో గ్రామోద్యోగులు సహాయపడకపోతే ఈ కార్యక్రమం కొంచెం సక్రమంగా జరగడానికి అవకాశము ఉండదు. ఈ కార్యక్రమం సక్రమంగా జరగాలనే ఉద్దేశ్యముతోనే ఆల్టర్నేటివ్ అపాయింటుమెంట్సు చేయడానికి ప్రభుత్వము నిర్ణయించి ముందుకు పోతున్నది. ఆల్టర్నేటివ్ అపాయింటుమెంట్సు జరగకుండా పోతే జరిగే పరిస్థితి యోచన చేయవలసి వస్తుంది. చూస్తాం. ఇప్పుడు చాలమంది చేరుతున్నారు. బీదవారు నీరడి....

శ్రీ వి. బి. రాజు :— ఇప్పుడు మెరిట్స్ ఆఫ్ ది కేసులోకి పోయి చెప్పాలంటే చాలా దీర్ఘంగా చెప్పవచ్చు. దానికోసమే చర్చ కోరుతున్నాము. This is a serious matter. It is a very important matter. It is effecting the programme and it has been one longstanding. ఆ విషయమే కదా మనం చర్చిస్తున్నాం.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— గౌరవ సభ్యులు దీనిలో మునిగి తేలినవారు.

Sri V. B. Raju :—It is not a personal matter. Instead of going into the details actually at this stage, please state whether it is, in the point of view of the Government, important or not. Is it emergent or not. Is it serious or not?

Sri P. Thimma Reddy :—It is not all emergent. It is not at all serious. For this reason, I am telling....

శ్రీ టి. పురుషోత్తమరావు :—అది ముఖ్యమని మంత్రిగారే కదా చెప్పారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఉన్న పరిస్థితులు చెప్పవలసి ఉంది. కోర్టులో అవునంటే కాదన్నట్లు చెప్పడం కాదు.

(Some members rose to say)

Mr. Chairman :—Please here me. Please resume your seats.

Sri V. B. Raju :—What is the procedure the chair is adopting. Do you want us to discuss on the subject; or do you want to satisfy that it is an emergent matter or not ?

మిస్టర్ చైర్మన్ :— వారు చెప్పిన తరువాత మీకు ఆపర్ట్యూనిటీ యిస్తాను.

Sri C. V. K. Rao :—Mr. Speaker, Sir. Whether the Minister is raising an objection for the leave is being granted, that is the point to be decided by the Speaker.

మిస్టర్ చైర్మన్ :-- మంత్రిగారు చెప్పినది వినినతరువాత చర్చకు అవకాశం ఉందో లేదో చైర్ డిసైడ్ చేస్తుంది.

Sri C. V. K. Rao: -On that point....

Mr. Chairman ;—Please resume your seat.

శ్రీ సి. వి. కె రావు :-- మంత్రిగారు చెప్పినది విన్నతరువాత డిసైడ్ చేస్తానని స్పీకరుగారు చెప్పార. కాని మంత్రిగారు ఏమి చెబుతున్నారో అర్థం కావడం లేదు.

మిస్టర్ చైర్మన్ :— వారికి అర్థం అయేటట్లు చెప్పండి.

శ్రీ టి. పురుషోత్తమరావు :— అర్థం అయేటట్లు చెప్పవలసినదని వేరే సలహా అక్కర లేదు. అడ్జర్నమెంటుకి సంబంధించిన అంశం ముఖ్యమంటారా అనరా ? కేసు యొక్క మెరిట్సులోకి పోనక్కర లేదు. మెరిట్సుగురించి మేము చెప్పడానికి అవకాశం లేకుండా వారు చెప్పకూడదు. అడ్జర్నమెంటు మోషను మీద చర్చకు సంబంధించిన విషయం మాత్రమే చెప్పాలి. మెరిట్సులోకి పోకూడదు.

మిస్టర్ చైర్మన్ :— దయచేసి వారు చెప్పేది వినండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అధ్యక్షా, అది అడ్జర్నమెంటు మోషనుకు తగినంతటి సమస్య అవునా కాదా అనేదానికి నేను వివరాలు చెప్పకుండా సభ

ఊహించుకోలేదు. పరిస్థితి గురించి నేను మనవి చేస్తున్నాను. ఇది కొన్ని జిల్లాలకు సంబంధించి అడ్జర్నమెంటు సమస్య అవుతుందా కాదా అంటే కాదని మనవి చేస్తున్నాను. గ్రామాలలో భూములు పట్టాలు యిస్తున్నాం కాబట్టి విలేజి ఆఫీసర్సు అసిస్టెన్సు చాలా ఉండాలి అందువల్ల ఆ రీత్యా ముఖ్యం అంటున్నాం. అంతేకాని అడ్జర్నమెంటుకు ముఖ్యమని మనవిచేయలేను. వీరు చాల మంచి వారు నోటీసులు యిచ్చిన తరువాత త్వరగా ఉద్యోగాలలో చేరుతున్నారు. అన్ క్వాలిఫైడ్ వారిని తీసివేసి వేరే పెట్టాలని ప్రభుత్వము యోచన చేసినది. నీరడీలు చిన్న ఉద్యోగులు. వారికి ఏమి లేదని. వాతావరణము ఇట్లా వున్నది కాబట్టి స్ట్రయిక్ పైన వున్నారని, వారు చెప్పడము జరుగుతున్నది. ఇది ఫిజల్ ఔట్ అవుతుందనో, త్వరలో సమస్య పరిష్కారము అవుతుందనో అనుకొని దీనిని రచ్చకు ఈడిస్తే బాగుంటుందనే ఆలోచన వుంటే వుండవచ్చును. It is not at all serious, it is not at all prominent and it need not be brought for any further discussion before the Houe·

Mr· Chairman :—The ruling will be given by the Hon. Speaker tomorrow.

## BUSINESS OF THE HOUSE

శ్రీ పి. నరసింగరావు :—అధ్యక్షా, ముఖ్యమైన విషయము. ఇది వరకు ఫారెస్ట్ మినిష్టరుగా వుండి, ఇప్పుడు మునిసిపల్ అడ్మినిస్ట్రేషను మంత్రిగా వున్నవారిపైన హైకోర్టు పాస్ చేసిన స్ట్రిక్చర్స 21 తేది హిందూ పత్రికలో వచ్చినది. The Division bench of the Andhra Pradesh High Court to-day observed that the then Minister for Forests....

మిస్టర్ చైర్మన్ :— జీరో అవరు పూర్తి అయినది. ఏదైనా కాని నోటీసు యివ్వండి. నోటీసు లేనిదే ఎట్లా అలా చేస్తారు ? రూలు 68 క్రింద కాని 74 క్రింద కాని నోటీసు యివ్వండి.

శ్రీ పి. నరసింగరావు :— అధ్యక్షా, నేను చాల ఇంపార్టెంటు విషయము రెయిజ్ చేశాను.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker:—That question was raised even yesterday. Some members said that in the light of the strictures made by the High Court, the Minister for Municipal Administration should resign. That is the contention of their members. Yesterday, the Minister for Municipal Administration was not present. To-day Mr. Badri Vishal Pitti has given notice of a Censure Motion on this issue.

Sri P· Narasinga Rao :—That is different, Sir.

Mr. Speaker :—Please hear· I said I will consider about it tomorrow and hear about it tomorrow. The effect of the Censure Motion, if I admit it, naturally....The second thing is, yesterday

he has given notice of a censure motion against the Chief Minister and some other Minister also. It has not come to me. But just now I went through it. If the Censure Motion is given against the Chief Minister, naturally if the motion is passed, the Chief Minister goes and the entire Ministry goes.

Sri P. Narasinga Rao :—Each issue has got to be decided on its own merits.

Mr. Speaker :—As far as he is concerned in the light of the strictures made, according to you, against the Chief Minister and also the Minister for Municipal Administration etc., they don't deserve to be in office. That is according to you. But they have got to decide themselves. Anyhow, since there is a Censure Motion it can be taken against the Chief Minister and everybody. Under the rules there is no provision for moving a Censure motion against the Chief Minister or any other minister. But it amounts to Non-confidence motion. Instead of saying it Non-confidence motion, you are saying a Censure Motion.

Sri P. Narasinga Rao :—What about the privilege issue against the Minister?

Mr. Speaker :—That is separate. Now I am only saying, I will take it up tomorrow. Kindly go through any of the rulings of the other legislatures in the country and also see the rules whether a censure motion can be moved against the Minister or against the Chief Minister. If there is any ruling to substantiate or in support of your contention, I will certainly admit it.

Sri G. Raja Ram :—I now submit that according to our rules of Procedure, there is no provision for a Censure Motion and there is no provision also to move No-confidence Motion against an individual Minister. If at all a motion has to be moved a motion of No-confidence in the entire Council of Ministers has to be moved under the Rules. As Rules do not permit us to take us individual censorship, I have got to make a request to you, Sir. For mistakes, omissions and commissions by individual ministers, the High Court has passed certain strictures. So, either assure us that you will take up as a Censure Motion or you will take up this as an issue to be discussed in the House in some other form.

Mr. Speaker :—Mr. Rajaram, you have raised a very pertinent point. The question is that you want me to admit it as a Censure Motion.

Sri G. Raja Ram :—You have to find out a way to discuss this matter.

Mr. Speaker :—Under the rules there is no provision. I have not yet examined it so for whether there are any rulings of any legislature in this country in support of your contention that a Censure Motion can be moved against a Minister or even against the Chief Minister. If there is any such thing, bring it to my notice and I will certainly admit. The only question is if it is a question of moving a Censure Motion against a Minister on the ground that he does not deserve to be in office for certain reasons, it is a different matter; but if the Chief Minister allows him

to continue in office, naturally he may not go. If there is any ruling in support of your contention, I am prepared to accept it.

Sri N. Ramachandra Reddy (Dornakal) :—It is not our intention that we should go into all these technicalities whether it is a Censure Motion or no confidence motion against a Minister or the Council of Ministers. A certain matter has been raised by Mr. Rajaram. It has to be considered on its own merits. The High Court has passed certain strictures and there are traditions—democratic traditions of various legislatures Parliament and even other countries also. There are very many good traditions. In order to preserve....

Mr. Speaker :—You are a man with much more experience. I am not worried about it. I am only worried about one thing as to how it should come up for discussion before the House under the Rules.

Sri N. Ramachandra Reddy :—Any motion can be admitted.

Mr. Speaker :—Then give me notice of motion under the Rules, if you want. But if you want me to go against the rules I am not prepared to do.

Sri N. Ramachandra Reddy :- A motion can be given and it can be discussed But there are some moral standards and they have to be observed.

Mr. Speaker :—That is a different matter. Even on the other day I made casual observation and an objection was taken to. I said if a statute is struck down by any High Court or any judicial authority on the ground that it is unconstitutional or opposed to fundamental rights or something like that, I don't know, whether the entire ministry should go. I am not holding the brief on behalf of the Government I don't know what they want to say. Now according to you only extracts of the judgment have appeared in the Press.

We know the High Court has passed some strictures against particular Ministers. The question is, you think that the Minister does not deserve to be in office. But the question is, should a motion not come before the house? Otherwise, I am not worried in the least.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— ఒక స్టేటుకు సంబంధించి హైయ్యస్ట్ జ్యుడిషియరి హైకోర్టు. హైకోర్టు జడ్జిమెంటులో కొన్ని స్ట్రిక్చర్స్ ఇస్తే అది సెన్సర్ కాదని మన ఎసంబ్లి అభిప్రాయం హోల్డ్ చేసే అవకాశము మనకు వున్నదా ? దీని విషయంలో తమరి క్లారిఫికేషన్ కావాలి అధ్యక్షా.

Mr. Speaker :—It is a question of the House expressing an opinion. It will express its opinion or decide a particular issue on its own merits, when the issue is before the House.

శ్రీ జి లచ్చన్న :—ఇష్యూ వస్తే హౌస్ అభిప్రాయం చెప్పవచ్చు. మన డెమోక్రసిలో హైకోర్టు ఒక ముఖ్యమైన వింగ్. అది ఒక మంత్రిగారు

తప్పుచేశాడు అని తీర్పులో చెప్పిన తరువాత, ఒక స్ట్రిక్చర్ ఇచ్చిన తరువాత అది సెన్సర్ కాదని మన ఎసంబ్లి భావించి............

మిస్టర్ స్పీకర్ :— సెన్సర్ అవునా కాదా అని నిర్ణయించేది ఎవరు అని అడుగుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— తమరు క్లారిఫై చేయవచ్చునేమో.

Mr. Speaker :—You don't expect the Speaker to express any opinion for or against any particular issue. I am not prepared to do that. I do not do it. It is not proper also.

శ్రీ జి. లచ్చన్న :— ఇది కాన్‌స్టిట్యూషనల్ కస్వెష్చను సర్.

మిస్టర్ స్పీకర్ :— ఏ కస్వెష్చన్ అయినప్పటికి నా అభిప్రాయం అడగడం న్యాయంకాదు I do not know whether any Speaker expressed any opinion on any issue before the House.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :— సెన్సర్ అవునా కాదా అనేది వారి అంతరాత్మ చెబుతుంది.

మిస్టర్ స్పీకర్ :— ఎవరి అంతరాత్మ ఏమి చెబుతుందో వారికే తెలియాలి కాని మనకు ఎలా తెలుస్తుంద ?

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :— మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడి 20 సంవత్సరాలైంది. ఈ కొద్ది కాలంలోనే మంచి సాంప్రదాయాలు ఏర్పడ్డాయి. మనకు యిదివరకు సభానాయకులుగావున్న సంజీవరెడ్డిగారు 33 వ సంవత్సరంలో సుప్రీంకోర్టు తీర్పు బల్ల ముందుకు రాకపూర్వమే, పత్రికలో రేడియోలో చెప్పినంతమాత్రానే అదికూడా డైరెక్టు స్ట్రిక్చర్ కాదు, బై ఇంప్లికేషన్ వారు ఇన్‌వాల్వ్ అయినారన్నారు. వెనకాముందూ ఆలోచించకుండా రాజీనామా ఇచ్చారు. అంతరాత్మమీద ఆధారపడి పనిచేసే వీరు అంతరాత్మను ఎందుకు మభ్యపెడతారు ? ఒకరు ఒక బాట వేసినప్పుడు ఆ బాట వెంబడి పొమ్మని తమరు ఎందుకు చెప్పకూడదు. If I am not embarrassing you ?

Mr. Speaker :—Kindly don't put me in that position.

Dr. T. V. S. Chalapathi Rao :—That is why I said, 'if I am not embarrassing you. I withdraw that.

Mr. Speaker :—Let us see what the Minister himself has got to say about it. Let us hear him. What do you say, Mr. Chenchu Rama Naidu garu ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, మొన్న పత్రికలో జడ్జిమెంటు చూశాము. దానిలో ఒక మాట అన్నారు. ఇది గాలా దురదృష్టకరం. గవర్నమెంటు ఆఫీసును స్వంత ఆఫీసుగా వ్యవహారింపచేసుకొని పని చేశారు అని, అది ఎంతవరకు నిజమో జడ్జిమెంటు కాపి చూస్తే తెలుస్తుంది. అది నిజమే అయితే ఎవరూ సెన్సర్ చేయువలసిన అవసరంలేదు. హైకోర్టే సెన్సర్ చేసింది. కాంటెస్ట్ ఏమిటనేది నాకు అక్కరలేదు. వర్డిక్ట్ పేపరులో

వచ్చింది, పబ్లిక్‌లో వచ్చినప్పుడు దానిగురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది? ముఖ్యమంత్రిగారు దానిగురించి జోక్యం కలిగించుకోపోతే కొన్ని లక్షల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయివుండేది అని వారు చెప్పారు. మంత్రిగారిమీద సీరియస్‌గా వారు ఇచ్చారు. ఇంత డైరెక్టుగా ఇచ్చిన జడ్జిమెంటు ఇంకోటి లేదేమో. ఇంత స్ట్రాంగ్‌గా చెప్పిందికూడా లేదేమో. దానిని గురించి ప్రభుత్వం తగినట్లు ఆలోచించి వ్యవహరించకపోతే ప్రజాస్వామ్య సూత్రాలను అనుసరించిన వారు కాము.

Mr. Speaker :—Let us hear him· This issue is coming tomorrow. Sri Badri Vishal Pitti has given notice of a motion· I will take up that issue. It can be heard. The only thing is, I may not be able to allow discussion on this issue, unless some Member gives notice of some motion.

శ్రీ జి. లచ్చన్న :— మంత్రిగారు తమ అభిప్రాయం చెప్పడంకన్నా ముఖ్యమంత్రిగారు దీని గురించి చెప్పడం కనీసం వారి డ్యూటీ. తాను నియమించిన మంత్రివర్గం ఇది. తాను నియమించిన మంత్రిమీద ఒక స్ట్రిక్చర్ ఇవ్వబడినప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమి అభిప్రాయపడుతున్నారో వారు చెప్పడం మంచిది.

Mr. Speaker :—Don't you want the Minister to say ?

శ్రీ జి. లచ్చన్న :—మీకు అడగటానికి హక్కువుంది. వారు చెప్పటానికి హక్కువుంది. కాని ముఖ్యమంత్రిగారిని పిలిపించి అడిగితే ధర్మంగా వుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ధర్మంగా ఏమి వుంటుందో మీకే తెలియాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఒక్క సంజీవరెడ్డిగారే కాదు అధ్యక్షా, కోర్టు తీర్పు వ్యతిరేకంగా ఇచ్చినప్పుడు చెన్నారెడ్డిగారుకూడా రిజైన్ చేశారు.

శ్రీ జి. లచ్చన్న :—ప్రధాన మంత్రిగారు రిజైన్ చేయమంటే వారు చేశారని విన్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అది నాకు తెలియదు లెండి. ఏమైనా హైకోర్టు ఒక తీర్పు ఇచ్చి మంత్రిగారిపై కొన్ని స్ట్రిక్చర్స్ ఇచ్చిన తరువాత వారు రిజైన్ చేయకుండా హౌస్‌లో తీర్మానం తీసుకురావాలి. నోటీసు ఇవ్వాలి అనడం విచారకరంగావుంది. హైకోర్టు డెసిషన్‌ను ఒప్పుకోవాలా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు (మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి).— అధ్యక్షా, ఇది రేపు ఎలాగూ వస్తుంది కనుక నేను రేపు చెబుతాను.

Mr. Speaker :—You can make the statement tomorrow.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTENCE

*re* : NEED FOR PROVIDING RELIEF WORKS IN YELLAREDDY TALUK

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నిజామాబాదు, బీదరు, కామారెడ్డి ఎల్లారెడ్డి ఇక్కడ ధాన్యానికి పురుగుపుట్టి పంట పాడయి రయితులకు నష్టం కలిగి తినడానికి తిండిలేక పశువులకు మేతలేక బాధపడుతున్నారు. కలక్టరు స్థానిక యం. ఎల్. ఎస్. చర్చించాము. ధాన్యం పాడయితె వారికి

(Sri Ahmed Hussain in the Chair)

తిండిలేదు పశువులకు మేతలేదు అందుకని మేము వీరికి పనులు కల్పించడానికి నిర్ణయించాము. నేను పేపరు స్టేటుమెంటుకూడ ఇచ్చాను. కన్సరన్డ్ మినిస్టరుగారికి లెటరువ్రాస్తే జవాబులేదు. రిప్లయి రాలేదని నేను బాధపడటం లేదు. ప్రజలు బాధపడుతున్నారు. రయితులను ఆదుకోకపోతే బాధపడతారు. వారికేదో పని దొరికేలాగున మంత్రిగారు యోచించి మంత్రిగారు వారికే విధమయిన సహాయం చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, యీ విషయంలో కలక్టరుగారినుంచి వివరాలు తెప్పించాము. ఇప్పుడుండె పంటకు దెబ్బ తగలలేదు. పోయిన కరిపులో కొన్ని ప్రాంతాలలో పయిరులకు రోగాలు వచ్చాయి. కలక్టరు ఇన్ఫర్మేషను ప్రకారం An area of 3,223 acres was sprayed by aircraft and another area of 400 acres by hand and power operated sprayers to control the disease, as per thereport of the Collector in that taluk Therefore, the damage caused by the disease varied from 10 per cent to 25 per cent, and no famine conditions are previling in Yellareddi Taluk.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అయితే మంత్రిగారు ఎటువంటి సహాయం చేయరన్నమాట. స్ప్రే చేస్తారు. డబ్బున్నవారు స్ప్రే చేయించుకుంటారు. డబ్బులేనివారు స్ప్రే చేయించుకోలేరు. యీ వ్యాధి ఒక పొలంనుంచి మరొక పొలమునకు ప్రాకుతుంది. ఫ్రీగా ఎందుకు స్ప్రే చేయించరాదు. వారికేమైనా ధన సహాయం చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పంటలు పూర్తిగా చెడిపోలేదు. 10—25 శాతం అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో పోయినాయంటున్నారు పంటలు. అక్కడ ప్రత్యేకమయిన చర్యలు ఏమయినా తీసుకోవలసిన అవసరముందా లేదా అని కలక్టరును అడిగి వారి రిపోర్టు వచ్చినతరువాత చూస్తాము.

## re : ALLEGED LEFT-COMMUNIST ATROCITIES IN NARAYANAPUR POLICE STATION LIMITS

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :--అధ్యక్షా, యీ రాష్ట్రంలోగాని యీ దేశంలోగాని ప్రభుత్వాలు ప్రజాస్వామ్యం స్థాపించి ప్రజలకు శాంతిభద్రతలు కాపాడేటట్లు లేదు యీ రాష్ట్రంలో కమ్యూనిస్టు అరాజకాలు బాగా పెరిగి పోయినాయి. ముఖ్యంగా లెఫ్ట్ కమ్యూనిస్టులు గవర్నమెంటు సహకారముందని చెప్పి గ్రామాలలో చేసే భీభత్సవం చూస్తే విచారం కలుగుతుంది. కాంగ్రెసు మంత్రులు కొంతమంది కమ్యూనిస్టుల సహకారంతో గ్రామస్థులపయిన అరాచకం చేస్తున్నారు. నా కాన్స్టిట్యూయన్సిలో నారాయణపురం పోలీసు స్టేషనుంది. గత రెండు సంవత్సరాలుగా అక్కడ జరిగే దారుణాలు హృదయవిదారకంగా ఉన్నవి, ప్రజలు కమ్యూనిస్టులకు భయపడి పోలీసులకు రిపోర్టు ఇస్తే పోలీసులు కమ్యూనిస్టులకు ఆ రిపోర్టు చూపించి ప్రజలను కొట్టిస్తున్నారు. అందువలన గత రెండు సంవత్సరాలుగా ఆ పోలీసు స్టేషను పనిచేయడంలేదు. అక్కడ రైతులు భయపడి కంప్లయింటులు చేయడంలేదు. ఆ గ్రామాల్లో పంటలు పాడుచేయడం, ఇంజనులు పగులకొట్టడం, ఇళ్ళు దోచుకొనడం ప్రజలను భయపెట్టడం చేస్తున్నారు. పోలీసు సబ్ఇనస్పెక్టరును పుట్టపాక గ్రామంలో కొట్టడం జరిగింది. ఇలాగే కంటిన్యు అయితె బెంగాలులో కేరళలో ఏ విధంగా లెఫ్ట్ కమ్యునిస్టులు ఫలితాలు వస్తున్నాయో అదే విధంగా మన రాష్ట్రంలోనూ రాగలవని మనవి చేస్తున్నాను, గవర్నమెంటుకు ఎన్నిసారులు మొరపెట్టుకున్నా ఏమీ చేయలేదు. పుట్టపాక గ్రామంలో సర్పంచి విషం తిని చనిపోయిన సంగతి తమకు తెలుసు. ఆ సర్పంచిని కమ్యూనిస్టులు కొట్టడంవలన తన ప్రాణ రక్షణ ఆత్మరక్షణ గౌరవరక్షణ లేనందువనన విషం తిని చనిపోయినాడు. ఇదంతా చూస్తుంటే లా అండ్ ఆర్డరు మెయింటెయిను చేసేట్లులేదు ప్రభుత్వం. మా మంత్రిఅయిన వాసుదేవరావుగారు కమ్యూనిస్టుల సహకారంతో గ్రామాలకు వెళ్ళి గ్రామస్థులను కొట్టించారు. ఇటువంటివి వెంటనే కంట్రోలు చేయించాలని కోరుతున్నాను. మంత్రిగారి జవాబు నాకు తెలుసు. పోలీసు స్టేషనులో కంప్లయింట్సు లేవంటూరు. పోలీసులలో నమ్మకం లేనప్పుడు కంప్లయింట్సు వలన జరగదని నేను మంత్రిగారికి చెప్పాను. మంత్రిగారు వెంటనే ఎంక్వయిరి చేయించాలని కోరుతున్నాను. ఒక రెండు రోజుల క్రితం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కొత్త బిచ్చగాళ్ళు నా గ్రామంలో కొంతమందిని కొట్టారు. వెంటనే మేము ఎదుర్కొన్నాము. పోలీసులు కొంతమందిని అరెస్టు చేశారు. యీ విధంగా అయితె ఆంధ్రప్రదేశ్ కూడ వెస్ట్ బెంగాలుమాదిరి అవుతుంది. కాబట్టి వెంటనే కంట్రోలు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ :—రాఘవరెడ్డిగారూ ఏమంటున్నారు మీరు ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—నా కాల్ ఎటెన్షను మోషనుమీద అతను ఎందుకు మాట్లాడాలి ? మీరు అలవు చేయకూడదు. ఇది సాంప్రదాయానికి విరుద్ధం.

మిస్టర్ చైర్మన్ :—సాంప్రదాయానికి విరుద్ధంగా తమరు చేశారు. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నేను క్లారిఫికేషను అడుగుతుంటె అంత భయపడితె ఎలాగ ? ఇంజనులు పగలగొట్టారు కొంపలు దోచారు అన్నారు. ఎవరి ఇంజనులు ఎవరి కొంపలు. ఇటువంటి ఫాల్స్ కంప్లయింట్సు ఎందుకు చేస్తారు. అక్కడకు ఎవరినయినా పంపించండి. ఇందులో ఆవగింజంత నిజమున్నా నేను అన్నింటికి సిద్ధమే. ఆయనకూడ సిద్ధమేనా ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—పుట్టపాక గ్రామంలో రాఘవరెడ్డిగారు వారి శిష్యుల ఆధ్వర్యంలో ప్రజల ఇంజనులు పగులగొట్టలేదనిగాని కొంపలు దోచుకోలేదనిగాని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తాను లేకపోతే వారు రాజీనామా చేయాలి.

హోంశాఖ మంత్రి (శ్రీ జె. వెంగళరావు) :—అధ్యక్షా. అక్కడ జరుగుతున్నటువంటి పరిస్థితులలో ఎస్. పి. వారిని స్వయముగా చూచి ఇంపార్షియల్‌గా. యాక్షన్ తీసుకోవలసిందని ఇదివరకే వ్రాయడం జరిగింది. అట్లాగె తీసుకొన్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—వెంగళరావుగారిని నేను ప్రార్థిస్తున్నాను. వారు దయచేసి హోం మినిస్టరుగా టూర్ చేసి నిజమైన విషయాలు తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను. గత రెండు సంవత్సరాలుగా, నేనేకాదు, ఇంకా కొంతమంది మంత్రులుకూడా కంప్లైయిన్ చేసినప్పటికీకూడా ఆ ఎస్. ఐ. మారడం జరగలేదు. ఆ ఎస్. ఐ మీద ఈ కంప్లైయింట్సు ఇస్తే, అవి తీసుకుపోయి మరల కమీషనరుకు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి మీరు ఇచ్చిన స్టేట్ మెంట్ పూర్తి కరెక్టు కాదని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి మీరు దయచేసి టూర్ చేయండి, తెలుసుకోండి. ఇటువంటి వాటిని మీరు ఆపడం బాగుంటుంది, లేకపోతే వెస్ట్ బెంగాల్ కంటె అధ్వాన్నంగా పోతుంది. పులి ఏ విధంగా అయితే ఒకసారి మానవరక్తాన్ని చవిచూచిన తరువాత ఆగదో ఆ విధంగానే ఈ కమ్యూనిస్టులుకూడా ఒక దగ్గర చేస్తూఉంటే మనము చూస్తూ ఊరికె ఉంటే అది ఇంకొక దగ్గరకు పోతుంది. కాబట్టి న్యాయంగా ఎంక్వయిరీ చేయమని.

శ్రీ జె. వెంగళరావు :—వెస్టు బెంగాల్‌లో మాదిరి మాత్రము ఎప్పుడూ కాదని నేను వారికి హామీ ఇస్తున్నాను. న్యాయంగా విచారణ జరుపుతాము.

The call attention notice did not contain any specific instances. The complaint of inaction levelled against the police is itself due to political animosities between the Cummunists and others. Some instances have taken place in Narayanpur police

station limits. In all cognizable offences, Narayanpur police have registered cases and taken appropriate action. It is not at all correct to say that the public have lost faith in the police and the Government. Proper enquiries are being made into all applications and suitable action is being taken whenever necessary, according to law.

*re* :—SCRAPPING OF OLD FOOD ZONES IN THE STATE

శ్రీ కె. రామనాథన్ (ముదినేపల్లి) :— అధ్యక్షా, మన రాష్ట్రంలో లోగడ ఉన్నటువంటి ఆహారమండలాలను రద్దుచేసి రాష్ట్రాన్ని తిరిగి రెండు ఆహార మండలాలుగా చేయడం, అందులో ప్రత్యేకించి క్రిష్ణా, వెస్ట్ గోదావరి జిల్లాలను మాత్రం ఒక మండలంగా చేసి, మిగతా జిల్లాలను అన్నిటిని కూడా వేరే ఒక మండలంగా చేయడం అనేది నిజంగా ఎవరికి అర్థం కాకుండా ఉన్నది. ఈ ప్రభుత్వం చేసేటటువంటి పనులు చూస్తే, పిచ్చి కుదిరింది, తలకు రోకలి చుట్టమన్నట్లుగా కనిపిస్తుంది కాని వేరే విధంగా కనిపించడంలేదు. ప్రత్యేకించి రెండు జిల్లాలు మాత్రం మిగులు జిల్లాలు అయినట్లు, మిగతావి తరుగు జిల్లాలు అయినట్లుగా 20 జిల్లాలు అన్నిటిని ఒక మండలముగా చేసినప్పటికి తప్పే. మిగిలిన రెండు జిల్లాలు మాత్రం ఒక మండలంగా చేసినప్పటికితప్పే అనేటటువంటి విషయం ప్రభుత్వం ఇదివరకు మనకు చెప్పుతూనే ఉన్నది. లోగడ మండలాలను ఏర్పాటు చేసినప్పుడు, కొన్ని తరుగు జిల్లాలను కొన్ని మిగులు జిల్లాలను కలిపి మండలాలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం వారు చెప్పుతూ వచ్చారు. కాని ఈ సారి ప్రత్యేకించి వెస్టుగోదావరిని, క్రిష్ణానుమాత్రం వేరు చేయడంవలన, వాటిప్రక్కన ఉన్నటువంటి జిల్లాలలో ప్రతి క్వింటాలుకు 5, 6 రూపాయలు ఎక్కువ ధర ఉన్నప్పటికి వీరు తక్కువ ధరతో సంతృప్తి పడవలసిన అవసరం రావడం, అక్కడ రైతులను చాలా ఆందోళనపరుస్తున్నది. మనంగనుక నిజంగా చూచినట్లయితే, ఇటు క్రిష్ణా దాటించినప్పటికి, అటు గోదావరి దాటించినప్పటికి కూడా ప్రతి బస్తాకు 5, 6 రూపాయలు వరకు రావడం, అందువల్ల బ్లాక్ మార్కెటుసాగడం, మధ్యవున్న చెక్ పోస్టులు వారికి, ఇతర వ్యాపారస్తులకు మాత్రం దీనివల్ల లాభం జరగడం. రైతులకు నష్టం రావడం, అనేది ప్రభుత్వానికి తెలసిన విషయమే. అనేక పర్యాయాలు ఈ చెక్ పోస్టులలో జరుగుతున్న దురాగతాలను ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. లోగడ జిల్లాలలో ఉన్నటువంటి చెక్ పోస్టులు అవి ఊరికే లెక్కలు మాత్రమే చేస్తున్నాయని చెప్పడం కాదు. అక్కడ వారు లంచాలు తీసుకొని వాటిని చేరవేయడం అనేటటువంటిది అందరికి తెలిసిన విషయమే. ఈ పరిస్థితులలో ఆహారానికి రాష్ట్రాన్ని అంతా కలిపి ఒక మండలంగా చేస్తే బాగుంటుంది. ఏదో రాయలసీమ, తెలంగాణా లాగా మళ్ళీ కొత్తగా ఇంకొక మండలాన్ని, ఏర్పాటుచేసి, ఈ రెండు జిల్లాలు ఒక ప్రత్యేక రాష్ట్రంగా అనేధోరణిలో వ్యవహరించడం అనేది ఏమాత్రం బాగుండలేదు. కనుక వెంటనే ఈ మండలాలు రద్దుచేసి ఒకే మండలంగా రాష్ట్రాన్ని చేయడం అనేది అవసరమని లేకపోతే రైతులు చాలా కష్టాలకు, నష్టాలకు గురి అవుతున్నారు. వారిలో చాలా అసంతృప్తి ఉన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి వెంటనే ఈ

మండలాలు రద్దుచేసి ఒకమండలాన్ని చేసే ప్రయత్నం చేయవలెనని కోరుతూ నేను ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, మన గ్రామాలలో చెప్పుకుంటూ వుంటారు. పెళ్లి కుదిరితేగాని పిచ్చికుదరదు, పిచ్చికుదిరితే గాని పెళ్ళి కుదరదు అని. ఈ ప్రభుత్వంయొక్క విధానం కూడా ఈవిధంగా ఉన్నది ఇంచుమించు. అసలు మంత్రిగారు చెప్పే సమాధానంలో కొన్ని విషయాలు ముఖ్యంగా చెప్పాలని మనవిచేస్తున్నాను. అసలు రాష్ట్రంలో జోన్సు చేసుకొనేదానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నదా లేదా, లేకపోతే కేంద్రప్రభుత్వం ఇదిగో ఈ జిల్లాలను ఒక జోన్‌గా చేయండి అని చెప్పవచ్చు. అటువంటిదేమైనా ఉన్నదేమో ముందుగా చెప్పాలి. గుంటూరు జిల్లాలో, ముఖ్యమంత్రి గారి జిల్లాలో, 50 రూపాయలు బస్తా అమ్ముతుంటే, క్రిష్ణా జిల్లాలో 40 రూపాయలు 30 రూపాయలు కూడా కొనడంలేదు, మరి ఎంతో నష్టపడ్డాము. తుఫానులు వచ్చినాయి. ఇవన్నీ కూడా మీకు తెలుసు మరి మీరు ఈ జోనల్ సిస్టం చేయడంవల్ల, తక్కిన జిల్లాలన్నిటిని కలిపి ఒక జోన్ చేసి క్రిష్ణా, గోదావరిని ఒక జోన్‌గా చేయడంవలన ధాన్యం ధర పడిపోయింది, మిల్లర్సు కొనడంలేదు. మిల్లర్సు కాకపోతే, ఫుడ్ కార్పొరేషన్ లేక ప్రభుత్వమో మేము ఈ ధాన్యాన్ని ఈధరకు కొంటాము అని చెప్పే శక్తి, స్తోమత, ధైర్యం కూడా ప్రభుత్వానికి లేనప్పుడు, ఇది కేంద్రప్రభుత్వం చేసిందా, లేక మీ బుర్రలోంచి వచ్చిందా ఈ వ్యవహారము. మీరు ఎందుకు చేశారు యిది. ఇప్పటికైనా ఆలోచించి సత్వరమే దీనిని రద్దు చేసి మరి జోనల్ సిస్టం మీద ఇప్పటివరకు ప్రజలకు ఉన్నటువంటి అభిప్రాయం, శాసనసభ్యులందరిని పిలిచి ఎవరు ఏమి చెప్పుతారో కూడా తెలుసుకోకుండా రైతాంగం యావత్తు-మిల్లర్సును గురించి మేము మాట్లాడడం లేదు. ఎందువల్లనంటె పండినటువంటి ధాన్యంను కొనవలసింది మిల్లర్లు మిల్లర్సుమీద మీరు ఇటువంటి నిర్బంధాలు పెట్టేటప్పటికల్లా మిల్లర్లు కొనకపోతే దీనికి నష్టపడేది రైతులు కాబట్టి, రైతులను దృష్టిలో పెట్టుకొని, ఈ జోనల్ సిస్టంవల్ల రైతులకు నష్టం కలుగుతుంది అనేది ఆలోచించారా? పోనీ జోనల్ సిస్టం ఉండేటట్లయితే రైతుల దగ్గర నుంచి ధాన్యం నేరుగా కొనేదానికి మీరు ఏదైనా ప్రయత్నం చేయండి. కొనిపించండి. మీరు కొనిపించలేక పోయినారు. తుఫాను వచ్చినప్పుడు మీరు ఎన్నో చెప్పినారు. మరి ఫుడ్ కార్పొరేషన్ ఏమి కొన్నదో. ఎం ఫాల్సుగా తయారైందో చూడండి. మీరు వాళ్ళ చేతుల్లోకి ఎన్నో లక్షలు రూపాయలు ఇచ్చారు కాని వాళ్ళు కొన్నటువంటి ధాన్యం వేల మీద వున్నది. మరి ఇటువంటి బుర్రలేనటువంటి పనులు జరుగుతూ వుంటే, ఎన్నాళ్ళు సహించి ఊరుకొని, మేము నోరు మూసుకొని ఉండాలో తెలియదు. మీ ఎదుట ఎన్ని చెప్పినా కూడా చేస్తాం. ఆలోచిస్తాంఅంటూ, మీకు సెక్రటరీలు, రివెన్యూబోర్డు వారు మీకు చెప్పింది వేదం కాని మెంబర్సు చెప్పింది కొంచెమైనా ఆలోచించడం లేదు. వారు చెప్పారు కాబట్టి దానిని వేదం క్రింద పరిగణిస్తే, ఇంక నాశనం అయిపోవడం తప్ప ఇంకేమీ లేదని మనవిచేస్తున్నాను.

Sri A Sanjeeva Reddy :-- Sir, in order to maintain supplies of rice in the State of Andhra Pradesh at fair prices and for ensuring equitable distribution of surplus of rice produced in the State of Andhra Pradesh, the State Government with the prior concurrence of the Government of India have issued an order called the Andhra Pradesh Rice and Paddy Restriction of Movement Order 1970 in the place of the Andhra Pradrsh Rice and Paddy Restriction of Movement Order 1969 dividing the State into two blocks for regulating movement of rice and paddy by permits as indicated below :

| | |
|---|---|
| Block I | Districts West Godavari and Krishna. |
| Block II | Rest of the State. |

The above Order came into effect from 4-2-1970 and from the same date the arrangement under which the State was divided into 6 blocks was restricted to the Districts of West Godavari and Krishna mentioned in Block I. The above block contributes nearly half of the state's procurement of rice nearly 2/3 of the State's exports. Hence the higher rate of levy in the Districts of West Godavari and Krishna and cordoning the two Districts into a separate block would enable the State Government to check unauthorised smuggling and go a long way in building up buffer stocks for issue to deficit areas in lean months and meeting our export commitments. In the circumstances, it is not possible at present to treat the entire State as one zone for purposes of movement of rice and paddy within the State. The Government have already reduced the number of food blocks to the barest minimum possible under the present circumstances and it is felt that the producers would be able to get a better price for their paddy under the revised set-up than before when the state had been divided into 6 blocks.

శ్రీ కె. రామనాథం :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది, క్రిష్ణా, వెస్టు గోదావరి జిల్లాలు దాదాపుగా సగం ధాన్యంను ప్రొక్యూర్ మెంటు సప్లయి చేస్తున్నాయి. బయటికి వెళ్ళి దానిని అరికట్టడానికోసం ఇది ఏర్పాటు చేశాం అని చెప్పుతున్నారు క్రిష్ణా, వెస్టు గోదావరి జిల్లాలు మధ్యగా ఉన్నాయి గాని యే రాష్ట్రానికి సరిహద్దులలో లేవు. రాష్ట్రంలో ఈ ధాన్యం ఎగుమతి అయినందు వలన రాష్ట్రానికి వచ్చేటటువంటి నష్టం ఏమీలేదు. దానివలన పెద్దనష్టం ఉన్నట్లు, దానిని అరికట్టడానికోసం, ఈ రెండు జిల్లాలను వేరుగా ఒక జోన్ చేశామని అనడం ఏమీ సమంజసం కాదు. ఇదేదో కుంటు సాకు చెప్పినట్లు కనపడుతుంది. ధాన్యానికి రైతులకు ఎక్కువ ఈ ధర ఈ విధంగా వస్తుందని అనడం కూడా అది తిరిగి మంత్రిగారు మరొకసారి ఆలోచించాలని, ఇప్పుడు అక్కడ ధర లేదనే విషయమే రైతులున్నా కంప్లయిన్ చేస్తున్నారనే విషయం కూడా మంత్రిగారు ఒక సారి ఆలోచించవలసిందని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :—ఈ జోన్స్ రాష్ట్రప్రభుత్వం చేసుకోవచ్చునా ? కేంద్ర ప్రభుత్వం చెప్పింది కాబట్టి మేము చేశాం అంటున్నారా ? ఇంతలో ఏమైనా ఏరిపాట్లు ఉంటే ఒక సమావేశం ఏర్పాటు చేసి సరిచేయిస్తారా ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి :—మేము చేసి సెంటరు కంకరెన్సు తీసుకొన్నాం. మిల్లర్సు 50 పర్సెంటు ప్రొక్యూరుమెంటుకు ఇస్తారు. తక్కిన 50 పర్సెంటు స్టేటులో ఎక్కడికైనా తీసుకుపోవచ్చునుకదా. ముందు 50 పర్సెంటు స్టేట్సులో ఎక్కడికైనా తీసుకుపోండి; తర్వాత 50 పర్సెంటుయే లెవీ ఇవ్వమని కూడా చెప్పాము. అందువల్ల ఏమీ ఇబ్బంది ఉండదు.

శ్రీ బి. నిరంజనరావు :—కలెక్టర్సుకు ఆ అధికారం ఇస్తే. గాంధీ సెంటినరీ టికెట్సు. రాఫిల్ టికెట్సు అన్నీ మిల్లర్సుకు అంటకడుతున్నారు.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :—వారిదగ్గర కొనమని మేము ఏమీ ఇన్‌స్ట్రిక్షన్స ఇవ్వలేదండి.

## PAPERS LAID ON TABLE

### Notification containing amendment to rules for recovery of duties and penalties

Sri P. Thimma Reddy :—Sir I beg to lay on the Table a copy of the Notification issued in G O Ms. No. 1034, Revenue dated 8-10 68 containing the amendment issued to rules for the recovery of duties and penalties and published at page 533 of Rules Supplement to Part-II of the *Andhra Pradeh Gazette* dated 7-11-68.

### Government Order authorising Director of Public Libraries to accord sanction to Zilla Grandhalaya Samstha to acquire any Library

Sri P. V. Narasimha Rao : -Sir, I beg to lay on the Table under sub-section (3) of Section 25 of the Andhra Pradesh Publi Libraries Act, 1960, a copy of G. O. Ms. No. 2707, Education, dated 17-12-69 authorising the Director of Public Libraries to accord sanction to any Zilla Grandhalaya Samstha to acquire any library on such conditions as may be approved by him.

### Government Order constituting a Committee for preparing lists of books to be purchased by the Zilla Grandhalaya Samstha

Sri P. V. Narasimha Rao:—Sir, I beg to lay on the Table under sub-section (3) of section 25 of the Andhra Pradesh Public Libraries Act, 1960, a copy of G. O. Ms. No. 2740, Education, dated 23-12-69 wherein a Committee has been constituted for preparing lists of books to be purchased by the Zilla Grandhalaya Samstha under Section 13 (1) (b) of the Andhra Pradesh Public Libraries Act, 1960.

### Rules made under the Andhra Pradesh Municipalities Act, 1965

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to lay on the Table copies of the following Rules made under the Andhra Pradesh Municipalities Act, 1965, as required under sub-section (2) of Section 327 of the said Act:

| Sl No. and date No. of the G.O. | Name of the Rules | Page No. and date of the Gazette in which they are published. |
|---|---|---|
| 1. G. O. Ms. No. 799, M. A., dated 17-10-69 | Rules relating to extension of pensionary benefits to non-teaching municipal employees of Andhra area. | Pages 351-390 of Rules Supplement to Part-I of Andhra Pradesh Gazette dated 6-11-69. |
| 2. G. O. Ms. No. 831, M. A. dated 3-11-69 | Rules relating to Educational and Medical Institutions under the control of Municipal Councils. | Pages 409-414 of Rules Supplement to Part I of Andhra Pradesh Gazette dated 4-12-69. |
| 3. G. O. Ms. No. 848, M. A. dated 7-11-69 | Rules for assesment of taxes by Municipalities in the State. | Published at pages 417-447 of Rules Supplement to Part-I of Andhra Pradesh Gazette dated 25-12-69. |

### ANNUAL ACCOUNTS OF THE ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

The Minister for Power (Sri V. Krishnamurthy Naidu):-Sir, I beg to lay on the Table under sub-section (5) (a) of Section 69 of the Electricity (Supply) Act, 1948 (Central Act No. 54 of 1948) a copy of Annual Accounts of the Andhra Pradesh State Electricity Board together with the Audit Report thereon for the year 1968-69.

Mr. Chairman:—Papers laid on the Table.

### BHARGAVA COMMITTEE REPORT ON TELENGANA SURPLUSES

Sri K. Vijayabhaskara Reddy :—Sir, a copy of the Bhargava Committee Report is placed on the Table.

Mr. Chairman :—Report placed on the Table.

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH HOUSING BOARD (AMENDMENT) BILL, 1970.

Sri C. Raja Narasimha:—Sir, I beg to move that leave be granted to introduce the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1970.

Mr. Chairman :—Motion moved (pause)

The question is:

"Leave of the House be granted to introduce the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1970."

The motion was adopted.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71.
### GENERAL DISCUSSION

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, వ్యవసాయ విద్యాలయంలో జరుగుతున్న డ్యూయల్ ఎడ్మినిస్ట్రేషన్ వ్యవహారంవల్ల కార్యక్రమాలు సక్రమంగా కొనసాగటం లేదని మనవి చేయవలసి వుంది. ఇతర యూనివర్శిటీలలో వైస్ చాన్సలర్‌కు అటానమీ వున్నది. కాని యీ ఎగ్రికల్చర్ యూనివర్శిటీలో వైస్ చాన్సలర్‌కు అటానమీ లేకుండా పోయింది. దానికి పైన బోర్డు ఆఫ్ మేనేజ్ మెంటు పెట్టారు. ఆ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంటు వైస్ చాన్సలర్ ఆటానమీలో క్లాష్ వస్తున్నందువల్ల ఎడ్మినిస్ట్రేషన్ పూర్తిగా ఎఫెక్ట్ అయి — మనం ఏదైనా రిసర్చి, ఎడ్యుకేషన్, ఎక్స్‌టెన్షన్ యీ మూడింటిని కోఆర్డినేట్ చేసి వ్యవహారం జరుపుకోవాలని అనుకొంటున్నామో, అది చాలా వరకు కుంటుపడుతున్నదని మనవి చేస్తున్నాను. ఇపుడు ప్రీవియస్ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ టరమ్ కూడ కన్‌క్లూడ్ అవుతున్నది కనుక, యీ సమావేశంలోనే అందుకు బిల్లు తీసుకువస్తే బాగుంటుంది. మన రాష్ట్రంలోని ఇతర యూనివర్శిటీలలో ఉన్న పేటనును గాని, మన దేశంలో ఇతర రాష్ట్రాలలో ఉన్న ఎగ్రికల్చర్ యూనివర్శిటీస్ యొక్క ప్యాటర్నునుగాని తీసుకొని దానిని సరిదిద్దడానికి ప్రయత్నం చేసినట్లయితే ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం ముందుకు పోవడానికి వీలవుతుంది. తద్వారా రైతులకు హెచ్చుగా సౌకర్యాలు చేయటానికి వీలవుతుంది. అపుడే రిసర్చి, ఎడ్యుకేషన్ యీ రెండింటిలో వచ్చే ఫలితాలను ఎక్స్‌టెన్షను వింగులో రూపొందించటానికి వీలవుతుంది. యూనివర్శిటీలో ఉన్న ఎక్స్‌టెన్షను వింగు — డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్ క్రింద ఉన్న ఎక్స్‌టెన్షను వింగు — యీ డ్యూయల్ ఎడ్మినిస్ట్రేషను ఉండటానికి వీలు లేదు. దానికి సంబంధించి ఇదివరకే రిపోర్టులు ఉన్నవి. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ సబ్‌మిట్ చేసిన రిపోర్టులు ఆలోచన చేసి ఈ డ్యూయల్ ఎడ్మినిస్ట్రేషను తీసివేసి ఈ ఎక్స్‌టెన్షను కూడ ఎగ్రికల్చర్ యూనివర్శిటీకి మార్పు చేసినపుడు దీనిని సమన్వయం చేయటానికి వీలవుతుంది. పంచాయతీరాజ్ ఎడ్మినిస్ట్రేషనులో కూడ డ్యూయల్ ఎడ్మినిస్ట్రేషను జరుగుతున్నది. తాలూకా లెవెలులో బ్లాక్ లెవెలులో ఉన్న ఎడ్మినిస్ట్రేషనుకు కోఆర్డినేట్ చేయాలని కోటర్మినస్ చేయాలని ప్రపోజల్సు ఇదివరకే ఉన్నవి. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ సబ్‌మిట్ చేసిన రిపోర్టు పరిశీలన చేయాలని కోరుతున్నాను. వీటన్నింటిని ఎట్లా కోఆర్డినేట్ చేస్తే బాగుంటుంది అన్నది చూడటానికి వెంగళరావుగారి ఆధ్వర్యంన ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ కూడా పూర్తిగా విచారణ చేసి ఒక రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ రిపోర్టు, వెంగళరావుగారి రిపోర్టు ప్రభుత్వం దగ్గర ఉన్నవి. ఇక్కడ ఉన్నటువంటి ఎడ్మినిస్ట్రేషను తీసివేయడానికి ఆలోచనమాత్రం జరగలేదని మనవిచేయవలసిఉంది. పంచాయతీలకు, సమితులకు, జిల్లాపరిషత్తులకు ఎలక్షన్సు వచ్చే పూర్వమే యీ బ్లాకులను, తాలూకాలను కోటరమ్‌నెస్ చేయటానికి ఇదివరకు ఏదైతే ఆలోచన వున్నదో, అది ఎంతవరకు ఆలోచన జరిగిందో, అది ఏస్థాయిలో వున్నదో, ఏమి ఆలోచన చేసినారో ఆ విషయం యీ సభ ముందుకు రాలేదు వీటన్నింటిని కోటర్మినెస్ చేస్తేనే ప్రజలకు ఎడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్సు ఉండానికి వీలవుతుంది. లేకుంటే బ్లాక్

హెడ్ క్వార్టర్సుకు ఒకవైపు పోవాలి. ఎంకంబరన్సు సర్టిఫికెట్ కావాలంటే ఆబ్లాకు వారు తహశీల్ కు వచ్చి తిరగవలసిన పరిస్థితి ఉన్నది, దానివల్ల వారికి చాలా అసౌకర్యం వుంటుంది. కాబట్టి అక్కడ గెజిటెడ్ బి.డి.ఒ. గెజిటెడ్ తహశీల్ దార్ ఇద్దరు వుండవలసిన పని కనబడటంలేదు. ఈ బ్లాకులను కోటర్మినెస్ చేసినపుడు, యీ తహశీల్ దార్లనే ఆ బ్లాకుకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుగా వేసినపుడు యీ రెండు వ్యవహారాలు సమన్వయం కావటానికి అవకాశం వున్నది. అంతే కాకుండా ఎడ్మినిస్ట్రేషనులో వున్న దుబారా ఖర్చులు కూడ తగ్గించటానికి వీలవుతుంది. పంచాయతీ గ్రూపింగు విషయంలో కొన్ని ప్రిన్సిపుల్స్ లేడవును చేసి ప్రభుత్వం పంపించిందని అంటున్నారు. వాటిని ఏ విధంగా గ్రూపింగు చేస్తున్నారు, ఏ విధంగా బైఫర్ కేట్ చేస్తున్నారు అనే విషయం కూడ చూడవలసి ఉంది. దానికి సంబంధించి కలెక్టరేట్ కు పంపించిన రూల్సును పూర్తిగా ఎడ్ హియర్ చేస్తూ, వాటిని అమలు పరచటానికి ప్రయత్నం చేయాలిగాని, రాజకీయంగా కొన్ని విలేజెస్ ను గ్రూపింగు చేయటం, కొన్ని విలేజెస్ ను అదే ప్రిన్సిపుల్ ప్రకారం వేరు చేయటానికి ప్రయత్నం చేయడం అక్కడక్కడ జరుగుతున్నదని అనేదానికి కొన్ని ఉదాహరణలు ఇవ్వటానికి నేను సిద్ధంగా వున్నాను. ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు గ్రూపింగు-విభజన—చేసినట్లయితే తప్పకుండా వీటన్నింటిని కూడా తిరిగి కోర్టులో చాలెంజి చేయవలసిన పరిస్థితి కలుగుతుంది. కొంతమంది మంత్రులు జిల్లాలకు వెళ్ళి అక్కడి అధికారులపై వత్తిడిచేసి యీ గ్రామాలను గ్రూపింగు చేయాలని చెప్పిన నిదర్శనములు కూడ వున్నవి. కొంతమంది సీనియర్ ఆఫీసర్స్ లొంగిపోయారు. కొంతమంది లొంగలేదని చెప్పవలసిన పరిస్థితి ఇపుడు వస్తున్నది. ఏదో గ్రూపింగు చేసినంతమాత్రమున, లేదా, గ్రూపింగు చేయకపోయినంత మాత్రాన ప్రజలు ఎవరినో గెలిపిస్తారనిలేదు. ప్రజలకు ఎవరియందు అభిమానం వుంటుందో వారే ఎన్నికలలో గెలువగలరుగాని— కేవలం ఈ దొడ్డిదారి ప్రకారంగా గ్రూపింగుచేసి, విడదీసి చేసే ప్రయత్నం—ఇది న్యాయ సమ్మతం కాదు. పరిపాలనా యంత్రాంగానికే ఇది ఒక తీరని మచ్చ అవుతుందని నేను చెప్పవలసిన పరిస్థితి కలుగుతుంది. ముఖ్యంగా అడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియన్సి, అడ్మినిస్ట్రేటివ్ స్టాండర్డ్స్, అడ్మినిస్ట్రేటివ్ ట్రెడిషన్స్ వీటన్నిటిని కీప్ అప్ చేయడానికి ప్రయత్నం చేసినప్పుడే అడ్మినిస్ట్రేషన్ నిష్పక్షపాతంగా జరుగుతుందనే భావన ప్రతి ఒక్కరి మనస్సులో కలిగినప్పుడే న్యాయమైన అడ్మినిస్ట్రేషన్ జరుగుతుంది. ఏ విచక్షణ లేకుండా, ఏ ఒత్తిడిలకు లొంగకుండా, చూడవలసిందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా జరగకుండా పోయినట్లయితే, గ్రూపింగ్స్ దానిలో దీనిలో తప్పకుండా కోర్టుకు వెళ్ళవలసిన పరిస్థితి కలుగుతుంది. అగ్రీవ్డ్ పార్టీస్ కోర్టుకు పోతాయి. అదే ప్రిన్సిపుల్ ను వాయిలేట్ చేసి వేరే విధంగా గ్రూపింగ్ చేసినారని చెప్పే పరిస్థితి కలగడానికి, అటువంటి తావు ఖువ.

కూడదని నేను మనవి చేస్తున్నాను. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ విషయం ఫైనాన్స్ మినిష్టరుగారు తమ భాషణలో చెప్పినారు. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ కొంత లాభదాయకంగా పని చేస్తున్నదని వారు చెప్పినారు. లాభనష్టాల సమస్య కాదు. యిక్కడ. రైతులకు ఎంతవరకు ఉపయోగ పడుతున్నదనే సమస్యనే చూడవలసిన అవసరం యున్నది. ట్రాక్టర్స్ మాత్రం అక్కడక్కడ కొంత మందికి యిచ్చారు. స్పేర్ పార్ట్స్ ఒక బోల్ట్ పోయినా, నట్ పోయినా అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మాకేమి బాధ్యత లేదు అని అంటున్నారు. టైర్స్ కావాలని అనుకొన్నా వారు ఎంతో బాధపడు తున్నారు. రెండు ఏళ్ళ మొదలు రిజిస్ట్రేషన్ చేసినా గాని టైర్స్ కూడ దొరకని పరిస్థితి జరుగుతున్నదనే విషయం ఒకసారి నోట్ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. ఒకసారి ట్రాక్టర్ యిస్తే దానిని ఒక చిన్న పైప్ కావాలంటే మీరు ప్రైవేట్ కంపెనికి పొండి అంటున్నారు. ట్రాక్టర్సు డిస్ట్రిబ్యూషన్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చేస్తారట. పార్ట్సు డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ పార్టీస్ చేయాలట. నవభారత అగ్రికల్చర్ కంపెనికి పోయి పార్ట్సు తెచ్చుకోండి అంటున్నారు. సర్వీసింగ్‌కు వాళ్ళ దగ్గరకు పొండి అంటున్నారు. ట్రాక్టర్స్ మేము యిస్తాము అంటున్నారు. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వ్యాపారం చేయదలచుకొనప్పుడు పూర్తిగా పార్ట్స్, మెషినరి అంతా వాళ్లే డీల్ చేస్తే బాగా ఉంటుంది. లేకుంటే పూర్తిగా ప్రైవేట్ కంపెని వాళ్ళకు వదలివేస్తే బాగా ఉంటుంది. ఇప్పుడు వాళ్ళను అడిగేటట్లు లేదు. వీళ్ళను అడిగేటట్లు లేదు. ఈ మధ్యలో ఎవరైతే ట్రాక్టర్స్ తీసుకొన్నారో, వారివి అన్నీ మూల పడేటటువంటి పరిస్థితి వచ్చినది. అన్నిటికంటె ముఖ్యంగా టైర్స్ షార్టేజ్ యున్నది. దానిని ప్రభుత్వం నోట్ చేసుకొని దానిని సాల్వ్ చేయడానికి ప్రయత్నం చేస్తేనే ఏమైనా వ్యవహారం సాగుతుంది. గాని లేకుంటే లేదు. మన రోడ్స్ యొక్క పరిస్థితి క్లుప్తంగా నిన్న నేను మనవి చేశాను. ఆ స్టాండర్డ్స్ ఎట్లా మెయిన్‌టెయిన్ చేస్తే బాగా ఉంటుంది? హైదరాబాద్ సిటీలోనే వారు రోడ్లు, ఏవైతే ఉన్నాయో, షాక్ అబ్జర్వర్స్ రెండు రోజులలోనే విరిగిపోయే పరిస్థితి ఉంది. ఇంక జిల్లాలలో ఉండే రోడ్ల సమాచారం అటు ఉంచండి. ఇక్కడనే మిట్టలు, గుంటలు చూచినప్పుడు ప్రతి వారానికి నెలకు రిపెయిరింగ్‌కు పోవలసిన పరిస్థితి కలుగుతున్నది. మోటార్ వెహికల్స్ టాక్సేషన్‌లో వచ్చే ఆదాయంలో 50 పర్సంట్ దీని కొరకు ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంటుందని మసాని కమిటి యిదివరకు రిపోర్టు చేసినది. దానిని యింప్లిమెంట్ చేసి, వచ్చే ఆదాయంలో 50 పర్సంట్ అయినా ఖర్చు పెట్టినప్పుడు, ఆ రోడ్స్ యొక్క స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేసినప్పుడే ప్రజలకు ఏమైనా సౌకర్యం కలగడానికి అవకాశం ఉంటుంది. ఫైనాన్షియల్ కార్పొరేషన్ విషయం కూడ వారి భాషణలో చెప్పినారు. ఫైనాన్షియల్ కార్పొరేషన్ విషయం పరిశీలన చేయాల్సిందే. 15 ఏండ్లలో 13 కోట్లు యిచ్చినారని అంటున్నారు. ఇంత పెద్ద సంస్థ సంవత్సరానికి కోటి రూపాయలు ఈ విధంగా పంపిణి చేసినారంటే అది ఏ ధోరణిలో పని చేస్తున్నది, వాటికి వచ్చే డివిడెండ్స్ ఏమిటి? షేర్

హోల్డర్స్ ఏమి అవుతున్నారు? ఎంత డివిడెండ్ యిచ్చినారు అనే దానికి ప్రభుత్వం తమ రిప్లయిలో చెప్పినట్లయితే బాగా ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ పని చేసే ధోరణి పరిశీలన చేయవలసిన అవసరం ఉంటుందని మనవి చేస్తున్నాను. డెయిరి విషయం చెప్పినారు. డెయిరి విషయంలో తెలంగాణ ప్రాంతంలో కొంత నెగ్లక్ట్ చేయబడుతోందనే ఫీలింగ్ కొంత మందికి ఉన్నది. నిజామాబాద్ జిల్లాలోను, అదిలాబాద్ జిల్లాలోను ఈ స్కీమును ఎక్స్టెండ్ చేసి అక్కడ కూడ పాల సేకరణ చేసినట్లయితే రైతులకు ఉపయోగం కావడానికి అవకాశం ఉంటుంది. ధరలు ఏర్పాటు చేసేటప్పుడు యిక్కడ కొంత ఎక్స్పెన్సివ్ ఉంటోంది. విజయవాడ ధరలు వరంగల్‌లో కూడ యివ్వాలని ప్రయత్నం చేస్తున్నారు, ఇక్కడ మెయిన్‌టెనెన్స్‌కు ఎంత ఖర్చు అవుతుందని డిపార్టుమెంటు యిదివరకు రిపోర్టు యిచ్చినది. దానిని అనుసరించి యూనిఫార్మిటీ తీసుకువచ్చి యిదివరకు ఉన్న రేట్స్‌ను డిస్టర్బ్ చేస్తూ ఆ విధంగా చేయడం న్యాయం కాదు. ఆ స్కీమ్స్ ఎక్స్టెండ్ చేసి వ్యవసాయం మీదనే ఆధారపడి ఉండడం కాకుండా చిన్న చిన్న యిండస్ట్రీస్, డెయిరి యిండస్ట్రీ, పౌల్ట్రీ యిండస్ట్రీ యింకా అగ్రో ఇండస్ట్రీస్ రైతులు తమ స్వగృహాలలో పెట్టుకొన్నప్పుడే వ్యవసాయదారులు బాగుపడడానికి అవకాశం ఉంటుంది. లేకుంటే పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటే అతివృష్టికి అనావృష్టికి గురిఅయి పూర్తిగా దెబ్బతినవలసిన పరిస్థితి కలుగుతూ ఉన్నది. ఒకసారి దెబ్బతింటే-రైతుమరల 10 ఏళ్లవరకు కోలుకోకుండా బాధపడుతూ ఉన్నాడుఅనే విషయం గమనించవలసిన అవసరం ఉంటుంది. కనుక సబ్సిడెయిరి యిండస్ట్రీస్ ప్రైవేటే ఉన్నాయో వాటికిపూర్తిగా సబ్సిడైజ్ చేయవలసిన అవసరం ఉంటుంది. దానికి ఆవిధంగా ప్రయత్నంచేయ వలసిన అవసరం ఉంటుందని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :—అధ్యక్షా, 1970-71 సంవత్సరమునకు ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ నేను బలపరుస్తున్నాను. ఆర్థిక శాఖామాత్యులను అభినందిస్తున్నాను. ఎలాంటి కొత్తపనులు ప్రజలమీద లేకుండా చేసినందుకువారిని అభినందిస్తున్నాను. అయితే వేయుడానికి సూచనలు ఉన్నాయి. లేవని అనడంలేదు. అయితే ప్రత్యక్షమయిన పన్నులు వేయకుండా, అవసరం అయితే పరోక్షంగా వేస్తే అందరియొక్క అభిమానాన్ని చూరగొన్న వాళ్లం అవుతాము. రాజ్యాంగంలో 289 సూత్రంలో ఏవైనా పన్నులు పరిశోధించాలని సూచన చేయబడి ఉన్నది. ప్రత్యక్ష పన్నులతో యిప్పటికే చాలా భారం అయి పోయింది. ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద అతివృష్టి, అనావృష్టితో చాలా విపరీత మైన కష్టనష్టాలకు లోనైనటువంటి ప్రజానీకంమీద యింకాపన్నులు వేసినట్లయితే చాలా ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని చెబుతున్నాను. 5వ ఆర్థిక కమీషన్ వారు వస్త్రాలమీద పొగాకుమీద, పంచదారమీద అదనపు సుంకాన్ని వేసుకోవచ్చునని ఒక ఇండికేషన్ యిచ్చారు. ప్రభుత్వానికి ఆదాయం కావాలనేదానిలో సందేహం లేదుగానికి ప్రత్యక్ష పన్నులు వేసేముందు దాని

మీద సింగిల్ పాయింట్ టాక్స్ క్రిందగాని, ఎక్సైజ్ టాక్స్ క్రిందగాని, వేసినట్లయితే మాకుఅభ్యంతరం లేదు. దీనిని కమర్షయల్ టాక్స్ డిపార్టుమెంటుకు అప్పగించినట్లయితే విపరీతమైన అవినీతికి, లంచగొండితనానికి బలి అవుతామని, శ్రీకాకుళంనుంచి చిత్తూరువరకు, ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు ముక్తకంఠంతో వర్తక సంఘాలన్ని పాస్ చేస్తూఉన్నాయి. దీనిని ఆర్థిక శాఖామాత్యులు పరిశీలించి, వేసేపన్నులు అన్నింటిని సింగిల్ పాయింట్ టాక్స్ ద్వారా గాని లేక ఎక్సైజ్ సుంకం ద్వారా గాని వేయాలని వారిని నేను మరీ మరీ అభ్యర్థిస్తున్నాను. వీటినికూడా మనం దృష్టిలో పెట్టుకొని, ఎక్కడెక్కడ పరిశ్రమలు పెట్టాలనేది ప్లాన్‌గా చేయకపోతే తీవ్రమైన అసంతృప్తి కలుగుతుంది. విద్యా విషయంలో యీ సంవత్సరం 70 జూనియర్ కాలేజీలు, 15 ప్రయివేటు జూనియరు కాలేజీలు పని చేస్తున్నాయని చెప్పారు. సంతోషం విద్యావిషయకంగా యీ బడ్జటులో కేటాయించిన 60 కోట్లు ఖర్చు పెట్టాలనడం సంతోషమే కాని, యీ 60 కోట్ల రూపాయలు సరిపోతుందా అనేది కూడా ఆలోచించాలి. అవసరమైతే యీ మొత్తాన్ని యింకా పెంచాలి.

సాంఘిక సంక్షేమం విషయంలో ఆ శాఖమంత్రిగారి ఆధ్వర్యంలోవున్న ఓల్డు ఏజ్ పెన్షన్సు గురించి ఒక విషయం చెప్పాలి. 115 లక్షల రూపాయలు వృద్ధాప్యపు పెన్షనుక్రింద కేటాయించారు. గత మూడు నాలుగు సంవత్సరాలనుంచి 70 సంవత్సరాలుపైబడ్డ వృద్ధులకు, నిరాధారులైనవారికి ఆధారం చూపించాలని యిది ప్రభుత్వం చేస్తున్న సత్కార్యం. కాని దీని అమలులో కొందరు బాధ్యత గలవారు, అర్హత లేని వారికి కూడా సర్టిఫికేట్సు యివ్వడం వల్ల. కొంత అవినీతికిపాలైనమాట నిజమే. అందువల్ల యిటీవల కొన్ని సంవత్సరాలనుంచి ప్రభుత్వం యీ ఓల్డు ఏజి పెన్షన్సు యివ్వడం లేదు. ఇప్పుడు 115 లక్షలు యిస్తున్నందుకు సంతోషమే కాని. ఇది ఎంతమాత్రమూ చాలదు. ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద 70 సంవత్సరాల పైబడి, అర్హత గలవారు వేల సంఖ్యలో ఉంటారు. కాబట్టి యీ మొత్తాన్ని యింకా పెంచాలని కోరుతున్నాను.

మా ఏలూరు మునిసిపాలిటీకి ఏమీ యివ్వకపోతేపోనీ, మాకు ప్రభుత్వం వల్ల దాదాపు 12 లక్షల రూపాయలు రావాలి, అదైనా యిప్పించాలని ఆర్థికమంత్రి గారిని కోరుతున్నాను. అఫీషియలుగా మునిసిపాలిటి నుంచి తెప్పించిన లెక్కలు యివి. మెటర్నిటీ, చైల్డు వెల్ఫేరుకు సంబంధించి 66-67 సంవత్సరం తాలూకు 11.23 రూపాయలు రావాలి. 67-68 కి సంబంధించి 11,924 రూ.లు రావాలి. యాంటీ ఫైలేరియా గ్రాంటు 55 వేల రూపాయలు రావాలి. సెంట్రలు డి. ఎ. యింప్లిమెంటు చేయడంవల్ల గవర్నమెంటు యిచ్చే సగం గ్రాంటు 1-1-67 నుంచి 31-3-69 వరకూ ఒక లక్షా, 25 వేల రూపాయలు రావాలి. గ్రాంట్ అండర్ సెక్షన్ 37 67-68 కి సంబంధించి 63 వేల రూపాయల 341 రూపాయలు అదే యాక్టు క్రింద 25 వేలు రూపాయలు తీసేస్తే మొత్తం 33 వేలు, దాదాపు అయిదున్నర లక్షల రూపాయల హెల్తు గ్రాంటుగాని, అడ్వాన్సు ఫర్ స్పెషల్

ఎలిమెంటరీ స్కూల్సు అనీ, ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ గ్రాంట్స్ 12 లక్షల రూపాయలు మా ఏలూరు మునిసిపాలిటీకి రావాలి. మా డబ్బు అయినా మాకు యిప్పించితే రోడ్సు. శానిటరీ సర్వీస్సు చేసుకోవలసియున్నది. రోడ్సు అధ్వాన్నమైన స్థితిలో వున్నాయి. గర్భిణీ స్త్రీ హాస్పిటలుకు వెడితే రిక్షాలో తోవలోనే ప్రసవిస్తుందనే అనుమానం కూడ ఉన్నది. శానిటేషను విషయంలో ఏ మునిసిపాలిటీకి వెళ్లినా దయనీయమైన స్థితిలో ఉన్నాయి. హెల్తు గ్రాంట్సు, ఎడ్యుకేషను గ్రాంట్సు యిప్పించాలని కోరుతున్నాను.

రాష్ట్రమొత్తంమీద అన్ని గ్రాంట్సు కలిపి రెండున్నర కోట్ల రూపాయలు మునిసిపాలిటీలకు రావాలని చైర్మన్‌గారు చెబుతున్నారు. పట్టణాలకు పల్లెటూళ్ల నుండి వచ్చే రైతులు, రైతుబిడ్డలు—ఫ్లోటింగు పాపులేషను ఉంటుంది. వాటర్ ఫెసిలిటీస్ కలుగచేయాలి. ఏలూరు పశ్చిమగోదావరి జిల్లాకు ముఖ్యపట్టణం. అక్కడ కొన్ని వార్డులో త్రాగడానికి మంచినీరు లేదు. రోడ్సు, బిల్డింగ్సుకు కూడా మాకు ఏమీ రావడం లేదు. కలెక్టరు ఆఫీసుకు మునిసిపలు చైర్మను వచ్చి చెబితేకూడా—25 ి0 వేల రూపాయలు రెవిన్యూ గవర్నమెంటు బిల్డింగ్సు నుంచి టాక్సుక్రింద రావాలి—అది కూడా యివ్వడం లేదనే వార్త వచ్చింది. ఇవన్నీ పరిశీలించి, వీలయినంతత్వరలో గ్రాంట్సు యిప్పిస్తారనీ, మాకు రావలసిన డబ్బు మాకు యిప్పించాలని మనవిచేస్తూ. తమకు వందనాలర్పిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి :— అధ్యక్షా, చాలా సంతోషమైన వార్త— సికిందరాబాదులో తెలంగాణాలో చనిపోయినవారిని గురించి ఏ గడబిడాలేకుండా ఫౌండేషను వేయడం జరిగింది కాని ప్రభుత్వం ఒక పొరపాటు చేసింది. గన్ పార్కులో ఎరక్ట్ చేసేటప్పుడు—మొన్న ప్రభుత్వం పొరపాటు చేసినందుకు ఎపాలజి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎస్. నారాయణ :—సికిందరాబాదులో యీ కార్యక్రమం ప్రశాంతంగా జరిగిపోతున్నదని మాకు రిపోర్ట్సు వచ్చాయి. అటువంటప్పుడు మొన్న అరెస్టు చేసిన శాసనసభ్యుడు శ్రీ మానిక్‌రావును, మేయరునూ రిలీజు చేస్తే కొంత బెటర్ ఎట్మాస్ఫియరు క్రియేటు అవుతుందని నేను అప్పీలు చేస్తున్నాను. వారికి రిలీజు చేస్తే టెన్షను పోతుంది కాబట్టి, వారిని రిలీజు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, బడ్జటు పద్దులు పెరగడమే కాని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. బొంబాయినుంచీ, అహమ్మదాబాదునుంచీ సోషలిజం దిగుమతి చేస్తామన్నారు. కాని ఆ సోషలిజం ఫస్ట్ క్లాసు కాదుగదా, థర్డ్ క్లాసులోకూడా వచ్చినట్లు యీ బడ్జటులో లేదు. వరదలవల్ల, తుఫానువల్ల నష్టం జరిగిందని చెప్పారు, చేసిన కేటాయింపులు సక్రమంగా వినియోగించబడుతున్నాయా లేదా అనేది ప్రభుత్వం విచారించడానికి తయారుగా లేకుండా పోయింది, పంటలు పండనిచోట సిస్తు రెమిషను సౌకర్యం కూడా

పొందుపరచినట్లు కనిపించడం లేదు. ఆంధ్ర దేశం వ్యవసాయక దేశం. పంజాబ్ తరువాత, వ్యవసాయంలో మనం ముందుకు పోతున్నామంటే ఉత్పత్తి చూస్తే రానురాను దిగజారిపోతున్నది; కాని పెరిగే పరిస్థితి కనిపించడం లేదు. పంటలకు కొత్త తెగుళ్లు వస్తున్నాయి. పోప్పా తెగులువల్ల కొన్ని వేలకొలది గ్రామాలలో వరిపంట నష్టపడింది. వెనుబంక తెగులువుంది. రాగి, వరి, కంది పంటలకు నష్టం జరిగితే మరి యీ అగ్రికల్చరు డిపార్టుమెంటుగాని, ఈ అగ్రికల్చరు యూనివర్సిటీ గాని పరిశోధనలు చేస్తున్నామనేది ఎక్కడవున్నదో అర్థం కావడం లేదు. లక్షల ఎకరాలలో పంటలు పెస్టుతో నాశనం అయిపోతూ వుంటే ఎప్పటికప్పుడు పుస్తకాలు కొత్తగా తెప్పించి చదవడం తప్ప శాస్త్రీయమైన దృక్పథంతో అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నామా అంటే లేదు. అగ్రికల్చరు యూనివర్సిటీ ఇదంతా చూస్తున్నదని దానికి అప్పగించాలని రామచంద్రారెడ్డి గారు చెప్పారు వారు చేసినా చేయకపోయినా క్రొత్త ఉద్యోగులను వేసుకోవడం జరుగుతోంది. ఇంతకు తప్ప సామాన్య రైతాంగానికి ఉపయోగపడే వాటిపై శ్రద్ధ చూపడం లేదు. రైతులకు అప్పులు ఇచ్చే విషయమై ఇప్పుడు అనేక రకాలైన ఏజెన్సీలున్నాయి. ఎల్, ఎమ్. బాంకులని కో ఆపరేటివ్ సొసైటీలని అనేక రకాల ఏజెన్సీలు ఉన్నాయి వీటి అన్నింటి బదులు ఒకే ఏజెన్సీ పెట్టి పాస్ బుక్కు సిష్టం పెట్టినట్లయితే సులభంగా రావడానికి అవకాశం వుంటుందేమో ఆలోచించాలని కోరుతున్నాను. ఎల్. ఎమ్ బాంకులకు హైదరాబాదునుంచి కేటాయించడంవల్లచాలా ఆలస్యం అవుతోంది. అది లేకుండా చేయాలని మనవిచేస్తున్నాను. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను అని పెట్టారు. మేము మొదటనే చెప్పాము, ఇది ఒక తెల్ల ఏనుగు అని చెప్పాము. దీనివల్ల రకరకాలైన మధ్య దళారీలు తినడం తప్ప సామాన్య ప్రజలకు లాభం వుందా అని ఆలోచిస్తే ఏమీ కనబడదు. 3 అంగుళాల పైపు బోరింగ్ సెట్ తీసుకోవాలంటే రు. 2500 లు డిపాజిటు చేసుకుని తీసుకువెళ్లాలని అంటున్నారు. ఇంత మొత్తం డిపాజిటు చేసి ఖర్చులు భరించి తీసుకువెళ్ళాలంటే సామాన్యులకు సాధ్యం కాదు. సబ్సిడీ ఇవ్వకపోవడంవల్ల రేట్లు పెంచామని అంటున్నారు. ఇక్కడ ఎంతమంది వుద్యోగులున్నారో చూడండి. పని పాటలు లేకుండా జీత భత్యాలు తీసుకునే వారితో నిండి ఇది కూడా ఫుడ్ కార్పొరేషన్ మాదిరి తయారు చేయడంవల్ల రైతాంగానికి వుపయోగం వుండదు. ఇది రైతులను రక్షించడానికి బదులు భక్షించే సంస్థగా తయారైంది. దీని విషయంలో ప్రభుత్వం కదలకుండా వుంటే ఏమి లాభం అని మనవిచేస్తున్నాను. సహకార రంగం తీసుకోండి క్రొత్తగా చట్టం తీసుకువస్తున్నారు దీనివల్ల ఏదైనా మెరుగు ఉంటుందేమో కాని సహకార రంగంలో సూరేకారం ఎక్కువైనందువల్ల వికారం ఎక్కువైపోయింది. ఏ పెత్తనదారులైతే అందులో వున్నారో వారే ఎప్పటికి వుంటూ నన్ను ముట్టుకోకు నామాల కాకి అన్నట్లు వుంటున్నారు. మార్కెటింగు కమిటీలలో లక్షలకు లక్షలు నష్టం వస్తున్నది.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) :—ఇక్కడలేని పశువులకు పక్షులకు కులాలను ఆపాదించడానికి నేను తీవ్రమైన అసమ్మతి తెలియజేస్తున్నాను. నన్ను ముట్టుకోకు నామాల కాకి అని కాకులకు కులం ఆపాదించడానికి తీవ్రమైన

అభ్యంతరం తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు దీనిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. మునుస్వామి :- నేను కూడా ఆ ప్రయోగానికి అభ్యంతరం తెలుపుతున్నాను. దానిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను

శ్రీ ఆర్. మహానంద :—ఒక లోకోక్తిగా చెప్పాను. విత్‌డ్రా చేసుకోడానికి నాకేమీ అభ్యంతరం లేదు. సహకార రంగంలో ఒకరు అధికారంలో ఉంటే వారి చుట్టూ మసిలేవారికి తప్ప మిగతా వారికి సంబంధం లేకుండా ఉంటున్నది. సహకార షుగర్ ఫ్యాక్టరీలలో కాని మార్కెటింగ్ సొసైటీలలో కాని తీవ్రమైన నష్టాలు వస్తున్నాయి. 12-15 లక్షలు గుటకాయ స్వాహా చేసిన సందర్భాలలో విచారణ చేస్తామన్నారు తప్ప అంతకంటె ఏమీ లేదు. సామాన్యులకు ఇందులో ఏమీ లాభం లేదనే విషయం గమనంలోనికి తీసుకోవాలి. విద్య విషయం తీసుకోండి. ప్రతిపక్ష నాయకులు నిన్న చెప్పారు. విద్యా విధానాన్ని నిముష నిముషానికి మారుస్తూండడం చాలా అన్యాయంగా ఉంది, దీనివల్ల సామాన్యంగా చదువుకునేవారికి ఏమైనా ప్రయోజనం ఉంటున్నదా అని అడుగుతున్నాను. జూనియర్ కాలేజి కావాలన్నచోట వేల రూపాయలు డబ్బు కట్టాలంటే ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో సాధ్యం అవుతుందా అని అడుగుతున్నాను. కాలేజి లెక్చరర్లకు యు.జి.సి స్కేల్సు ఇచ్చాము కనుక క్రొత్తగా ఇచ్చిన డి.ఏ ఇవ్వడానికి లేదు అంటున్నారు. అది సెంట్రల్ గవర్నమెంటు వారు ఇచ్చినది. దానితోబాటు డి.ఏ మాత్రం ఇవ్వవద్దా అని అడుగుతున్నాను. జైళ్ళలో ఉండే సర్టిఫైడ్ స్కూల్సులో పనిచేసే టీచర్లకు ఏ ఎడ్యుకేషనల్ రూల్సు వర్తించడం లేదు. కాగితాలు పైనుండి క్రిందకు జరగడం తప్ప ఏమీ జరగడం లేదు. మన ఎడ్యుకేషనల్ రూల్సు వారికి అన్వయించకపోవడం చాలా అన్యాయము. మంచినీళ్ళ విషయంలో ఏమైనా వసతులు కల్పించారా అంటే మేము ఏవో స్కీములు వేసాము. ఢిల్లీకి పంపాము. డబ్బు వస్తే చేస్తాం అంటున్నారు. స్వరాజ్యం వచ్చి 22 సంవత్సరాలైనతరువాత మంచినీళ్ళ వసతికూడా కల్పించకపోతే ఎట్లా ? దర్శి తాలూకాలో 20-30 గ్రామాలలో ఒక చెల్లుకు నీళ్ళే లేవు. మొదటి కాంగ్రెసు గవర్నమెంటు వచ్చిన 1936 వ సంవత్సరం నుంచి ఈ ఇస్యూ బర్నింగ్ టాపిక్‌గా ఉంటున్నది. మంచినీళ్లు ఇవ్వండి అని అడుగుతున్నారు. అక్కడ మగ పిల్లలకు పెళ్ళిళ్లు కావడం లేదు. అక్కడ బ్యూరో ఆఫ మారేజిస్ వంటిది పెట్టి అక్కడ ఆడపిల్లలను సప్లయి చేసే పద్ధతి లేకపోతే ఆ గ్రామాలను వదలివేయవలసి ఉంటుంది. నీటిపారుదల విషయం. నాగార్జునసాగర్ కుడి కాలువకు పోయిన సంవత్సరం చాలా తక్కువ ఇచ్చారు. ఈ సంవత్సరం కూడా చాలా తక్కువ ఇచ్చారు. ఆర్థిక మంత్రిగారు 10 కోట్లు ఇచ్చాము అంటున్నారు. బడ్జెటు ఉపన్యాసంలో కుడి, ఎడమ కాలువలకు సమానంగా ఇస్తామని ఉంది. కాని వేరే చూస్తే నాలుగున్నర కోట్లు కుడి కాలువను ఐదున్నర కోట్లు ఎడమ కాలువకు ఇచ్చినట్లు కనబడుతోంది. ఈ వ్యత్యాసం ఎందువల్ల వచ్చింది? మొత్తం ఖర్చు 1 : 2 ప్రకారం పెట్టడం లేదా?

అక్టోబరు 1969 వరకు కుడి కాలువకు 49 కోట్ల చిల్లర ఖర్చు ఐతే ఎడమ కాలువకు 31 కోట్ల చిల్లర ఖర్చు ఐనది. కుడి కాలువకు 66 కోట్లు ఖర్చు చేయవలసి ఉండె. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చింది? మీ ఇష్టం వచ్చిన విధంగా ఖర్చు చేసి వెనుక బడిన ప్రాంతాలను ఇంకా వెనుకబడేట్లా చేయాలని చూస్తున్నారా? ఆర్థిక మంత్రిగారు, పి డబ్ల్యు, మంత్రిగారు 1972కు అక్కడ నీళ్లు ఇస్తామని చెప్పారు. 1982 కైనా ఇస్తారా అని అడుగుతున్నాను. గుండ్లకమ్మ ఆయకట్టు విషయం తేల్చలేదు. 117 లతులు చాలా తక్కువగా ఇస్తున్నారు. అక్కడ డివిజన్లను మార్చేస్తున్నారు. ఉద్యోగులను పోచంపాడు మారుస్తున్నారు. ఎందుకు ఈ అన్యాయం జరుగుతోంది? తెలంగాణా బూచిని చూపించి మమ్మల్ని వెనుకబడ్డ వారిగానే ఉంచాలని చూచినట్లయితే నేను ఒకటే చెప్పదలచుకున్నాను. త్రిపురాసుర సంహారం జరిగిన చోటు అది. కాటమరాజు యుద్ధాలు జరిగినచోటు అది. అక్కడ తీవ్రమైన సత్యాగ్రహానికి దారి తీసే పరిస్థితులు తీసుకురావద్దని మనవి చేస్తున్నాను. ఇక ఎలక్ట్రిసిటీ విషయం. 12½ పర్సంటు గిట్టుబాటయే స్కీములు తీసుకుంటామని అంటున్నారు. చాలా పొరపాటు చేస్తున్నారు. లిస్టులో ఏవో గ్రామాలు రావడం, ఆవరణలో ఆ గ్రామానికి ఈ గ్రామానికి సంబంధం లేకుండా సాయెబుగారి తలకు బ్రాహ్మణుని జుట్టుకు ముడివేసినట్లుగా చేస్తున్నారు, ఒకదానికొకటి సంబంధం లేకుండా ఉంటున్నది. గ్రామాలను తాలూకా లెవెలులో విచారణ చేసి అక్కడకు వచ్చి శాంక్షను చేసే పద్ధతి ఉండాలి. 12½ గిట్టుబాటు విషయం మినిమం గ్యారంటీ విషయం సడలించక పోతే వీటివల్ల ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను. ఆరోగ్యశాఖ విషయం— 1961 లో ఢిల్లీ గవర్నమెంటువారు ఏర్పాటు చేసిన ముదలియార్ కమిటీ రిపోర్టు వచ్చింది. వారు 1000 జనాభాకు ఒక్క పడక ఉండాలంటే లంటే జనాభాకు 73 పడకలు ఉన్నాయి. కేరళలో 91; జమ్మూ కాశ్మీరులో 100, మహారాష్ట్రలో 81, మద్రాసులో 81 ఉన్నాయి. మనం ఇంత వెనుకబడి ఉండడానికి కారణం ఏమిటి? మా దర్శి ఆసుపత్రి ఏనాడో పెట్టినప్పటికి ఇంత వరకు గతి లేకుండా ఎమెర్జెన్సీ బెడ్స్ అని అంటూంటారు. దీని విషయం ఆలోచించాలని కోరుతున్నాను. బంజరు భూముల పంపకవిషయంలో చాలా అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం వారు సదుద్దేశంతో క్రాషుప్రోగ్రాం అని ఏర్పాటుచేశారు. అది క్యాషుప్రోగ్రాంగా మారింది. ఎక్కడా 25–30 రూపాయలులేకుండా నడవడంలేదు. ప్రభుత్వం అధికారులపై రిపోర్టులువస్తుంటే విచారణచేశారు. తహసిల్దారుఇచ్చినదానిపై రివ్యూలేకుండా అప్పిలేటు అథార్టి పెడితే ఈ అక్రమాలు లేకుండా వీలుంటుందేమో చూడాలని మనవిచేస్తున్నాను. అదృష్టవశాత్తు ఒంగోలు జిల్లాను మాకుఇచ్చారు. ఏవో బిల్డింగులకై 48 లతులు చూపించారు కాని డెవలపుమెంటుకు సంబంధించి ఏమిచూపించలేదు. ఇదిచాలా అన్యాయంగా ఉంది. ప్రత్యేకమైనగ్రాంట్సుఇవ్వాలని కోరుతున్నాను. నిరుద్యోగసమస్య విషయంలో ఆస్తివున్నవారికి ఉద్యోగాలు ఇచ్చేపద్ధతికాకుండా పేదవారికి మెరిట్ ఉన్నవారికి ఇచ్చేపద్ధతివుండాలి. మంత్రిగారిచుట్టమనో శాసనసభ్యుని అల్లుడనో

ఉద్యోగంఇచ్చేపద్ధతి కాకుండా ఆస్థిలేనివారికి ఉద్యోగాలుఇచ్చేపద్ధతి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :—అధ్యక్షా, గౌరవనీయులు ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటు సంతోషదాయకంగా కనపడుతూఉన్నది.

శ్రీ పి. నరసింగరావు :—అధ్యక్షా, ఇప్పుడే నేను సికిందరాబాదునుంచి వస్తున్నాను. ఈరోజు తమకు తెలుసును. మార్టియర్స్ మెమోరియల్సు గురించి........

మిస్టర్ చైర్మన్ :—ఇంతకముందు శ్రీమతి ఈశ్వరీబాయిగారు చెప్పారు. తమరు కేరు.

శ్రీ పి. నరసింగరావు :—నేను టియర్ గ్యాస్ దెబ్బతిన్నాను. ఈఉదయం నుంచి పోలీసులనుపెట్టిన గవర్నమెంటు 10—10 గంటలకు విత్ డ్రాచేశారు.

మిస్టర్ చైర్మన్ :—హోం మినిస్టరుగారు ఇప్పుడు సభలో లేరు. వారువచ్చినతరువాత చెప్పండి. అప్పుడు అవకాశం యిస్తాను. ఇదిగో వచ్చారుకాబట్టి చెప్పండి.

శ్రీ పి. నరసింగరావు :—తమరు చైరులోఉన్నారుకాబట్టి చెబుతున్నాను. డెప్యూటీమేయరుగారు ఫౌండేషను స్టోన్ లే చేశారు. ఉపన్యాలములు జరిగినవి. సాఫీగా జరిగింది. డిస్పెర్స్ అయిపోయారు. కాని హటాత్తుగా పోలీసులు అటకాయించి మల్లిఖార్జున తలమీద దెబ్బలుకొట్టి టియర్ గ్యాస్ విడిచి భీభత్వంచేయడం జరిగింది. చాలమందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఒకఆర్డరు వితుడ్రాచేసుకుని డిస్పర్స్అయినతరువాత పీస్ఫుల్గా పోతున్న సందర్భంలో కవ్వింపుచర్యగాకపోతే మరేమిటి? తగినచర్యలు తీసుకోకపోతే చాలా భీభత్సం జరగేవరిస్థితిఉంది. టియర్ గ్యాస్ యిండ్లలోకిపోయింది. నాకుకూడా కండ్లలోకి పోయింది. తడిదస్తీ వేసుకుని వస్తున్నాను. మల్లికార్జున్ను వెంటనే విడుదలచేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—నాకు తెలియదు. కనుక్కుంటాను. వారంతే వెళ్ళారుకాని నేనుయిక్కడే కూర్చున్నాను.

श्री बदरी विशाल पित्ती :—१०, १५ मिनट में कह इत्तेला मंगा है। मंगाले तो ठीक है।

مسٹر چیرمن — ہوم منسٹر صاحب بھی یہی کہہ رہے ہیں -

శ్రీ జె. వెంగళరావు :—కనుక్కుంటాను. రేపు చెబుతాను. నేను కూడా ప్రశాంతంగా ఉండాలని అనుకునేవారిలో ప్రథముడను. చూస్తాను.

శ్రీ వై. సూర్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రజానీకానికి న్యాయ నిర్వహణ తెలియచేసే విధముగా ఉంది. సంతోషం. ఇందులో పన్నులు హెచ్చుగా వేస్తామనే సంకల్పం ఉన్నప్పటికి ప్రస్తుతానికి లేదని చెప్పబడినది. సంతోషం. అయితే పన్నులు వేసేటటువంటి పరిస్థితిలో ఏమయినా శాసనం అయే యడల అవి నిత్యావసర వస్తువులమీద బీదవారు ఉపయోగించుకుంటేవాటి మీద పడేటట్లు ఉండకూడదని నా విజ్ఞాపన. మహాత్మాగాంధీగారు ఒక విషయంలో చెప్పారు. పేదవారికి ధర్మకర్తలు ధనవంతులు అట్లాంటి భావాన్ని కొంచెం అచరణ ద్వారా ఉపయోగించినట్లయితే పేదవారి మీద పన్ను పడకుండా బాగా డబ్బు ఉన్నవారికే ఏదయినా వేయవలసిన అవసరం కలిగినప్పుడు పన్నులు వేయడం న్యాయం అవుతుందని తమకు విజ్ఞప్తి చేస్తున్నాను. స్వల్ప వ్యవధిలోనే మనరాష్ట్రంలో అనేక తుఫానులు వచ్చిన సందర్భంగా అక్కడ ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవించిన దంతా తమకు తెలిసినదే. అయినప్పటికి ప్రభుత్వంవారు ప్రజలకు కలిగిన కష్టాలలో పాలు పంచుకుని ప్రాథమికంగా కొద్ది సహాయం చేసిన మాట యదార్థం అయినప్పటికి అక్కడ తుఫాను భీభత్సంవల్ల నష్టపడిన రైతాంగం, పేద ప్రజానీకం బహుకాలం తట్టుకోలేరు అనేటటువంటి విషయం విదితమే. అయితే అక్కడ పూర్తిగా పంటలు కోల్పోయిన వారికి శిస్తు రెమిషను యివ్వాలనే సంకల్పం తెలియచేయడం జరిగింది. అయినప్పటికి యింతవరకు ఏ విధమయిన ఆర్డర్సు వారికి రాలేదని తెలుస్తున్నది. అక్కడున్న రైతుల పశువులకు పశుగ్రాసం లేదు. విత్తనాలు లేవు. పెట్టుబడికి డబ్బులేదు. అయినప్పటికి డబ్బు యివ్వడానికి బ్యాంకులకు ఆదేశం యిచ్చినట్లు తెలుస్తున్నది. రైతుల కష్టాలను దృష్టియందు ఉంచుకుని తగిన విధముగా సహాయంచేసి రైతులు కోలుకొనే విధానం కోసం సహాయపడడం వారి విధి. ఆరోగ్య విషయంలో ఎన్నో విధాలుగా సహాయం చేస్తున్నారు. క్రొత్తగా ఆసుపత్రుల నిర్మాణం జరుగుతున్నది. సంతోషం. కాని ఇదివరకే ఉన్న హాస్పిటల్సులో మందులు లేని బెడద, డాక్టర్సు లేని బెడద కూలంకషంగా చర్చించి అక్కడ ఆ వాతావరణాన్ని ఏ విధముగా సరిగా చేసి ప్రజలకు సహాయం చేయాలనే విషయాన్ని మాత్రం పరిశీలన చేయాలని నా సంకల్పం. మన ఆంధ్ర ప్రదేశ్‌కు ముఖ్యమైనటువంటిది వ్యవసాయం. ఈ మధ్య రాను రాను వ్యవసాయంలో మనం చాలా ముందుకు వచ్చిన మాట యదార్థం. తద్వారా రైతులకు ఫలితం లభించిన మాట యదార్థం ఆ కృషికి అభినందనలు తెలియపరుస్తున్నాను. అయినప్పటికి యిందులో ఒక చిన్న భావన ఉంది. అన్ని రాష్ట్రాలలో కష్టం ఉంది అన్ని రాష్ట్రాలలో బీదవర్గం ఉంది అనేటటువంటి భావాన్ని కొంచెం దృష్టిలో ఉంచుకుంటే అనేక సంవత్సరాలనుంచి కరువులో ఉన్నటువంటి రైతాంగానికి ఎంతవరకు మేలు చేయగలిగింది ప్రభుత్వం ఎంతవరకు కృతార్థులయినారు అనేది యోచన చేస్తే కొంచెం కష్టం కలుగుతుంది. శాంతంగా మంచిగా విజ్ఞప్తి పూర్వకంగా చెబితే బలహీనతగా భావించి సమదృష్టిలో ఉంచుకోకుంటూ పరధ్యానం చేసే అవకాశం ఉంటుందనే అనుమానం లేకపోలేదు. గోదావరి బ్యారేజి సంకల్పం చేశారు అనేక ప్రాజెక్టులు

చేశారు. సంతోషం. ఎంతో కాలంనుంచి రైతులు ఆ వేదన పడుతున్నారు. బెటర్మెంటు టాక్సు కడతామన్నప్పటికి చిన్నచూపు చూడడానికి కారణం ఏమిటి? దూర దృష్టితో చూడాలి. ఏనాటినుంచో కావలసిన కోరికలను సఫలీకృతం కావాలనే కోరిక మా మనస్సులలో ఉంది. ఒక చిన్న విజ్ఞప్తి చేస్తున్నాను. కష్టి ఉన్నా లేకపోయినా ఉండి ఉందని పది పర్యాయములు తెలియచేసిన వారికే సహాయం చేయడం అనేది ప్రస్తుత సాంప్రదాయం అయి ఉంటుందేమో కాని ఆవేదన తెలియచేసేటప్పుడు యథార్థమైన విషయాలకు ప్రజలకు సంబంధించినవి తెలియచేయవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి :— ఈ బడ్జెటును చూసినప్పుడు నాకు ఎంతో ఆనందము కలుగుతున్నది. అట్టడుగునవున్న పేదవారికి సహాయం చేయడానికి సంకల్పము తెలియచేశారు. సంతోషము. పేదవారికి చాలవరకు బంజరు భూములను పంచుతున్నారు. సంతోషము. ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినాకూడ భారత దేశములో అట్టడుగున వున్న పేదవారికి నిలువ నీడ కలిగించే విధానము కావాలి. ప్రతివారికి తలదాచుకొనడానికి ఇళ్ళ స్థలాలు యివ్వాలి. పేదవారికి ధర్మకర్తలు ధనవంతులు, వారికి ఏ విధమైన టాక్సు అయినా వేయవచ్చును. పేదవారి సంక్షేమము కోసము కృషి చేయగలిగితే పేదవారికి వున్న అనుమానాలను తొలగించడానికి వీలు అవుతుందని గాంధీజీ అన్నారు. మనము ఎన్ని చేసినా పెద్దవారికే చేస్తున్నామనే నినాదము పోతుంది. మన రాష్ట్రములో పేదవారికి ఇళ్ళ స్థలాలు యివ్వగలిగినప్పుడు గొప్ప మార్పు చేయగలిగిన వారము అవుతాము. అనే ధైర్యము వుంది. ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా హరిజనులకు తలదాచుకోనేదానికి అవకాశము లేదు అనే మాట లేకుండా చేయాలి. వున్న యదార్థాన్ని కప్పిపుచ్చుకొని మేలు పొంది, యింకా మేలు పొందవలసిన అశేష ప్రజానీకము వున్నప్పుడు లేదు అనే నినాదాలకు చోటు యివ్వకుండా న్యాయాన్నే దృష్టిలో వుంచుకొని రాజు ప్రజలకు ఏ విధమైన న్యాయము చేకూర్చే ధర్మము వున్నదో దానిని ఆచరించినప్పుడే ఆచంద్ర తారార్కముగా ఆంధ్రప్రదేశ్ మనుగడ పెరుగుతుందని ఆశ నాకు వున్నది. తుఫాను భీభత్సములో వచ్చిన ఒక విషయము నాకు జ్ఞాపకం వస్తున్నది. తుఫాను వచ్చి కొంపలు ఎగిరిపోతే డబ్బు యిచ్చే ప్రభుత్వాన్ని నేను ఎక్కడా చూసి వుండలేదు. మన ప్రభుత్వము చేసిన పని చాల ఉదారమైనది. ఎగిరిపోయిన యిళ్ళకు, ఎగిరిపోని యిళ్ళకు యిచ్చారని చెప్పేదానికి ప్రధాన ప్రాధాన్యము యివ్వను కాని ఈ సద్భావము కలిగినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

ముసలితనపు పింఛనులు అని కొంత సహాయము చేసే కార్యక్రమములో ముసలివారు కానివారుకూడ దీనిలో ప్రవేశించి కళంకాన్ని అపాదిస్తే ఉద్యోగులు పరిశీలించి యదార్థాన్ని తెలుసుకొంటున్నారు. ముసలివారు కానివారు కూడ ఈ సహాయమును తీసుకొనడానికి ప్రయత్నిస్తే ఎన్ని కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వము భరించగలదు ? అందువల్ల నిజమైన కేసులలో

డబ్బు ముట్టడానికి ఆలస్యమవుతున్నది. కొంతమంది అన్ని సౌకర్యాలు వుండి ఈ సహాయమును పొందగలుగుతున్నారు. ఇలాంటి యిబ్బంది లేకుండా చూసి సరియైన సలహాలు యివ్వగలిగినప్పుడు సంతోషము అవుతుంది. మా నియోజక వర్గములోని గొల్లప్రోలులో మొన్న వచ్చిన తుఫానుకు మిర్చి పంట అంతా దెబ్బతిన్నది. దానికి ఏ విధమైన రెమిషను యిచ్చారనేది చూస్తే మృగ్యం. అక్కడి ఉద్యోగులు ఎంతవరకు ఫీల్డ్ మీదకు పోయి చూసి నష్టమును గ్రహించ గలిగారు ? వీరు ఏ కార్యక్రమము కోసము నియమింపబడ్డారో ఆ విషయాన్ని అర్థము చేసుకొని ఆచరించి అందరికి అందుబాటులో వుండే విధంగా సిద్ధింప చేయడము ప్రభుత్వాన్ని సపోర్ట్ చేసే ఉద్యోగుల లక్ష్యము ఆ లక్ష్యము కొరవడినప్పుడు ఎంత గొప్ప కార్యము చేసినప్పటికి ప్రభుత్వానికి ఆ గౌరవము లభించదు ఈ కార్యభారాన్ని భుజస్కంధాలపైన వుంచుకొన్న ఉద్యోగులు కొంచెము పరిశ్రమ ఎక్కువగా చేయవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను. పంపిణీలో జరిగే లోపాలను సరిదిద్దకపోతే న్యాయము జరుగదు. అనుమతించే ప్రభుత్వము వున్నప్పుడు ఆచరించే ఉద్యోగులు ప్రాంతీయాభి మానాలు కల్గించే, ఈ తేజస్సుకు కళంకము ఆపాదించడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారో జ్ఞప్తికి తెచ్చుకొని అనుభవిస్తున్న కష్ట సుఖాలను స్వయముగా విచారణచేసి మెరుగుపెడితే ప్రభుత్వ భావాలు కాంతివంతముగా వెదజల్లడానికి ఉపయోగపడుతుంది. అనే రహస్యాన్ని అర్థము చేసుకొనగలుగుతారని ఆశిస్తున్నాను. పన్నులు ఏమీ బడ్జెటులో వేయనందుకు సంతోషము. వేయవలసిన అవసరము ఏర్పడితే పేదవారలకు కావలసిన నిత్య అవసర వస్తువుల పైన భారము పడకుండా వుండే విధంగా చూడాలని మనవిచేస్తున్నాను. పరిశ్రమలను జిల్లా వారీగా, తాలూకా వారీగా పెట్టడానికి ఎందుకు వెనుదీయాలి అని అడుగుచున్నాను. అట్లా ఏర్పాటుచేస్తే నిరుద్యోగ సమస్య కొంత తీరుతుంది. భూములు కలవారే ఉద్యోగాలలో ప్రధానపాత్ర వహిస్తున్నారు. భూమి వున్నవారికి ఉద్యోగము వుండకూడదని నా భావము కాదు. పేదవారికి ఈ రెండింటిలో ఏదో ఒక సౌకర్యము కల్గించకపోతే మన రాష్ట్రములో నిరుద్యోగాన్ని రూపుమాపలేము. పేదవారి హృదయగోళములో వున్న అపభ్రమనమును తొలగించాలంటే ఎంతటి మహత్తర కార్యాన్ని అయినా ఛేధించి భేదించి వారికి సంతృప్తి కలుగచేసినప్పుడే సుస్థిరత్వానికి మూలకారణ మవుతుంది. అనే భావము మరచిపోకుండా ఆచరణలో చేయాలి. ఏ సత్యాన్ని అయితే మనము తెలుసుకొగలిగామో దానిని ఆస్వాదించి, ఆరాధించి, మననము చేసుకొని ఆచరించినప్పుడే సత్ఫలితాన్ని ప్రజానీకానికి అందచేయగలుగుతామని నా ప్రగాఢ విశ్వాసాన్ని తెలియచేస్తూ ఈ సావకాశమును యిచ్చిన అధ్యక్షుల వారికి నా మనఃపూర్వక నమస్కారములు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు సమర్పించిన ఈ బడ్జెటు ఇదివరకు సమర్పించిన దానికంటె ఏమీ మెరుగు లేకపోయినా ఇలాంటిది మామూలుగా, సరదాగా జరిగిపోతున్నవనే సంకోచము ప్రజలలో కలిగించేదిగా వున్నది. మనము ప్రతి సంవత్సరము ఆదాయమును పెంచుతూ వస్తున్నాము. కాని దానికి

ప్రజానీకానికి ఏమి సౌకర్యాలు చేస్తున్నాము అంటే అక్కడ మైనస్ లో వుంటున్నాము. ప్రజలనుంచి పన్నులు వసూలుచేయకపోతే ఏ ప్రభుత్వమూ నడవదు పుష్పముయొక్క సౌమ్యము చెడిపోకుండా తేనెటీగ మాధుర్యాన్ని ఎలా తీసుకొంటుందో అట్లా ప్రజలకు ఎలాంటి కష్టము లేకుండా పన్నులు వసూలు చేయాలని ఒకసారి రాజగోపాలాచారిగారు చెప్పారు. అట్లా వసూలుచేసిన పన్నులు సూర్యుడు ఎట్లా సముద్రములోని నీటిని ఆవిరిమూలముగా మేఘాలకు అందించి అదే సముద్రానికి వర్షముద్వారా అందిస్తున్నాడో అట్లాగే పన్నులను తిరిగి రైతుల క్షేమానికి ఉపయోగించే విధము చూడడము నిజమైన ప్రభుత్వ ధర్మము. కాని రైతులనుంచి నిర్బంధముగా వసూలు చేయడము జరుగుతున్నది. ప్రజల యోగ క్షేమాలను ఇసుమంతకూడ పరిశీలించడములేదు. సానుభూతి చూపడములేదని ఈ బడ్జెటు స్పీచ్ వల్ల అర్థమవుతున్నది. రైతాంగం పైన ఎన్నోవిధాల పన్నులు వేస్తున్నాము. కాని వారికి వెలుగుబాట కల్గించే ప్రయత్నము చేశామా అంటే ఒక్కరోజుకూడ చేయలేకపోతున్నాము. ఆకాశములో పట్టుతప్పితే ప్రతీదీ భూమిమీద పడినట్లే ఏ పన్నులు ఎవరిపైన వేసినా అట్టడుగునఉన్న రైతాంగముపైన పడుతున్నది. అన్నిరకాల పన్నులు రైతు కడుతున్నాడు. ప్రభుత్వము దానిని ఇంతవరకు ఆలోచనలోకి తీసుకొనలేదు అంటే చాల విచిత్రముగాను, విచారముగాను వున్నది. 10 రూపాయల లోపు శిస్తు కట్టేవారి నుండి శిస్తు వసూలు చేయము అని గత సంవత్సరం పాస్ చేసిన అధిక భూమి శిస్తు స్పష్టంగా పేర్కొనటం జరిగింది. కాని ఎక్కడా 10 రూపాయల లోపు శిస్తు మినహాయించబడినట్లు కన్పించటము లేదు. ఎవరెవరు 10 రూపాయల లోపు శిస్తు కట్టేవారు వున్నారో ఆ list ఇవ్వవలసిందని రెవెన్యూ మంత్రిగారిని అడిగినా ఇంతవరకు వారు ఇవ్వలేదు. పేదప్రజానీకం ప్రతిసారి పన్నులతో బాధపడుతున్నారు. పేదలకు సహాయపడాలని ఏదిచెప్పినా ప్రభుత్వం డబ్బులేదని అంటున్నది. డబ్బు లేదని చిన్న చిన్న ఉద్యోగులను రిట్రెంచ్ చేస్తున్నారు. కాని మరోప్రక్క పెద్ద ఉద్యోగులను పెంచుతున్నారు. ఈ జిల్లా డెవలప్ మెంటు బోర్డులు అనవసరమని చెప్పాము. రావణాసురుడి తలల మాదిరి జిల్లా కలెక్టరుకు ఎన్నో అధికారాలు ఇచ్చారు. డెవలప్ మెంట్ బోర్డును తీసేస్తే ఎంతో డబ్బు మిగులుతుంది. ఎంతోమంది చిన్న ఉద్యోగులకు అవకాశం కల్గుతుంది. రైతులకు సహాయం చేయటానికి వీలుంటుందని చెప్పాము. అయినా డెవలప్ మెంటు బోర్డులను రద్దుచేయటానికి ప్రభుత్వం పూనుకోలేదు. పంచాయతి సమితులు గ్రాంట్స్ లేక జీతాలు లేక నానాఅవస్థలో వున్నారు. ఈ సమితులను రద్దుచేస్తే ఎంతో ధనం కలిసివస్తుంది. వాటిని రద్దు చేయమంటే చేయరు. ఒరిస్సాలో సమితులను రద్దు చేశారు. అక్కడ పరిపాలన బాగానే జరుగుతోంది అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. ఇక్కడ కూడా రద్దుచేయండి అంటే చేయరు. ప్రజల అవసరాలకు డబ్బు లేదని అంటున్నారు. డబ్బు సంపాదించే విధానాలు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించటం లేదనిపిస్తున్నది. కేంద్రప్రభుత్వం నుండి రాబట్టవలసినంత రాబట్టలేకపోతున్నది. ఆంధ్రప్రభుత్వం అంటే కేంద్రానికి కోపం వున్నదేమో అన్నట్లు నడుస్తున్నది.

ఎన్నడూ కనీవినీ ఎరుగని తుఫాను ఈమధ్య మనరాష్ట్రంలో వచ్చినప్పుడు కేంద్రం మనకు ఇచ్చినది 3 కోట్లు మద్రాసు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట డ్రాట్ వస్తే వారికి ఇచ్చింది 8 కోట్లు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— మనకు ఇచ్చింది 1st time 15 కోట్లు. 2nd time 18 కోట్లు.

శ్రీ టి. సి. రాజన్: — ఆంధ్ర మద్రాసు పోల్చి చూస్తే వారికి ఇచ్చినంత మనకు ఇవ్వటం లేదు.

ఇక పవర్ అండ్ ఇరిగేషన్‌కు సంబంధించి మన రాష్ట్రంలో సారవంతమైన భూములుండి వ్యవసాయిక రాష్ట్రమైనప్పటికీ కేంద్రం ఇచ్చే సహాయం చూస్తే మనది అయిదవ రాష్ట్రంగా వుంది. ప్రపంచంలో పెద్దదైన నాగార్జునసాగర్ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా చేయలేకపోయాము. దాని భారం మనమే వహిస్తున్నాము. ఆ ప్రాజెక్టు భారం కేంద్రం వహిస్తే మనకిచ్చే గ్రాంటులో చిన్న చిన్న పనులు చేసుకోవచ్చు.

జూనియర్ కాలేజీలు స్థాపించారు. అడిగినవారికల్లా ఇచ్చారు. దానికి వాటికి ప్రత్యేకంగా staff లేదు. లేబరేటరి ఎక్విప్‌మెంటు లేదు. పిల్లల వద్ద ఫీజ్ మాత్రం వసూలు చేస్తున్నారు. ఇంతవరకు పాఠాలు చెప్పటం లేదు, ఎక్స్‌పెరిమెంట్స్ లేవు, staff లేదు. ఏప్రిల్‌లో పరీక్షలు ఎలా జరుగుతాయో తెలియటంలేదు. M. L. A. లు మంత్రులకు ఏమి represent చేసినా, ఎంతటి serious matters వ్రాసినా వారినుండి సమాధానాలు రావటంలేదు. అలా అయితే మేమిక్కడ నామమాత్రంగా వుండే అవసరంలేదు. నేను ముఖ్యమంత్రి గారికి స్వయంగా జాబువ్రాస్తే సెక్రటరీగారు సమాధానం ఇచ్చారు. ప్రజలు మేమేదో ఇక్కడకు వచ్చి నాటకం ఆడుతున్నారని అనుకొంటున్నారు. మేమిక్కడకు ఎందుకువచ్చామో ప్రభుత్వం గమనించి మేము చెప్పే విషయాలను serious గా ఆలోచించాలని కోరుతున్నాను. రాయలసీమకు డెవలప్‌మెంటు బోర్డు వేశారు. చాలా స్కీములు తయారవుతున్నాయి. Funds లేకుండా ఎలా అమలుజరుగుతాయి? రాయలసీమలో నీరు లేదు. పాతాళలోకంనుండి తీసుకురావాలి. ఎలక్ట్రిసిటి వుంటేకాని అది సాధ్యంకాదు. అయినా $12\frac{1}{2}$ % రెమ్యునరేషన్ వుంటేకాని ఇవ్వటానికి వీలులేదని ఎలక్ట్రిసిటి బోర్డువారు చెబుతున్నారు. రాయలసీమ అభివృద్ధికి ఈ పర్సంటేజ్ తగ్గించాలి అని చెప్పినా రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డువారు తీర్మానం చేసి పంపినా బోర్డువారు వ్యాపార సంస్థ మాదిరి త్రిప్పి పంపారు. ఏకగ్రీవంగా పాస్ చేసి పంపిన తీర్మానాలను త్రిప్పి పంపితే ఆ డెవలప్‌మెంటు బోర్డు యొక్క స్టేటస్ ఏమిటని అడుగుతున్నాను. దీనిగురించి బడ్జెటు స్పీచిలో ఏమీ లేకపోవటం విచారకరం.

బ్యాంకుల నేషనలైజేషన్ జరిగింది. డబ్బు అందరకూ దొరుకుతుందని ఆశించారు కాని బ్యాంకులు వేసే కొర్రీలకు అసలు రైతులకు అప్పులే దొరకటం లేదు. రైతులకు ప్రాపర్టీ బుక్కు ఇస్తే కరణాల పీడింపులు, ఉద్యోగుల బాధలు

లేకుండా అప్పులు సులభంగా తెచ్చుకోవటానికి వీలుంటుందని చెప్పినా ఆ books ఇవ్వటంలేదు.

మా ఆస్తులు అంటె మా హుందాతనంతో సమాధానం రాసి కాగితం ఇస్తే దానితో అప్పులు తీసుకుందాం అని ప్రాపర్టి బుక్సు ఇమ్మంటె పాస్ బుక్సు ఇస్తామంటారు. పాస్ బుక్కులతో లాభంలేదు. ఎవరెవరికి ఎంత ప్రాపర్టి ఉందో అంతా ప్రాపర్టి బుక్కులో రాస్తే సాల్వెన్సి సర్టిఫికేటు కరణం ఇచ్చే అవసరంగాని ఎన్‌కంబరెన్సు సర్టిఫికేటు అవసరంగాని లేకుండా అప్పు తెచ్చుకోడానికి వీలుంటుంది. కాని ఆ ప్రాపర్టి బుక్కులు ఇవ్వడానికి వీలులేదంటున్నారు. అందులోవున్న కాంప్లికేషనులు మాకు అర్థం కావు. గత పర్యాయం మన ఆర్థిక మంత్రిగారు నాకు ఒక హామీ ఇచ్చారు. కో-ఆపరేటివ సొసైటీలు వ్యక్తులకిచ్చే అప్పులు సరాసరి చెక్కులద్వారా ఇచ్చే సదుపాయం కలుగచేస్తామన్నారు. అది కొన్ని జిల్లాలలో అమలులో వుంది. కాని మా జిల్లాలో అమలులోలేదు. వ్యక్తులపేరిట అప్పులు తెచ్చి వేలకొద్ది డబ్బు తీసుకని సొసైటి ప్రశిడెంటు తనకుతానుగా వ్యాపారం చేస్తున్నాడుగాని అప్పులు అడిగిన వాడికి తెలియడంలేదు. కాబట్టి చెక్ సిస్టం త్వరగా అన్ని చోట్ల ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. తరువాత ఈ కో-ఆపరేటివ్ లాండు మార్టిగేజి బాంకులలో సంవత్సరాల తరబడి వారు పెట్టుకున్న అర్జీలు టెక్నికలు శాంక్షను పూర్తయినా కుప్పలుగా ఉన్నాయి. ఈ యల్. యం. బాంకులకు హైదరాబాదునుంచి డబ్బు రావడంలో చాల ఇబ్బందులు కలుగుతున్నవి. రైతులు అప్పులపాలై అవస్థలు పడుతున్నారు. కాబట్టి టెక్నికల్ శాంక్షను అయిన రెండు నెలలలోగా వారికి డబ్బు అందేటట్లు చూడాలి. తరువాత రాష్ట్రంలో జుడిషియరీ సెపరేషను స్కీము అని పెట్టారు. అన్ని జిల్లాలలో తాలూకాకు ఒక మునిసిఫ్ కోర్టు పెట్టారు. ఒన కడప, చిత్తూరు, గుంటూరు జిల్లాలలో ఈ జిల్లాలు లాభసాటిగా లేవని విడిచిపెట్టారు. లాభసాటికాకపోతే స్కీము పూర్తిగా విడిచిపెట్టాలి. లేకపోతే రాష్ట్రం మొత్తంమీద స్కీము అమలుచేయాలి. ఒకరికి సదుపాయం కలిగించి ఒకరికి కలిగించకపోవడం డిస్క్రిమినేటరీగా ఉంటుందని ఎంత మందికి చెప్పుకున్నా ప్రతిసారి ఏప్రిలుకు వస్తుందని అంటున్నారు ఏప్రిలు నెల పోయి ఇంతవరకు రాలేదు. ఆ స్కీము పాలసి మంచిదైనప్పుడు లాభనష్టాలతో పనిలేకుండా రాష్ట్రం మొత్తంపైన అమలుచేయాలి. దానిని గురించి ఈ స్పీచ్‌లో లేదు. తరువాత బంజరులపైన నేను చిన్న సూచన చేశాను. గ్రామాలలో భూములులేనివారి జాబితా చేయమన్నాను. నిష్పాక్షికమైన కమిటి వేస్తే కలిగిన వారికి యీ పట్టాలు పోయినాయి లేనివారికిలేదు. నేను కావాలంటె రుజువు చేస్తాను కాబట్టి భూములు లేనివారి జాబితా తయారుచేసి వారి అర్జీలతో నిమిత్తం లేకుండా వారికి పట్టాలు మనమే పిలిచి ఇచ్చేట్లు ఉంటెగాని బంజర్ల పంపకంలో న్యాయం జరుగగలదని మనవిచేస్తూ తమకు ధన్యవాదాలర్పిస్తున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జటుకు కొన్ని సూచనలు చేస్తాను. మన రాష్ట్రంలో అన్ని విధాలైన ఆదాయ

వ్యయాలను మనముందు పెట్టారు. దానిలో ఎలక్ట్రిసిటికూడ వుంది. ఇది చాల విరివిగా గ్రామాలకు వెళ్ళింది. కాని హరిజన వాడలు ఎందుకు చీకటిగా ఉన్నాయో తెలియదు. హరిజనుల ఆర్థిక పరిస్థితులు బాగులేనప్పుడు సర్వోదయ సమాజంలో హరిజనులు ఒక భాగమైనప్పుడు హరిజన సంక్షేమం ఒక భాగమైనప్పుడు హరిజన వాడలో ఎందుకు లైట్లు వేయరో తెలియదు. పెద్దపెద్ద తాలూకాలలో మేడిచర్ల, ఆదిలాబాదు, గడకేశరి ఉప్పల ఇలాంటి పెద్దపెద్ద గ్రామాలలోవున్న హరిజన వాడలలో లైట్లు రాలేదు. వాటిని సర్పంచులకు అప్పచెప్పారు. సర్పంచులు వాటిపైన ధ్యానం వుంచివేయరు. కాబట్టి ప్రభుత్వమే ధ్యానంవుంచి హరిజన వాడలలో దీపాలు వెలిగించాలని కోరుతున్నాను.

ఇక భూముల విషయం. భూములు పంచేది బాగా జరుగుతున్నది. నా తాలూకాలో 400 ఎకరాలు పంచారు. ఆఫీసరులు బాగా కష్టపడుతున్నారు. ఇంకా సారవంతమైన భూములు పెద్ద భూస్వాముల చేతిలో ఉన్నాయి. వారు శిఫార్సులతో భూములను వదలడంలేదు. వెంటనే ఆ భూములను విడుదల చేయించి పేదలకు ఇవ్వాలి. ఫారెస్టు భూములను వారు స్వాధీనం చేసుకున్నారు. ఫారెస్టువారు ఆ భూములను విడుదల చేయిస్తే రైతులకు బాగా ఉంటుంది. ఈ మధ్యన మేము డెవలప్‌మెంట్ కమిటితో నిజామాబాదుకు వెళ్ళాము. అక్కడ ఒక వ్యక్తి పది సంవత్సరాలుగా కాలవ క్రింద భూమికి ప్రయత్నిస్తున్నాడు దానికి కబ్జా ఏమీలేదు. ఫారెస్టువారు దానిని వదలడంలేదు. ఒకతను లక్ష్మయ్య అనే అతను చెప్పులు తొడగడం మానివేశాడు, ఒక పూటనే భోజనం చేస్తున్నాడు ఆ భూమిని రైతులకు ఇచ్చేవరకు ఒక పూటనే తిండి తింటానని దీక్ష బూనాడు. ఏదైనా ఒక అర్జి వున్నప్పుడు మంత్రిగారు పరిశీలించి నిజంగా ఇచ్చేట్లు వుంటె ఇవ్వాలని కోరుతున్నాను. తిమ్మారెడ్డిగారు ఫారెస్టు మినిస్టరుగా ఉన్నప్పుడు సిటికి దగ్గరలోనే 200-300 ఎకరాలు ఫారెస్టుచేసి జమవాత్‌కు పనికిరానిది ఫారెస్టుచేసి పట్టాలు ఇచ్చారు. ఈనాడు హరిజనులు అనుభవిస్తున్నారు. అలాగే ఈ నాటి మంత్రిగారుకూడ దానిమీద ధ్యానం ఇచ్చి ఆ భూములు త్వరగా విడుదలచేయాలి.

తరువాత మన హైద్రాబాదులో చూస్తే మందిరాల దగ్గర, మశీదుల దగ్గర చాల మంది చిన్న పిల్లలు బిచ్చం అడుగుతున్నారు. మనుష్యులను పీడిస్తున్నారు. వారు చిన్నచిన్న దొంగతనాలు చేస్తూ గజదొంగలుగా తయారవుతున్నారు. మన తల్లిదండ్రులు పట్టుకోనప్పుడు సర్కారు మాజార్ అని అంటారు. అట్లానే మన ప్రభుత్వము అలాంటి పిల్లలను గురించి ఒక జి. ఒ. తయారుచేసి ఎవరైతే రోడ్డుమీద వదలివేస్తారో ఆ పిల్లలను మన ప్రభుత్వ పిల్లలుగా పాటించి ఆ పిల్లలను గురించి ఒక సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి ఆ పిల్లలకు విద్యాబోధన కల్పించితే వారు రేపు దేశ పౌరులుగా కావచ్చు. అది కాకుండా ఇట్లాగే 15 ఏళ్ళు, 20 ఏళ్ళు ఊరుకొన్నట్లయితే ఆ పిల్లలు గజ దొంగలుగా తయారై, దొంగలే

కాకుండా ఇంకా కావలసినన్ని చెడ్డ బుద్ధులు నేర్చుకొని దేశాన్ని పాడుచేసేటటువంటి పౌరులుగా తయారు అవుతారు. కనుక ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నందుకు నేను మరీమరీ వారిని అభినందిస్తూ దీనిని అమలు చేయగలరని నేను ఆశిస్తున్నాను. ఈ భూముల విషయము, మరి వాళ్ళకు ఇంకా వసతులు ఇచ్చేది ఉన్నది. చిన్న చిన్న పట్టాలు, 1, 2 ఎకరాలు ఇనాములు ఉన్న హరిజనులకు మీకు ఆదాయము తక్కువగా ఉన్నదని, మీకు ఎలక్ట్రిసిటీ రాదని చెప్పుతూ అటువంటి 1, 2 ఎకరాలు ఉన్నవారికి ఇవ్వడంలేదు. ఎకరా, రెండు ఎకరాలైనా వారు పండించేదానికొరకు వారికి అలాంటి వసతి కలుగచేయాలని నేను మరీ మరీ ప్రార్థిస్తున్నాను. ఈసారి పశువులకు చాలా రోగాలు వచ్చినాయి. మాకు పశు సంరక్షణ నిధి కూడా ఉన్నది. కాని మందులు లేకుండా చాలా పశువులు చనిపోయినాయి. అక్కడక్కడ డాక్టర్లు ఏమన్నారంటె, పంచాయితీ అధ్యక్షులే ఈ మందులన్నీ భరించాలి. మా దగ్గర ఇచ్చినటువంటి ప్రభుత్వ మందులు సరిపోవడంలేదు, మీరందరు డబ్బులువేసుకుని మందులు తెప్పించుకోండి అన్నారు. పంచాయితీలో రెజుల్యూషన్ పాస్‌చేసి మందులు తెచ్చేలోపల చాలా పశువులు నష్టము జరిగినది. అలాంటి గ్రామాలలో దవాఖానాలు తక్కువ. దవాఖానాలు ఉన్నప్పుడు మందులు తక్కువ. కనుక ఆ విధంగా కాకుండా పశు సంక్షేమం గురించి ఎక్కువ మందులకు కేటాయించాలని నేను ప్రార్థిస్తున్నాను. ఇంకొక విషయము. ఈనాడు మనం హరిజన సంక్షేమం అన్నప్పుడు, గాంధి సెంటినరీ విషయంలో 7 లక్షలు రూపాయలు సెంట్రల్ గవర్నమెంటు కేటాయించిందని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఒక్కొక్కరికి వంద. ఇవే రెండు సిటీలలో ఇళ్ళు కట్టుకోడానికి, ఇది వాళ్ళకు చేరేప్పటికి ఏ 40 గాని, 50 గాని ఆ మాత్రమే అందుతుంది. అది ఒక రోజు త్రాగడానికి సరిపోతుంది. కనుక ఆ డబ్బు ఇచ్చేదానికంటె, నేను ప్రభుత్వానికి మనవిచేసేది, ఆ 7 లక్షలు, తెలంగాణాకు ఎంత డబ్బు కేటాయించబడుతుందో ఆ డబ్బుతో ఒక చిన్న కాలనీ కట్టి, బొత్తిగా భూమి లేనివారికి ఎట్లాగైతే భూమి దానము ఇస్తున్నామో, అట్లాగె, ఈ ఇళ్ళను కూడా దానము ఇచ్చి గాంధీ మెమోరియల్ పేరిట ఒక కాలనీ కట్టించినట్లయితే అది స్థిరంగా ఉండిపోతుందని నేను మంత్రిగారికి మనవి చేస్తూ మీరు ఈ అవకాశము ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి.సి.కేశవరావు (సంతనూతలపాడు) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ఏదో కొత్త పంథాలో Budget ప్రవేశపెడుతున్నారని ఆశించాము. కాని ఈ బడ్జెట్ మన రాష్ట్రానికి, ప్రజలకు చాలా disappointmentగా ఉన్నది. Budget అంతా చూచినపుడు ఏమి గోచరిస్తుందంటే, ఒక Government machinery ఏ విధంగా నడుస్తుందో ఒక review చేశారని అనిపిస్తుంది. Budgetలో కొత్తదనం ఏమీ లేదు. కొత్త projects ఏమీ లేవు. ఏదో Congress Government గత 20 సంవత్సరములుగా పరిపాలన చేస్తూనే ఉన్నది. శ్రేయో రాజ్యము స్థాపిస్తామని platform మీద నాయకులు అనేకసార్లు చెప్పుతూనే ఉన్నారు.

మొన్న బొంబాయి కాంగ్రెసు సమావేశము అయిన తరువాత మన ముఖ్యమంత్రి గారు భూసంస్కరణలు 1970–71 సంవత్సరంలో తీసుకొని వస్తామని అన్నారు. అక్కడ తీర్మానం చేశారు. దానిని అమలులో పెడతామని కూడా అన్నారు. Budjet లో చూస్తే ఎక్కడా కూడా ఈ socialism పేరుగాని, ఆ పద్ధతులు గాని లేవు. Land Reforms కూడా ఎక్కడా లేవు. Bombay Sessionsలో పెద్దపెద్ద మాటలు చెప్పారు, మాదంతా బీదల శ్రేయోరాజ్యము అని అన్నారు. అది ఎక్కడ కనిపిస్తున్నదని అడుగుతున్నాను బీదల శ్రేయోరాజ్యం అంటె, common man ను ఆర్థికంగాను, సాంఘికంగాను. విద్యా విషయంలోను అభివృద్ధి చేయువలసి యున్నది. కాని ఈ Budgetలో అటువంటిది ఎక్కడా కనపించడం లేదు. రాష్ట్రములో ఎక్కడ చూచినా గాని, నిరుద్యోగ సమస్య తాండవిస్తూంది. దీనిని పరిష్కారం చేయడానికి ప్రభుత్వానికి plans ఏమీలేవు. అటు డాక్టర్లు గాని, ఇంజనీరు గాని, graduates, foreign degrees ఉన్నవారు కూడా ఈ రోజున ఉద్యోగము లేక అవస్థపడుతున్నారు. దీనికి ప్రభుత్వము ఏమి చర్య తీసుకొంటుందని అడుగుతున్నాను. ప్రతి సంవత్సరం ఒకసారి Budget వచ్చినప్పుడు ఏదో కొంత ప్రజలలో ఆశలు ఉద్భవిస్తాయి. అదేమి కనిపించడం లేదు, ఇక్కడ. ఈ Budget వల్ల నిరుద్యోగము పోతుందని చెప్పడానికి వీలు లేదు. మనము రోజు ఇక్కడ ప్రశ్నల రూపకంగా చూస్తున్నాము. ఆస్పత్రులు ఉంటె డాక్టర్లు ఉండరు, డాక్టర్లు ఉంటె హాస్పిటల్సు ఉండవు. అదీ పరిస్థితి మనకు. అట్లాగే ఉద్యోగుల విషయాలలో, ఎవరికి వస్తున్నాయి అంటె మంత్రులను అంటిపెట్టుకుని తిరిగే వాళ్ళకు తప్ప వేరే వాళ్ళకు ఉద్యోగాలు రావడం లేదు. బీద ప్రజానీకాన్ని తలచుకొనేవారే లేరు. ఈ మధ్య ప్రభుత్వం వారు Service Con.mission perview నుంచి తీసివేసి Collectors కు ఇచ్చారు. L. D. Cs. వగైరాలకు ఉద్యోగాలు యిచ్చే విషయము. కొన్ని జిల్లాలలో interviews జరిగినాయి. ఆ Collector select చేసినారు, కాని గుంటూరు జిల్లాలో ఇంతవరకు ఏమీ జరగలేదు. దాదాపు రెండు సంవత్సరాలు అయింది. ఆ order pass చేసి. ఎందువల్ల జరగలేదని అడుగుతున్నాను. ఈ ఉద్యోగాలు ఏమైనా గుత్తకు తీసుకోడానికా, లేకపోతే కొంతమంది ఎవరైనా వారిని control చేయడానికా Collector interview పెట్టలేదని అడుగుతున్నాను. మా జిల్లా, ముఖ్యంగా, గుంటూరు అనేక విధాల educationలో చాలా ముందుకు వచ్చింది. వందలాది High Schools ఉన్నాయి. 30, 40 Colleges ఉన్నాయి. విద్యార్థులు degrees తీసుకొని ప్రతి సంవత్సరం బయటికి వస్తున్నారు. ఉద్యోగాలకొరకు అటు తెలంగాణా ప్రాంతానికి గాని, రాయలసీమ ప్రాంతానికిగాని వెళ్లడం జరుగుతున్నది. సరే, తెలంగాణా ప్రాంతము అంతాపూర్తిగా మూసి వేయబడింది, ఎందుకంటె ఇక్కడ తెలంగాణీయులకు తప్ప రెండవవారికి లేదు. అది ఒకటే కాదు. ఆంధ్రులు తెలంగాణా ప్రాంతములో అనేక విధాలుగా డబ్బు వెచ్చించి, industries పెట్టారు, వ్యవసాయం అభివృద్ధి చేశారు. ఇవన్నీ చేసినప్పటికీ కూడా, ఈ రోజు వారిని తెలంగాణానుంచి వెళ్ళగొడుతున్నారు. ఎక్కడ చూచినప్పటికినీ, ఆంధ్రుడు తెలంగాణాలో ఉండకూడదని అంటున్నారు.

ఒకప్పుడు పాకిస్తాన్‌లో ఏమి జరిగిందో అదే ఈ రోజున ఆంధ్ర రాష్ట్రములో జరుగుతున్నది. ఆంధ్రులని చెప్పుకోడానికి వీలులేదు. ముఖ్యంగా సర్కారు జిల్లాలనుంచి వచ్చినవారు పడేబాధ ఇంతా అంతా కాదు. ఈ మధ్యన రెవిన్యూ మంత్రిగారు ఒక statement ఇచ్చారు. ఉద్యోగుల విషయంలో Gazetted ఉద్యోగులు ఎవరెవరు ఎంతమంది ఉన్నారు అని. ఆ list చూచినట్లయితే అర్థం అవుతుంది. ఆంధ్ర area నుంచి వచ్చిన. ముఖ్యంగా తెలంగాణాలోని Gazetted ఉద్యోగులు గనుక చూచినట్లయితే, సగము మంది కూడా లేరు. Proportion ఎక్కువ ఉంది పండించేది మేము. చదువుకొన్న జనాభా ఎక్కువ ఉన్నది. area ఎక్కువ ఉంది. ఇన్ని పరిస్థితులు ఉన్నప్పుడు ప్రభుత్వంవారు servicesలో న్యాయం జలిగించకుండా ఏదో తెలంగాణానుంచి ఒక agitation వస్తున్నది గనుక వారికి ఏదో చేస్తాము అనడంలో అర్థం లేదంటున్నారు. సరే, తెలంగాణా వారిని చూచుకొని రాయలసీమవారు కూడా మొదలుపెట్టినారు, రాయలసీమ development అని. దానికి కూడా కొంత డబ్బు ఇస్తామని అన్నారు. మరి తక్కిన జిల్లాల స్థితి ఏమిటని అడుగుతున్నాను. రాష్ట్రంలో తెలంగాణా, రాయలసీమే కాదు, ఇతర జిల్లాలు కూడా ఉన్నాయి. ఇతర జిల్లాలలో కూడా మామూలు ప్రజలేను. వారుకూడా పరిపాలనలో భాగస్వాములేనని చెప్పుతున్నాను. అటువంటి వారికి ఈ రోజున న్యాయం జరగడం లేదు. ముఖ్యంగా సర్కారు జిల్లాలవారు అనేక విధాలుగా బాధ పడుతూ ఉంటె, ప్రభుత్వము చూస్తూ ఉంటున్నది. ఇది పక్షపాత బుద్ధి కాదా అని అడుగుతున్నాను. ప్రభుత్వము ఎప్పుడు కూడా ప్రజలందరిని సమానంగా చూడాలి. తెలంగాణా వెనుకబడి ఉంటె develop చేయండి, రాయలసీమ వెనుకబడి ఉంటె develop చేయండి. అదే దృష్టితో సర్కారు జిల్లాలను కూడా develop చేయండి అని అడుగుతున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొదలుపెట్టి 15 సంవత్సరముల పైన అయినది. ఈ మధ్య సూపరింటెండెంటు ఇంజనీర్‌తో మాట్లాడినపుడు— వారు "మాకు డబ్బు రావటం లేదు; మేము ఇక్కడ పని మూసివేసి మా డివిజన్ ఇంకో ప్రాంతానికి తీసుకువెడుతున్నాము" అన్నారు. ఇది చాలా సిగ్గుచేటు అని అంటున్నాను. నాగార్జునసాగర్ నీరు వచ్చినట్లయితే గుంటూరు ఒంగోలు జిల్లాలలో కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి రావటానికి అవకాశం ఉంది. దీనిని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతున్నాను. ఈ సంవత్సరం ప్రొహిబిషన్ ఎత్తివేసిన తర్వాత దాదాపు 20 కోట్ల రూపాయలకు పైగా మనకు ఎక్కువ ఆదాయం వచ్చింది. కనీసం దానిలోనుంచి అయినా డబ్బు తీసి యీ నాగార్జున సాగర్ పనులు చేయించాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ పనులు కుంటు పడకుండా చేయమని కోరుతున్నాను. విద్యారంగం అభివృద్ధి చెందితే తప్ప, దేశానికి అభివృద్ధి లేదు. ఇక్కడ ఎడ్యుకేషన్ పద్దుక్రింద చాలా తక్కువ అమౌంట్ కేటాయించారు. గత రెండు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో స్కూల్సు, కాలేజీలు పెట్టకూడదని గవర్నమెంటు కొత్తగా ఒకరూలు పెట్టారు. స్కూల్సు ప్రజలే నడుపుకోవాలి తప్ప, ప్రభుత్వం నడపదు అని. ఆ స్కూల్సుకు రికగ్నిషన్ విత్‌అవుట్ ఎయిడ్ యిస్తామని అంటున్నారు. ప్రజలు ఎక్కడనుండి

డబ్బు తీసుకొనివచ్చి స్కూల్సు నడుపుతారని అడుగుతున్నాను. దానివల్ల ఎడ్యుకేషన్ చాలా కుంటుపడుతుందని చెబుతున్నాను. ప్రభుత్వం యీ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. మన రోడ్స్ స్థితి చూస్తే కన్నీరు కారుతుంది. నేను ఢిల్లీనుండి హైదరాబాద్ దాకా రోడ్ మీదనే ప్రయాణం చేశాను. మన రాష్ట్రంలో ఉన్న అధ్వాన్న స్థితి ఏ రాష్ట్రంలో కూడ లేదని చెప్పటానికి విచారిస్తున్నాను. ఇక్కడనుండి బెజవాడ వరకు, బెజవాడ నుండి నెల్లూరు వరకు రోడ్‌మీద కొన్ని వందల యాక్సిడెంట్స్ జరుగుతున్నవి. ఇవి నేషనల్ హైవేస్ అయినప్పటికీ, వాటికొరకు సెంట్రల్ గవర్నమెంటు డబ్బు ఇచ్చినప్పటికీ పనులు సాగటం లేదు. డబ్బు శాంక్షన్ చేస్తున్నారు. టెండర్స్ వస్తున్నవి. ప్రభుత్వం డబ్బు ఇస్తున్నారు. కాని యీ డబ్బు ఎక్కడకు పోతున్నదో తెలియటం లేదు. నేషనల్ హైవేస్ రోడ్స్ పెద్దవి చేయమన్నారు. కాని ఎక్కడా పని జరగటం లేదు. కాని డబ్బు మాత్రం ఖర్చవుతున్నది. మా జిల్లాలో పోయిన సంవత్సరం ఫేమిన్‌వర్క్సుకు, సైక్లోన్ వర్క్సుకు కొన్ని లక్షల రూపాయలు వచ్చినవి ఆ డబ్బు అంతా ఖర్చు కాలేదు. ఒక పార మట్టికూడ చెరువులో వేయకుండానే చెరువులు త్రవ్వామని చెప్పి లక్ష రూపాయలు తీసుకొన్న కేసులు ఉన్నవి కంట్రాక్టర్సు, నాయకులు అనుకొనేవారు, ఇంజనీర్స్ కలిసి భాగం పంచుకొని-పని చేయకుండానే పని చేశామనిచెప్పి, బిల్లులు వ్రాసుకొని డబ్బు తీసుకొంటున్నారు. ప్రభుత్వంవారు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. సర్వీసెస్ విషయంలో షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రయిబ్స్, బాక్‌వర్డు క్లాసెస్‌వారికి చాలా అన్యాయాలు జరిగినవి. రిక్రూట్‌మెంట్ విషయంలో అన్యాయం జరిగింది. అసలు రిక్రూట్‌మెంట్ స్థంభించి పోయింది. మంత్రిగారితో, జిల్లా పరిషత్తు అధ్యక్షునితో, మంత్రులచుట్టూ తిరిగే నాయకుడితో సంబంధించిన బంధువులకో, తమ్ముడికో, అల్లుళ్ళకో మాత్రమే ఉద్యోగం దొరుకుతున్నది. ఫస్టు క్లాస్‌లో పాసైనప్పటికీ—డిస్టింక్షన్‌వచ్చినప్పటికీ—సామాన్యప్రజలకు ఉద్యోగం దొరకటం లేదు. రిక్రూట్‌మెంట్ పూర్తిగా స్థంభించిపోయిందని చెప్పటానికి నేను విచారపడుతున్నాను. ప్రభుత్వం యీ విషయాలగురించి శ్రద్ధగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ టి. సి. సత్యనారాయణరావు (మెట్‌పల్లి):— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు చేసిన బడ్జెట్ ప్రసంగంలో సోషలిజమ్ యొక్క ఆచరణ ఆవగింజంత అయినా మాకు కనబడటం లేదు. మన దేశంలోని ఉత్పత్తి సాధనాలు జాతిపరం కావాలనేది సోషలిజమ్‌యొక్క మూల లక్ష్యం. అటువంటప్పుడు భూసంస్కరణలు గురించి ఇందులో ప్రస్తావన లేకపోవటం చాలా విచారకరం. మన ప్రభుత్వానికి మొదట భూస్వాములే జ్ఞాపకం వస్తారు. భూమి గరిష్ట పరిమితి చట్టం చేశారు. అందులో వారికి చాలా అవకాశం ఇవ్వటం జరిగింది. టీ తోటలు, చెరకు తోటలక్రింద వారుఎంతో భూమి కాజేయటం జరిగింది. ఇపుడు కొద్దోగొప్పో భూమి మిగిలి ఉండవచ్చును. ఇపుడు దానికి నష్టపరిహారం క్రింద 60 లక్షల రూ.లు ఇస్తామని దీనిలో పేర్కొనటం జరిగింది. ఈ ప్రభుత్వానికి పేదప్రజలు జ్ఞాపకం రారు. పేద ప్రజలు తమకు బంజరు భూమి కావాలని.

ఫారెస్ట్‌బంజర్లు కావాలని పోరాడుతున్నారు. వారికి ఆ భూమి ఇస్తున్న పని కనబడటంలేదు. చల్లపల్లి రాజాగారిక్రింద 2 వేల ఎకరాలు లంకభూమి ఉంది. 20 సం.ల నుండి లిటిగేషన్ జరుగుతున్నది. ప్రభుత్వం ఒక రిసీవర్‌ను ఎపాయింట్‌చేసి ఆ భూములలో వచ్చే ధనాన్ని ఉంచి, సివిల్ చేసే అవకాశం కనబడుటలేదు. ఆ భూమి ఆ పేదప్రజానీకానికి పంచే అవకాశం లేదు. మహారాజాలు, జమీందార్లు, భూస్వాములే యీ ప్రభుత్వానికి కనబడతారు. బంజరుభూములు కావాలని పోరాడుతున్నవారిని జైళ్లకు పంపిస్తున్నారు. సత్యాగ్రహంచేసి వేలకొలదిమంది జైళ్లకు వెళ్లటం జరిగింది. పోలీసుకస్టడీలో, జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నవారికి తిండి పెట్టటంలేదు. డబ్బు లేదు అంటున్నారు. సత్యాగ్రహంచేసి జైళ్లకు వెళ్లినవారికి కనీసం అన్నం పెట్టకపోవటం విచారకరము. గోండుప్రజలు కోయప్రజలు ఇద్దరు తిండిలేక జైలులో చనిపోయారు. వారికి ఆరు నెలలు శిక్ష వేశారట. తిండి లేక ఆదిలాబాద్ జైలులో మాడణుగ్ అనే కోయవాడు చనిపోయాడు. చంచల్‌గూడా జైలులో తిండిలేక అంత్రోన్ మింగ్ అనే కోయవాడు చనిపోయాడు. ప్రభుత్వం యొక్క భూసంస్కరణ విధానం యీ విధంగా జరుగుతున్నది.

క్రాష్ ప్రోగ్రామ్‌లో భూమి ఉన్నవారికే భూమి దొరుకుతున్నది. భూమి లేనివారికి దొరకడంలేదు. జమీందారుల స్వాధీనంలో చాలా భూమి ఉంది. అది వారు తమ పాలేర్ల పేరుమీద వ్రాయించుకొంటున్నారు. తిరిగి వారే ఆ భూమిని స్వాధీనం చేసుకొనేదానికి ఆలోచన చేస్తున్నారు. లావనీకమిటీలో సర్‌పంచ్, రెవిన్యూఇన్‌స్పెక్టర్, ఉంటారు. ఎవరైతే లంచం ఇస్తారో, ఎవరికైతే గ్రామంలో పెత్తనం ఉంటుందో, వారు రికమెండ్ చేసినవారికి మాత్రమే భూమి ఇస్తారు. తాలూకా కమిటీలు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. అన్ని పార్టీల ప్రతినిధులతో, ప్రజాసంఘాలయొక్క ప్రతినిధులతో గ్రామకమిటీలు, తాలుకా కమిటీలు జిల్లా కమిటీలు ఉంటే న్యాయం జరుగుతుందేగాని లేకపోతే న్యాయం జరగదు. ఫారెస్ట్‌బంజరుభూమి చాలా లక్షల ఎకరాలు ఉంది. లక్షల ఎకరాల భూమి ఉన్న పనికిరాని చెట్లు లేని అడవులు ఉన్నవి. ఆ భూమిని 20 సం.ల నుండి అక్కడివారు సేద్యంచేస్తున్నా, ఆ భూమి అతని పేరుమీదనే ఉంది. ఆ అడవినుండి ఆ భూమిని వేరు చేసి వెంటనే ప్రభుత్వం ఆ భూమిచేసుకొంటున్న పేదవారికి ఇవ్వాలని కోరుతున్నాను. ఎగ్రికల్చర్ లేబర్‌కు. సన్నకారు రైతులకు భూమి ఇచ్చే పథకం యీ బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా కనబడటంలేదు. వెనుకబడిన ప్రాంతాలకు, వెనుకబడిన ప్రజలకు యీ బడ్జెట్‌వల్ల ఎక్కువ లాభం కనబడటంలేదు. పోచంపాడు ప్రాజెక్టు ఉన్నది. దానిక్రింద 6 కోట్లు కేటాయించారు. ఎక్కువలో ఎక్కువ 10 కోట్లు కేటాయిస్తూ ఉండవచ్చు. కాని యిది సరిపోదు. తెలంగాణ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని మీకు తెలుసు. మేజరు ప్రాజెక్ట్‌కి కుదించి, 18 లక్షలు సేద్యం అయ్యే ప్రాజెక్టు కుదించి 5 లక్షలు కరీంనగర్ జిల్లాకు ఉపయోగపడే మీడియమ్ సైజ్ ప్రాజెక్టు చేశారు. దానికి పెద్ద ఆందోళన జరుగుతున్నది.

తెలంగాణ ఫండ్ యున్నది. డబ్బు ఉన్నది, సర్ప్లసెస్ ఉన్నాయని చెపుతున్నారు, అటువంటి డబ్బు కేటాయించి తెలంగాణకు 6 జిల్లాలకు ఉపయోగపడే విధంగా చేసే అవకాశాలు ఉన్నాయి. అది చేయడం లేదు. వెనుకబడిన రాయలసీమ ఉన్నది. అక్కడ పులివెందల ప్రాజెక్టు గురించి రామకృష్ణారెడ్డిగారు వారి భార్య సత్యాగ్రహం చేశారు. పులివెందల కాలవ క్రింద అడ్వాన్స్ బెటర్ మెంట్ లెవి సమస్యమీద సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహం చేస్తే పోలీసు విధానం బీద ప్రజల మీద ఏ విధంగా అత్యాచారం చేస్తున్నదో అర్థం చేసుకోవాలి. డి. ఎస్. పి. నాయకత్వాన అక్కడ సత్యాగ్రహం చేసే 40 మంది ప్రజలను దిగంబరులను చేసి ఊరేగింపు చేశారు. రామరాజ్యంలో, కాంగ్రెస్ రాజ్యంలో సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటి అనే రాజ్యంలో ఈ విధంగా అన్యాయాలు జరుగుతున్నాయి. దానిలో కాంగ్రెస్ వారు ఉన్నారు. కమ్యూనిస్టులు ఉన్నారు. అన్ని రకాల మనుష్యులు ఉన్నారు. వెనక ఎప్పుడో గాంధివిగ్రహం చుట్టూ నగ్నంగా ఊరేగింపు చేశారు. అప్పుడు ఏదో అయింది గాని యిప్పుడు బ్రహ్మానంద రెడ్డిగారి రాజ్యంలో ఈ విధంగా జరుగుతున్నది అంటే చాల అనాగరికత, బార్బరస్ పద్ధతి అని చెప్పవలసి వస్తుంది. అది ఏ సివిలైజ్డ్ ప్రభుత్వం చేయని విషయము అని మనవిచేయవలసి వస్తుంది. శ్రీకాకుళం జిల్లాలో నాగావళి ప్రాజెక్టు క్రింద వాకాడ ఛానెల్ యున్నది. దాని క్రింద కూడ బెటర్ మెంట్ లెవి చేస్తున్నారు. ఈ బెటర్ మెంట్ లెవి అక్కడ ప్రజలకు ఉపయోగపడేది లేదు. వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేబదులు అడ్వాన్స్డ్ బెటర్ మెంట్ లెవి, బెటర్ మెంట్ లెవి అని వేస్తూ ప్రజల మీద బర్డెన్ వేయడం జరుగుతున్నది. బ్యాంకులను జాతీయం చేశాము అంటున్నారు. 14 బ్యాంకులను జాతీయం చేశారు. ఇది వరకు దేశం మొత్తం మీద 75 కోటీశ్వరులు లాభపడ్డారు. ఇప్పుడు టెలిఫోన్ల మీద మాట్లాడేవారు, కలిగిన వారు 5 6, రోజులలో తెచ్చుకుంటున్నారు. 40 వేలు. 30 వేలు ఈ విధంగా దొరుకుతున్నాయి. బీద ప్రజలు, మా సన్నకారు రైతులు స్వల్పకాలిక ఋణాలు, మధ్యకాలిక ఋణాలు, దీర్ఘకాలిక ఋణాలు ఏవి కావాలన్నా అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. వారి టైటిల్ డీడ్స్ బ్యాంకులలో పెట్టవలసిన అవసరం యున్నది. వాటిని 15 రోజులలో డిస్పోజ్ చేసే పద్ధతి పెట్టి బీద ప్రజలకు అందుబాటులో ఈ బ్యాంకు నేషనైజేషన్ ఫలితాన్ని అనుభవించేందుకు ప్రభుత్వం, ఆర్థికశాఖామాత్యులు ఆలోచిస్తారని, ఆ విధమైన పరపతి సౌకర్యం, వ్యవసాయం కొరకు కలుగచేయాలనిమనవి చేస్తున్నాను.

వచ్చే సంవత్సరానికి ఈ బడ్జెట్ లో ఖర్చుపెట్టే రు. 266 కోట్లలో ఎక్కువ భాగం ఖర్చు ప్రభుత్వోద్యోగుల జీతాలకు పోతుంది. మిగిలిన దానిలో కొంత కంట్రాక్టరులకు, భూస్వాములకు, పెట్టుబడిదారులకు పోతుంది. ఇక మిగిలిన 10 పర్సంటు తెలుగు ప్రజలకు ఉపయోగపడే విధంగా యున్నది. ప్రజలు పన్నులు ఇస్తున్నారు. ఆ పన్నులు తీసుకుపోయి కోటీశ్వరులకు, జమిందారులకు

కంట్రాక్టరులకు బొజ్జలు నింపేవిధంగా ఉన్నదిగాని ప్రజలకు ఉపయోగపడేవిధంగా లేదని మనవిచేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :-అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు బొంబాయి మహాసభలకు వెళ్లి వచ్చిన తరువాత క్రొత్త కాంగ్రెసుతో క్రొత్తబడ్జెటు ప్రవేశపెడతారని ఆశించాముగాని సామాన్య జనానికి ఉపయోగపడేవిధంగా కాకుండా క్రొత్త కాంగ్రెస్‌లో చేరిన తరువాత వీరు చేసిన ఘన కార్యం ఏమంటే-సామాన్య రైతులు, సామాన్య ప్రజలు వాడే వస్తువులలో ముఖ్యమైన పంచదార,బట్టలు, పొగాకు పైన సేల్స్‌టాక్సు వేయబోతున్నట్లు, దానిపైన ఆలోచిస్తున్నట్లు కనబడుతున్నది. సెంట్రల్ ఎక్సైజు డ్యూటి ఉన్న దానిని తొలగించి యిది చేసినట్లయితే వ్యాపారస్తులు లాభపడతారో, నష్టపడతారో తెలియదుగాని వాళ్లు టాక్స్ గవర్నమెంటుకు కట్టేది రూపాయి అయితే రైతు దగ్గర గాని, లేక కొనుగోలుదారు దగ్గర రెండురూపాయలు వసూలు చేసే పద్ధతి కలిగిస్తున్నారు. ఒక విధంగా వాళ్లకు నష్టమే. వాడకం దారులకు నష్టమే. క్రొత్త కాంగ్రెస్ వారు చేస్తున్నటువంటి క్రొత్త ఘనకార్యం, సోషలిజం పేరుతో, శ్రేయోరాజ్యం పేరుతో వారు చేసే సోషలిజం యొక్క మచ్చుతునక యిది అని చెబుతున్నాను. 14 బ్యాంకులు జాతీయం చేశారు. జాతీయం చేసిన తరువాత సుప్రీమ్‌కోర్టు దానిని కొట్టివేయడం జరిగింది. ఫారెన్ బ్యాంకును కూడ నేషనలైజు చేయడానికి ప్రభుత్వం యింకా వెనక ముందు ఆలోచనచేస్తున్నది. బ్యాంక్ నేషనలైజు చేసినతరువాత ఈనాడు ప్రజలకు ఏమి లాభం జరిగింది ? నేషనలైజు చేసినతరువాతప్రతివాళ్లకు అప్పులుయిస్తాము అనిచెప్పినారు. పాన్‌షేలాకు అప్పులిస్తామన్నారు. జూత్ బనానే వాలాకు అప్పులుయిస్తాము. అందరికి అప్పులుయిస్తాం అన్నారు. మళ్లీఈమధ్యనే బంద్ చేశారు. ఇప్పుడు అప్పులు తీసుకొన్నవాళ్లుఎవరు? డబ్బుఉన్నవాళ్లు, కారులు అవసరంలేని వారు కారులకు అప్పుతీసుకొన్నారు. సైకిల్ మోటారు అవసరం లేని వారు సైకిలు మోటారుకు అప్పు తీసుకొన్నారు. రిక్షా అవసరం లేనివారు రిక్షాకి అప్పు తీసుకున్నారు. కాని కుగ్రామంలో ఉండి. దీపం అంటే ఏమటో, గాన్సూనె అంటే ఏమిటో తెలియకుండా అడవులలో నానా యిబ్బందులు పడుతున్నవారికి యింతవరకు ఒక్క నయాపైసకూడ దొరకడంలేదని మనవి చేస్తున్నాను, రైతు బ్యాంకుదగ్గరకు వెళ్లిఅప్పు యివ్వమని అడిగితే సెక్యూరిటీ కావాలి అంటున్నారు. పాన్‌షేలా వారికి ఏ సెక్యూరిటి యున్నది. మోటారుసైకిల్‌కొనేవారికి ఏమి సెక్యూరిటి యున్నది? టాక్సీ మోటారుకొనే వారికి ఏమి సెక్యూరిటి యున్నది? ఆ వస్తువులే గదా సెక్యూరిటి. రైతులు ఎలక్ట్రిక్ మోటారు, ఆయిల్ యింజన్స్, పంపుసెట్సు ఇతరత్రా డెవలప్‌మెంటుకొరకు అప్పుకుపోయినట్లు ఉంటే భూములు మీపేర పట్టా వున్నాయా లేదా, భూమి వున్న వారు సెక్యూరిటీ యివ్వాలి. అంటున్నారు. ఒకవేళ వారు హామీ ఇవ్వక పోయినట్లయితే అప్పులు ఇవ్వడానికి వీలులేదు. టి. సి. తెమ్మంటున్నారు. నానా గందరగోళం పెడుతున్నారు. రెండు విషయాలు గమనించవలసి యుంటుంది. ఆంధ్రప్రాంతంలో రికార్డు

ఆఫ్ రైట్‌లో రిజిష్టరు డాక్యుమెంటు రూపాన దానం చేసినప్పటికి, యింకా ఏ యితరం అయినప్పటికి వాళ్లకు అవకాశాలు ఉన్నాయి. తెలంగాణాలో కౌలు దారీ సిస్టం ఉన్నందువల్ల సెక్షను 47 వున్నది కాబట్టి, ఎవరూ కూడ పర్మిషను తీసుకొని రిజిష్టరు చేసుకోవడం దుస్సాధ్యమని భావించి ఈ అడ్మినిస్ట్రేషన్‌లో రిజి స్ట్రేషను చేసుకోకుండా మామూలు సాదా కాగితాల మీద లావాదేవీలు నడుపు కొంటూ, రికార్డు ఆఫ్ రైట్స్‌లో, కంప్లీట్‌గా భూములు వాళ్లవే అయినప్పటికి కూడ లేకుండా పోయింది. ఈమధ్య సెక్షను 47 వి. బి. రాజుగారు రెవిన్యూ మినిస్టరుగా ఉన్నప్పుడు తీసివేశారు. ఇప్పుడు without the permission of the Tahasildar రిజిస్ట్రేషన్ చేసుకోడానికి అవకాశాలు వున్నాయి. కాబట్టి ముందుముందు జరిగే ట్రాన్‌శాక్సను బాగా జరుగుతాయి. కాని అవి లేకపోవ డం వల్ల బ్యాంకుదగ్గరకు వెళ్ళేటప్పటికి పట్టా కాగితాలు తీసుకురమ్మంటున్నారు. వెనుకనుంచి వచ్చినటువంటి కాగితాలు అవి. వీళ్లందరికి 11 వ నవంబరులో ఉంటవిగాని రిజిష్టరు డాక్యుమెంటు ఏది అని అడుగుతున్నారు. లేకపోతే మీరు లోను పెట్టదలచుకుంటే దానికి మీరు భూములు రిజిస్ట్రేషన్ చేయండి అని బ్యాంకులో వున్నవారు అంటున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు ఎంత అవుతుంది? 100 రూపాయలకు 10 రూపాయలు ఫీజు అవుతుంది. రెండువేలు మూడువేలు అప్పు తీసుకోవాలంటే కమిషనులు కాక అదనంగా ఖర్చు అయ్యే పరిస్థితి యున్నది. కాబట్టి, యీ పరిస్థితిని ప్రభుత్వం గ్రహించి, నేషనలైజు చేయబడిన బ్యాంకులకు డైరెక్షన్సు యిచ్చి,—సెంట్రలు బ్యాంకు ద్వారా గాని, రిజర్వు బ్యాంకు ద్వారా గాని—దేని ద్వారా అయినప్పటికి—యీ కాగితాలు చూసి, లేకపోతే 11 వ నెంబరు కాలంలో ఎవరిపేరు అయితే వున్నదో వారికి ఇవ్వాలని చెప్పవలసి వున్నది. పోతే, పన్నెండు సంవత్సరాలు దాటితే 16 వ నెంబరు కాలంలో అతనికి టైటిల్ యిచ్చేసినట్లే. ఎందుకంటే—పన్నెండు సంవత్సరాల తరువాత. ఏ దావా వేసినప్పటికి, చెల్లనేరదు కాబట్టి. ఆ విధంగా వున్నచోట కూడా అప్పులుయిచ్చే ఏర్పాటుచేయాలి. ఈబ్యాంకులద్వారా అప్పులు ఇప్పించ దానికి, బ్యాంకులద్వారా అప్పులు యివ్వడానికి—యీ మధ్యనే కొన్ని సొసై టీలు ఏర్పాటు చేస్తామని కొన్ని సొసైటీస్‌ను ఒక్కొక్క బ్యాంకుకు హాండ్‌వర్ చేశారు. అధ్యక్షా, యీ బ్యాంకుకు హాండ్‌వర్ చేసినప్పుడు యీ కోపరేటివ్ సొసైటీసు—సెంట్రలు బ్యాంకు క్రింద ఏ సొసైటీస్ పని చేస్తున్నవో ఆ సొసై టీస్‌ను తీసి, కొన్ని స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు క్రింద, కొన్నింటిని స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక ఆంధ్ర బ్యాంకు, సిండికేట్ బ్యాంకు యీ విధంగా వాటికి అప్పగించడం జరిగింది. వారు సెలక్షను ఎట్లా చేశారో గాని, పరకాల తాలూకాలో సెలెక్ట్ చేసిన సొసైటీస్ అన్ని డిఫాల్టు సొసైటీస్‌నే వారు సెలెక్ట్ చేశారు. ఒక్కొక్క సొసైటీ—ఉదాహరణకు—నార్లాపురం సొసైటీ ఉన్నది. అక్కడ 80, 90 వేలు గాటా. మరొక సొసైటీలో మరి కొన్ని వేలు గాటా. ఇట్లా వారు సెలెక్ట్ చేసిన సొసైటీలన్నీ గాటాలున్న సొసైటీలు. ఇంక, యీ రైతులు యిచ్చిన వాటికి సంబంధించి గాని, ఆ సొసైటీ ఎసెట్సు, లయబిలిటీస్ చూపించే పుస్తకాలున్న ప్రెసిడెంటు ఒక్కడూ లేడు. కాని, బ్యాంకులవాళ్ళు.

తేపకొకసారి—అగ్రికల్చరల్ సొసైటీ ప్రెసిడెంటు అని ఒక వుత్తరం వ్రాస్తే, ఆ వుత్తరం ఎవరికి పోవాలో తెలియని పరిస్థితి వున్నది. మరి వీటిని ఏజేసిస్పై సెలెక్టు చేస్తున్నారో తెలియటంలేదు. ఇంతకు మునుపు, కోఆపరేటివ్ సొసైటీ అంటే 1,250, 1,400 రూపాయల కంటే ఎక్కువ యివ్వడానికి వీలులేదన్నారు. ఇప్పుడు, ఆయిల్ ఇంజన్లు గాని, పంపుసెట్లుగాని దేనికి కావాలన్నా, మూడు నాలుగు వేలు లేకపోతే పని జరగదు. కాబట్టి, వీటికి రూల్సు అండ్ రెగ్యులేషన్స లేకుండా సొసైటీస్‌ను అప్పచెబితే, అక్కడ సెంట్రలు బ్యాంకు వారు గాని, సేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు వారి గాని లోను యివ్వకపోవడం, పల్లెలలో పరిస్థితులు అధ్వాన్నంగా తయారవడం జరుగుతున్నది. అందువలన ఈ సెలక్షను జరిగేటప్పుడు, ఏ బ్యాంకు అయినప్పటికి, అప్పులు వచ్చే విధంగా ఆ రూల్సు అండ్ రెగ్యులేషన్సలో మార్పులు చేసి చెయ్యవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. ఇంతకుముందు, ఇప్పటి మన ఆర్థికమంత్రిగారు కోఆపరేషన్ మినిస్టరుగా వున్నప్పుడు యీ సభలోనే యీ విషయం వచ్చింది. ముందుగా ఆరు తాలూకాలలో కార్డు సిస్టం ప్రవేశపెట్టి అప్పులు యిస్తామని హామీఇచ్చారు. కాని, ఆ హామీని వారు ఉల్లంఘించారు, దానిని ఇంతవరకూ అమలుజరపలేదు. ఎందుకని అమలు జరపలేదని అడిగితే—సేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు తప్ప తక్కిన బ్యాంకులు గవర్నమెంటు బ్యాంకులు కావు కాబట్టి ఇవ్వడానికి వీలు లేదు. అన్నారు. ఇప్పుడు అలాంటి చిక్కులు లేవు కాబట్టి, 14 బ్యాంకులను జాతీయం జరిగింది కాబట్టి—యిప్పటికీ దీనిని అమలు జరుపడానికి ప్రయత్నించక పోవడం మాత్రం చాలా విచారకరం. ఇంక, సబ్సిడీస్ విషయమున్నది. రైతులకు యిచ్చేలోన్స నాలుగైదు విధాలుగా వున్నది. కాని, ఆ లోన్సు సరిగా అందక రైతులు నానా యాతనలు పడుతున్నారు. ఈమధ్యనే సి. బి. గుప్తాగారు పోతూ పోతూ ఒక ఘనకార్యం చేసి పోయారు. పాస్ బుక్ సిస్టం ప్రవేశపెట్టారు. ఇప్పుడు ప్రభుత్వం బ్యాంకులను నేషనలైజు చేసినది. కాబట్టి, వెంటనే పాస్‌బుక్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టి, రైతులు పడుతున్న రుణబాధలనుండి తప్పించి, నాలుగైదు ఏజన్సీస్ క్రింద కాకుండా రద్దు చేసి, రైతుల పరిస్థితిని బాగుపరచవలసినదిగా కోరుతున్నాను. ఈ నాడు ఎరువులు ధరలు పెంచారు. అన్నింటి ధరలూ పెంచారు. రైతులకు కావలసిన అన్నివస్తువుల ధరలూ పెంచారు. రైతులు అమ్మే వస్తువుల విషయంలో మాత్రం ఆహార మండలాలనుపెట్టి, కార్పొరేషన్ అనిపెట్టి, కంట్రోలు ప్రైజెస్ పెట్టి, ఒక వూరు నుండి ఇంకొక వూరికి పోకుండా చేస్తూ రైతులను నానా ఇబ్బందులూ పెడుతున్నారు. రైతులు వుపయోగిస్తున్న ఎలక్ట్రిసిటీ వున్నది—నాకు రాత్రి మూడు గంటలకు చిత్తూరునుండి ఒకటెలిగ్రాం వచ్చింది. కేవలం వారం రోజుల నోటీసు యిచ్చి, మినిమమ్ చార్జెస్ 50 రూపాయలు కట్టాలని అంటున్నారు. ప్రభుత్వంతో ఎంటర్ అయిన ఎగ్రిమెంటు విషయంలో రైతులు బద్ధులై వుండాలనే మాట నిజమే అయినప్పటికి, మంత్రులుగాని, నాయకులు గాని యీ విషయాన్ని గురించి సీరియస్‌గా ఆలోచించాలి. మూడు సంవత్సరాల క్రిందట అగ్రికల్చరు కన్‌సంప్షనుకు సంబంధించి హెచ్. పి. 25 రూపాయలు వుంటే, ఈ

రెండుమూడు సంవత్సరాలలో అది 85 రూపాయలైనది. దానిని యిప్పుడు యాభై రూపాయలు చేస్తున్నారు. దానివలన ఒక్కొక్క రైతు అయిదారు వందల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తుంది. డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో పోస్టుపోన్ చేస్తామన్నారు. ఇవాల టెలిగ్రాం వచ్చింది. కలెక్టరుకు యీ అధికారం ఇచ్చారు, కాని, ఆచరణలో, అక్కడ జరుగుతున్న దేమంటే—వారు రైతుల నుండి కంపల్సరిగా వసూలు చేస్తున్నారు రైతులు నానా యాతనలకు గురి అవుతున్నారు. వెంటనే యీ మినిమమ్ చార్జెస్‌ను 30 రూపాయలకు తగ్గించాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

పోతే, పంచాయితీరాజు వచ్చిన తరువాత, తెలంగాణా డెవలప్‌మెంటు పేరుతో పంచాయతీ ఎలక్షన్సుకు వుపయోగపడే విధంగా. కాంగ్రెసు వారికి వుపయోగపడే విధంగా. పంచారు. వూరికి రెండు వేలు, పదిహేనువందలు చొప్పున పంచారు రూల్సు రెగ్యులేషన్సు లేకుండా, వారి మనుషులు పంచాయితీ బోర్డులో ఒక తీర్మానం పాస్‌చేసే వారికి డబ్బుయివ్వడం, వారు దానిని దుర్వినియోగం చేయడం జరుగుతున్నది. ఈ డబ్బు వారి పార్టీ ప్రయోజనాలకు మాత్రం వినియోగపడుతున్నదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, బంజరు భూముల విషయంలో ఒకటి చెప్పాలి. ఇక్కడ రెవిన్యూ మంత్రిగారు లేరు. దయచేసి ఎవరైనా నోట్ చేసుకొని వారికి అందజేయాలి. నేరడపల్లి, పరకాల తాలూకా, గార్లవీడు, సైపబాదు అక్కడ భూములను సాగుచేసుకొని చేసుకొంటున్న రైతులను బేదఖలు చేసి, అక్కడ వుండే రెడ్డి దొరలకు పట్టాలు యిచ్చారు. బీద రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారు రుజువు చెయ్యమన్నారు. రుజువు చేశాము. నిన్న ఒక మీటింగు జరిగి నట్లుగా మాకు ఒక లెటరు పంపించారు. నాలుగువందల ఎకరాలు పంచాము. మూడువందల ఎకరాలు పంచుతున్నాము. అయిదు వందల ఎకరాల విషయం ఆలోచిస్తున్నామంటున్నారు. యీ ఆలోచన వలన లాభం లేదు. కాబట్టి, ఎవరైనా అప్లికేషను పెట్టుకొంటే, దానిపైన నిర్ణయించేపవర్ తాలూకాకమిటీకి వుండాలి. కేవలం కౌన్సిల్సు వేసి, పవర్సు సబ్-కలెక్టరు చేతిలో పెడితే కమిటీలు వేయడం వలన ప్రయోజనం వుండదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం:— అధ్యక్షా! ఆర్థికశాఖామాత్యులు శ్రీ విజయ భాస్కరరెడ్డిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెట్ డిమాండ్సును నేను వ్యతిరేకిస్తున్నాను. ఇవి చాలా నిరాశజనకంగా వున్నాయి. ఎందుకంటే— ఒకవైపున రైతును దేశానికి వెన్నెముక అంటున్నారు, మరొకవైపున ప్రత్యక్షంగాను పరోక్షంగాను పన్నుల భారంతో రైతును క్రుంగదీస్తున్నారు. దానితోబాటు మొన్న మే నెలలో తుఫాను, నవంబరు ఏడవతేదీన వచ్చిన పెనుతుఫాను వలన కృష్ణా, తూర్పు గోదావరిజిల్లా, పశ్చిమ గోదావరి, ఖమ్మం, గుంటూరు జిల్లాలలో విపరీతమైన నష్టం సంభవించిన విషయం యదార్థం. ఈ నష్టం సుమారు నూరుకోట్లవరకు వుంటుందని ప్రభుత్వమే ప్రకటించింది. ఈ తుఫానులో కనీసం 250, 300 మంది వరకు జనం చనిపోయినట్లు, అయిదు వేల గ్రామాలకు యీ నష్టం సంభవించినట్లు, తొమ్మిది లక్షల మంది దీనికి గురైనట్లు కూడా ప్రభుత్వం

ప్రకటించింది. అయితే దీనికి రిలీఫ్‌గా ఏమి యిచ్చారు? అని అంటే — మా పశ్చిమ గోదావరి జిల్లాలో తాటాకు యిళ్లకు 30 రూపాయిల నుండి 50 రూపాయల వరకు ఇచ్చింది ప్రభుత్వం. అయితే ఆ మొత్తం నిజంగా ముట్టవలసిన వారికి మాత్రం ముట్టలేదని మనవిజేస్తున్నాను. కొన్ని జిల్లాలలో 70 రూపాయిల వరకూ యిచ్చారు. కరణాలు, మునసబులు, రెవిన్యూ యినస్పెక్టర్లు మొదలైన వారికి లంచాల క్రింద యీ మొత్తం సరిపోయిందితప్ప, న్యాయంగా ఇళ్లు కోల్పోయినవారు, ప్రాణాలు కోల్పోయినవారు, రిలీఫ్ పొందవలసినవారు, వారికి మాత్రం అందలేదని మనవిచేస్తున్నాను. ఈ తుఫాను పగలు వచ్చిందిగాని, రాత్రిగనుక వచ్చివుంటే ఇంకా కొన్ని వేలమంది ప్రజానీకం నశించిపోయేవారు, ఈ రోజున ప్రభుత్వం ఎన్నోవేల రూపాయిలు సొసైటీస్ ద్వారాను, బ్యాంకుల ద్వారాను రైతులకు అప్పు యిస్తామని ప్రకటించారు. అట్లానే, ముఖ్యమంత్రిగారు మా ఏరియా వచ్చారు. కె యల్. రావుగారు వచ్చారు: తరువాత కేంద్రప్రభుత్వ బృందం వచ్చింది. జరిగిన నష్టాన్ని చూశారు, ఒక రిపోర్టు కూడా యిచ్చారు. ఆ ప్రాంతంలో విపరీతమైన నష్టం జరిగినట్లుగా అంతా ఒప్పుకున్నారు. పంటలు పూర్తిగా పోయినవి; అరటితోటలు పడిపోయినవి; యీ పరిస్థితులలో ఎకరానికి రెండు వందల రూపాయలు యిస్తామన్నారు; అయితే ఎకరానికి రెండు వందలు రైతుకు ఎట్లా సరిపోతుంది? కొబ్బరితోటలు పోయినవి; అరటితోటలు పోయినవి; నాలుగైదు సంవత్సరాల వరకూ వాటిమీద వారికి ఆదాయమేమీవుండదు. అదే విధంగా మాక్సిమమ్ పదిహేను వందల వరకూ యిస్తామన్నారు అప్పు. గాలివాన వలన దెబ్బ తిన్న రైతాంగానికి యీ రిలీఫ్ ఏమాత్రం కూడా సరిపోదని మనవి జేస్తున్నాను. బ్యాంకులనుంచి అప్పులుఇస్తామని చెబుతున్నారు. లాండ్‌మార్టుగేజి బాంకులు అప్పులు యిస్తున్నాయి. ఏమైనా, వెంటనే రైతులకు రిలీఫ్ దొరకడం లేదని మనవిచేస్తున్నాను. లాండు మార్టుగేజి బాంకులు అప్పులు ఇవ్వడములో చాలా కాలయాపన జరుగుతోంది. వారికి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్సు కావాలి, దరఖాస్తు చేసిన ఏ రెండు సంవత్సరాలలో కాని అప్పు రాదు స్టేటుబ్యాంకు క్రాప్‌లోన్సు యిస్తున్నది. అవి చాలమందికి ముట్టడం లేదు. వారు చాలా యిబ్బందులు పెట్టి యిస్తున్నారు. సహకార బాంకులున్నాయి. పేదవారికి జామీను లేకపోతే అప్పురాదు. డిక్లరేషను కూడా వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక సామాన్య రైతును ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో అర్థం కావడం లేదు. అట్టడుగున పడి, కృంగి కృశించి, రాత్రనక, పగలనక, పాము పుట్ర అనక కష్టించి పనిచేసే రైతుకు మారిటోరియం ప్రకటించి అప్పుల నుంచి రిలీఫ్ యిప్పించవలసిందని మనవిచేస్తున్నాను.

కౌలుదారీ సమస్య ఉన్నది. అసలు కౌలు భూమి ఎక్కడ ఉన్నది? కౌలు చేసేవారిని బేదఖలు చేసి కూలివారిక్రిందనో, జీతగాని క్రిందనో చేసుకున్న విషయం వాస్తవమే కదా. భూ సంస్కరణలన్నారు. ప్రభుత్వంవారు పేపర్లలో సోషలిజం తెస్తామని వేశారు తప్ప యీ నాడు రిజిస్ట్రారు ఆఫీసులలో చూస్తే

కొడుకుల పేర, మనుమల పేర భూములు రిజిష్టరు అయిపోతున్నాయి. ఇంక యీ ప్రభుత్వం ఏమి చేస్తుందని అడుగుతున్నాను. బంజరు భూములు కూడా పేదవారికి అందుబాటు కావడంలేదు నిన్న స్వల్పవ్యవధి ప్రశ్న కూడా వచ్చింది. దానివల్ల తహశీల్దారులు, కరణాలు వారి వారి బంధువులకూ, స్నేహితులకూ వ్రాసి యిస్తున్నట్లుగా వ్యక్తమయింది. బంజరు భూములు పేదవారికివ్వడంలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే యీ సమాజంలో రైతులకూ పేదవారికి ఏమీ న్యాయం జరగదని మనవి చేస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, నేను ప్రధానంగా రెండుమూడు సమస్యలగురించిమాత్రమే ప్రభుత్వంముందు పెట్టడానికి ప్రయత్నంచేస్తాను. కొంత సానుభూతితో ఆలోచించి పరిష్కారంచేస్తారనే ఆశతో చెబుతున్నాను. 1. మనరాష్ట్రంలో ప్రధానమైన వాణిజ్యపంట పొగాకు, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో సుమారు 3 లక్షల 50 ఎకరాలలో వర్జీనియా పొగాకు పండిస్తున్నాము. దీనివల్ల కేంద్రప్రభుత్వానికి ఎక్సయిజు రూపేణ 120 కోట్ల రూపాయలు వస్తున్నదని ప్రభుత్వంవారే చెప్పారు. ఎగుమతులవల్ల దాదాపు 50 కోట్ల రూపాయాల ఫారన్ ఎక్స్ఛేంజిని మనం సంపాదించుకోగలుగుతున్నాము. కాని, 3 లక్షల 75 వేల ఎకరాలమీద ఆధారపడిన రైతాంగం దుస్థితినిగూర్చి ఈవేళ ప్రభుత్వంవారు కన్నీరుకార్చారేతప్ప వారికిచేయబోతున్న సహాయమేమిటో వివరించలేదు. అక్టోబరునుంచి డిసెంబరు వరకూకూడా తుఫానులు, వరదలు, అధికవర్షాలవల్ల ప్రతిరైతుకూడా ఒకసారి కాదు, రెండుసార్లు నాట్లువేయవలసివచ్చింది. ఒకసారి ఎకరానికి సరిపడు నారు 20 రూపాయలకు కొంటే రెండవసారి 100 నుండి 125 రూపాయలవరకూపెట్టి కొనవలసివచ్చింది. ఎరువులు, వెస్టిసైడ్సు వున్నాయి. ఎకరానికి దాదాపు క్యూరింగుతోసహా 900 రూపాయలు ఖర్చుచేశారు. దురదృష్టంసమంటే— ప్రతిసంవత్సరం ఎకరానికి మూడున్నర క్వింటాలు పొగాకు పండేవి ఈసంవత్సరం ఆంధ్రప్రాంతములో ఏఒక్కచోటకూడా ఎకరంలో ఒక్కక్వింటాల్ కంటే ఎక్కువ యీల్డురాలేదు. అది 400–500 రూపాయలమధ్య అమ్ముడుపోతున్నది. రైతు ఒక్కొక్క ఎకరానికి సాలులో దాదాపు 700 రూపాయలు నష్టపోయాడు. రైతులసంగతి అట్లా వుంచితే యిక కౌలుదారులసంగతి మరి అన్యాయంఅయింది. ఒకఎకరంపొగాకువేయాలంటే కౌలు 300 రూపాయలు వుంట్యుంది. రైతు 700 రూపాయలు నష్టపోయాడంటే కౌలుదారు వేయి రూపాయలు నష్టపోయాడన్నమాట. 126 కోట్లరూపాయల ఎక్సయిజు సంపాదిస్తున్న కేంద్రప్రభుత్వం, దాదాపు 50 కోట్ల రూపాయల ఫారిన్ ఎక్స్చేంజి సంపాదిస్తున్న కేంద్రప్రభుత్వం యీపొగాకు రైతాంగాన్నిగురించి ఏమైనా ఆలోచించిందా? కేంద్రప్రభుత్వం ఆలోచించడానికి మనరాష్ట్రప్రభుత్వం ఒకమాటఅయినా వారికిచెప్పిందా? అదేమి కనిపించడంలేదు. బహుశ ఒకటి రెండు సంవత్సరాలలో మనకు చాలా విపరీత పరిస్థితులురావచ్చు. ఎందుకంటె 67లో ఒక్కమిలియనుపౌనులు ఎగుమతిచేస్తున్న పాకిస్తాన్ ఈవేళ

20 మిలియనుల పౌనుల పొగాకు యునైటెడు కింగుడంకు ఎగుమతిచేస్తున్నది. థాయిలాండ్ 1, 2 మిలియనులు ఎగుమతిచేసేది, ఇప్పుడు 12 మిలియనులు ఎగుమతిచేస్తున్నది. అక్కడిప్రభుత్వాలు ప్రోడక్షను యిన్సెంటివ్సు, ఎక్స్‌పోర్టు యిన్సెంటివ్సు యిస్తున్నాయి. ఇక్కడ మనకు అన్నిశూన్యం. ఇక్కడ మన ప్రభుత్వాలు. రూలింగు కాంగ్రెసువారు సోషలిజం అని ఎంతగా చెప్పినా కాకులనుకొట్టి గద్దలకువేసే విధానమేతప్ప పేదవారికి ప్రయోజనంకల్పించే ఏసూత్రంకూడా కనుపించడంలేదు. నిన్న రైల్వేబడ్జటు చూచాము, అదికూడా కాకులనుకొట్టి గద్దలకువేసే విధానంగానేఉన్నది. అలాంటిపనులే యిక్కడ మనవారుకూడా చేస్తున్నారు. గాంధిజయంతి సందర్భంలో మనం గాంధీగారికి సమర్పించిన పుష్పాంజలి కల్లు, సారా దుకాణాలు తెరవడం. ఇదిమనప్రభుత్వం చేసిన మహాఘనకార్యం. మనప్రభుత్వం కోస్తాజిల్లాలలో రైతులు విపరీతంగా నష్టపడ్డారు, ఆర్థికసంక్షోభంవచ్చింది అని అంగీకరిస్తున్నారు. కాని, కనీసం వారికి స్పెషల్ రిమీషనుయిచ్చారా అని అడుగుతున్నాను. ఇండ్లుకాలిపోతే 50 రూపాయల సహాయంచేస్తున్నారు, గాలివానకు పడిపోతే 50 రూపాయల నుండి 100, 150 రూపాయలవరకూ యిచ్చారు. కాని, ఒక ఎకరం సేద్యం చేయడానికి 700–800 రూపాయలు ఖర్చుచేసినతరువాత 20 బస్తాలు ధాన్యం పండవలసినచోట 8 బస్తాలుమాత్రమే పండినప్పుడు సబ్సిడైజు చేస్తున్నారా? క్రాప్ యిన్సూరెన్సు ఉన్నదా? పెస్టిసైడ్స్ ఎరువులు, విత్తనాలు సబ్సిడైజ్ రేట్సుకు యిస్తున్నారా? స్పెషలు రెమిషనుయిచ్చి యీ సంవత్సరానికి శిస్తులు మాఫీచేస్తున్నాము అంటే రైతులుఅంతా సంతోషించేవారు. అదికూడా చేయకుండా, మొసలికన్నీరు కారిస్తే ప్రయోజనము ఏమిటి? అని అడుగుతున్నాను. ఆంధ్ర రైతాంగం వరి పండించే రైతులు మాత్రమే కాదు. పొగాకు పండించే వారు మాత్రమే కాదు. మిర్చి విషయంలో మనకు ఉండే మార్కెట్లు చైనా ఆక్రమిస్తోంది అంటున్నారు. సిలోను ఇండోనేషియా వగైరా దేశాలకు మనం మిర్చి పంపే వారం. వాటికి చైనా ఆక్రమిస్తున్నది. తిమ్మారెడ్డి గారు దీర్ఘంగా ఆలోచిస్తున్నాము అన్నారు. కాడ తీసి మిరపకాయలు ఎగుమతి చేస్తే యు. కె లో పోతుంది, శ్రద్ధగా ఆలోచిస్తున్నాం. అన్నారు తప్ప దానిని గూర్చి ఒక అడుగు ముందుకు వెళ్ళింది ఉందా ఎగుమతులను పెంచడానికి అని ప్రశ్నిస్తున్నాను. ఎకరానికి రు. 1200 లు ఖర్చుచేసి మిర్చి వేసిన రైతులకు రు. 200 లు కూడా రావడం లేదు. పండుము మిరపకాయలు కూడా పండలేదు. అదైనా సిసలైన కారం కాదు తెల్లగా ఎర్రగా ఉన్నది. రు. 200 లు కూడా సంపాదించలేని పరిస్థితిలో పడ్డాము. ఆంధ్ర దేశంలో వ్యవసాయదారులు తరువాత హెచ్చు సంఖ్యలో ఉన్న వారు చేనేత పారిశ్రామికులు. ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేయడానికి ప్రయత్నం చేసినా చేనేత పారిశ్రామికులు 30 లక్షల మంది ఉన్నారనేది గుర్తు పెట్టుకోవాలి. మీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి కాని సర్వనాశనం చేయడానికి కాని ఆంధ్రదేశంలో చేనేత పారిశ్రామికులు సహాయపడతారని

గుర్తుపెట్టుకోవాలి. మీరుఏమిఅనుకుంటున్నారో, ఏమిచేస్తున్నారో తెలియదు కాని ఇన్ని పేజీలు ఇక్కడ అచ్చు వేసారే. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత 30 లక్షల మందికి వృత్తి కల్పించే చేనేత పారిశ్రామికుల గురించి ఒక్క వాక్యమైనా ఆర్థిక మంత్రి గారి ప్రసంగంలో లేకపోవడం అంటే ఏమనుకోవాలి. సానుభూతి ఉంది. కడివెడు కన్నీళ్లు కారుస్తున్నారు. ఒక్క మాట చెప్పలేరా ? ప్రతి నూలు నెంబరు-20 కాని 60 కాని 80 కాని 100 కాని-ప్రతి 10 పౌనుల కట్ట రు 10ల నుంచి రు. 20 ల వరకు ధర పెరిగింది. ప్రత్తి ధర కూడా పెరిగిన మాట యథార్థమే. ప్రత్తి కె. జి. అర్ధ రూపాయి పెరిగింది. అంటే నూలు ధర10 పౌనుల కట్ట రు. 2 లు పెరగాలి. కాని ఒక్క మాసం రోజులలో రు. 10 ల నుంచి రు. 20 ల వరకు పెరిగింది. హైడ్రాస్ అని చీఫ్ కెమికల్-కె. జి. ఏడున్నర రూపాయలు. ఇప్పుడు రు. 35 లు. ఎ. జీ. ఎస్. నెఫ్తాల్ అని ఒక రంగు. కె జి. రు. 45 లు నుంచి ఇప్పుడు రు. 255 లకు పెరిగింది. ఉదాహరణకు కొన్ని మాత్రమే చెబుతున్నాను. అన్ని విషయాలు చెప్పడం లేదు. పేదవారిని నిర్లక్ష్యం చేస్తే ప్రజాస్వామికం బ్రతుకదు, బ్రతుకదు అని మనవి చేస్తున్నాను. ఈ వేళ పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతంలో నక్సలైట్లు దాడులు చేస్తున్నారని అంటున్నారు. ఎందుకు వచ్చింది ? నక్సలైట్లకు ప్రవేశం దొరకడానికి మన ప్రభుత్వం కారణం కాదా అని సరాసరిగా ప్రశ్నిస్తున్నాను. 1917 లో ఒక చట్టం చేశాము. ఆ చట్టం ప్రకారం అక్కడ వున్న భూమి, ఏ భూమి కూడా, ప్రభుత్వం అనుమతిలేకుండా నాన్ ట్రైబల్సుకు ట్రాన్స్‌ఫర్ చేయకూడదని ఉంది-సేలుగా కాని గిఫ్ట్‌గా కాని మరే విధంగా కాని. నోటిఫైడ్ ఏజెన్సీలో వున్న భూములను ఎవరికి కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రాన్స్‌ఫర్ చేయకూడదని అంటే దానికి విపరీతమైన అర్థం మన అధికారులు, ప్రభుత్వం కల్పించి పర్మిషన్లు ఇచ్చి ట్రాన్స్‌ఫర్స్ చేశారు. ఎంత విడూరమో చూడండి. 1917 లో చట్టం ఉన్నదా-అది అమలు జరగడం లేదంటే 1959 లో గవర్నరు చేత రిగ్యులేషన్సు జారీ చేయించారు. జారీ చేయించిన వారు దానికి రూల్సు పెట్టారా ? లేదు. తల మీదకు వచ్చేవరకు, అంటే 1969 వరకు 1959 లో గవర్నరుచేత జారీ చేయించిన రిగ్యులేషన్సుకు రూల్సు లేకుండా పేదవారికి ఇవ్వవలసిన భూములు పెట్టుబడిదారుల స్వాధీనం కావడంతో వారిలో నైరాశ్యం వచ్చిందంటే ఆశ్చర్యం ఏమి ఉంది నికృష్ట జీవితం సాగిస్తున్న ప్రజలందరిని సాధారణంగా కమ్యూనిస్టులు కాని మరొకరు కాని రెచ్చగొట్టడం. వారి స్వప్రయోజనాలకు ఉపయోగించుకోడం సుసాధ్యమైన విషయం. మీరు చేనేత పారిశ్రామికుల పట్ల యింకా నిర్లక్ష్య భావం వహిస్తే వారు ఎక్కడో ఏజెన్సీ ప్రాంతంలో లేరు. ప్రతి జిల్లాలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, అవసరమైతే ప్రజాస్వామ్యాన్ని మంట కలపడానికి చేనేత పారిశ్రామికుల సహాయ పడతారని ఆర్థిక మంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఎంత కాలం నిర్లక్ష్యం చేస్తారు ? చీరాలలో-ఈమధ్యనే వెళ్ళాను-200 మంది మాస్టరు వీవర్లు ఉన్నారు. వారి దుకాణాలలో 50 వేల నుంచి ఒకటిన్నర లక్షలవరకు బట్టలు నిలబడి పోయాయి. వారు చెప్పారు- ఆర్థిక సంక్షోభం వచ్చిందని. రైతులు దిగజారి పోయారు. వారి చేతిలో పైసా లేదు. రైతుల చేతిలో పైసా లేకపోతే అన్ని

వ్యాపారాలలోను మాంద్యం వస్తుంది. చీరాలలో మొత్తం కోటి రూపాయలు నిలువ ఉన్నాయంటే రాష్ట్రం మొత్తం మీద 30 కోట్ల రూపాయిల బట్టలు నిలువ ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. నూలు ధరలు పెరిగాయి. మాస్టరు వీవర్లకు రంగులు ఇస్తున్నారా ? చేనేత సహకార సంఘాలకు రంగులు ఇస్తున్నారా ? మాకు రావలసిన డబ్బే మాకు రావాలంటే అంకెల గారడీ చేస్తున్నారు. ముఖ్య మంత్రిగారు. ఈ గారడీతో సంతృప్తి పరచడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప వాస్తవాన్ని నిరాకరిస్తున్నారని చెబుతున్నాను. మనంమామూలుగా వాస్తవాన్ని అంగీకరించాలి. అసాధ్యమైతే అసాధ్యమని చెప్పాలి. మార్చి ఆఖరుకు చేనేత కార్మికులకు ఇవ్వవలసిన రిబేటు వారి అంచనాల ప్రకారమే 102—104 లక్షలు ఉంది. బడ్జెటులో ప్రొవైడ్ చేసినది 30 లక్షలు. ఈ 30 లక్షలు ఇస్తే సేవింగ్సులో 8 లక్షలు వస్తే మేము ఇవ్వవలసింది 16 లక్షలే కదా అంటున్నారు, ఎందుకు ఈ గారడీ ? ఇవ్వవలసింది ఎందుకు అంగీకరించరు ? 30 లక్షలు ట్రాన్సు ఫర్ చేస్తారట. ఇప్పుడు మనం ఫిబ్రవరి ఆఖరు వారంలో ఉన్నాము. సేవింగ్సు వస్తుందట 8 లక్షలు. అవి కూడా ఇస్తారట. తరువాత 46 లక్షలు నిలువ ఉంటుందట. వచ్చే సంవత్సరం 30 లక్షలు ఇస్తారట. వచ్చే సంవత్సరం మరల గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి తెచ్చుకోడం లేదా ? నీవు ఇస్తున్నావా? నీదే ఐతే కానీ కూడా ఇచ్చే వాడివి కాదే ? ఎవరో ఇచ్చే దానిని పాసాన్ చేయడానికి ఆ కనీసమైన ధర్మాన్ని న్యాయాన్ని ఐనా అనుసరించలేకపోతున్నాం అనే బాధ వ్యక్తం చేస్తున్నాను. బట్టలు నిలువ ఉండిపోతే నిరుద్యోగం పెరిగి పోతే చేనేత పారిశ్రామికులు ఆకలి మంటలకు గురి ఐతే ప్రజా స్వామికానికి ఏమి కాబోతున్నదో గుర్తుంచుకోండి అని మనవిచేస్తున్నాను. బట్టలను ప్రొక్యూర్ చేయించడమే కాకుండా వారికి పని చూపించడానికి సహకార సంఘాలకు మాస్టరు వీవర్లకు పెడూల్డు బాంకులనుంచి కాని ప్రభుత్వం నుంచి కాని రుణాలు ఇప్పించండి మేము పని చేస్తాము. మాకు జీతాలు, డి. ఏలు, బోనసులు అక్కర లేదు. మాకు భవనాలు అక్కరలేదు. పెళ్లాం బిడ్డలము అందరం; యావన్మంది, కలిసి రోజూ 16 గంటలు పనిచేస్తాం. అవసరమైన నూలు తక్కువ ధరలకు ఇప్పించండి, మాకు పెట్టుబడి సమకూర్చండి అంటున్నాము. మాకు భిక్ష అక్కరలేదు. రాష్ట్రంలో రాబోయే పరిస్థితులను గూర్చి దీర్ఘంగా ఆలోచించండి ఈవేళ తెలంగాణా ఉంది. అది విచిత్రమైన సమస్య. తెలంగాణా అంటే ఉద్యో గాలు, మిగులు నిధులు అని భావిస్తుంటే భ్రమ అని మనవిచేస్తున్నాను. అది ఒక రాజకీయ సమస్య. రాజకీయ సమస్య. రాజకీయ పరిష్కారం కనుక్కోకుండా అది పరిష్కారం అవుతుంది అనుకోడం భ్రమ. మిగులు నిధులు, ఉద్యోగాలు అంటే లాభం లేదు. ఒకే ఒక పరిష్కార మార్గం మనం అందరం కలిసి ఉండగా కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ స్పష్టంగా చెప్పింది. మీరు వదులుకుని తెలంగాణా వారికి అధిపత్యం ఇవ్వండి. అప్పుడే రాష్ట్ర విచ్ఛిత్తి కాకుండా రాష్ట్ర సమైక్యత కావడానికి అవకాశం ఉంటుంది అన్నాము. ఉద్యోగాల విషయంలో మిగులు నిధులు విషయంలో ఆంధ్రను మార్టిగేజ్ చేస్తున్నారని దానికి మేము అంగీకరించ మని చెబుతున్నాను. రాష్ట్ర సమైక్యత కావాలంటే వారి మనస్సులో బాధ

సరాసరి తీర్చాలి కాని ఆంధ్ర ఉద్యోగులకు కల్పించి ఆంధ్ర ప్రాంతానికి నష్టం కలిగించి ఏదో చేస్తామంటే ఆంధ్ర ప్రాంతం సహించదని మనవి చేస్తున్నాను. మీరు అనుకోవచ్చు. శాసనసభలో నా వెనుక 173 మంది ఉన్నారని, అధ్యక్షా. ఇవ్వాళ కాన్‌స్టిట్యూషన్‌లో రికాల్ చేసే అవకాశం లేదు కాని, రికాల్ చేసే అవకాశమే ఉంటే బహుశ ఈ శాసనసభ యివ్వాళ ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా ప్రతిబింబిస్తున్నది కాదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్రజాస్వామికంగా సుస్థిరమైన ప్రజాభిప్రాయాన్ని చూరకొన్నవారు కాకుండా ధనవంతులు వస్తున్నారు. భూస్వాములు వస్తున్నారు. కోటీశ్వరులు వస్తున్నారు. వారికి మాత్రమే అధిక ప్రాధాన్యత కనిపిస్తున్నది. శాసనసభలో కనిపిస్తున్నది. పార్లమెంటులో కనిపిస్తున్నది తప్ప వాస్తవంగా ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా ఉండే ప్రజాప్రతినిధులు చాలా తక్కువగా ఉన్నారు. అందువల్లనే ఒక్కొక్కప్పుడు అనుమానం వేస్తుంది. కేవలం ప్రజాస్వామిక విధానం ద్వారా నిజంగా ప్రజాభిప్రాయం ప్రతిబింబించే శాసనసభలు పార్లమెంటు ప్రజల సమస్యలను పరిష్కారమార్గం చూపగలవా, యివ్వాళ వెర్రికేకలు వేసి సోషలిజం అని వేసుకోవడం తప్ప ఎక్కడ సోషలిజం వస్తుంది అని అడుగుతున్నాను. పేదవారికి వారు చేస్తున్నది ఏమిటి అని అడుగుతున్నాను. భూముల విషయం తీసుకోండి. భూమిటి సీలింగ్సు పెట్టారు. దానికి యింప్లిమెంటేషన్ మెషీనరీ ఉందా అని అడుగుతున్నాను. ఫ్యామిలీ హోల్డింగ్ కంటె ఎక్కువ ఉన్న భూమిని తీసుకొని పంచే మెషినరీ ఉందా ? మామూలుగా 200 ఎకరాలు, 300 ఎకరాలు మెట్ట ఉండే ప్రాంతం నాగార్జునసాగర్ క్రింద, పోచంపాడు ప్రాజెక్టు క్రింద వంశధార క్రింద, సిద్ధేశ్వరం క్రింద మాగాణి అయిపోతే వాటిని తగ్గించి ఫ్యామిలీ హోల్డింగ్స్ ప్రకారం భూములను స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం ముందు పథకం ఉందా అని అడుగుతున్నాను. ఎక్కడ చేయగలదు ఈ ప్రభుత్వం ? ఇది జమీందారుల ప్రభుత్వం. భూస్వాముల ప్రభుత్వం. అంతే తప్ప పేద రైతాంగానికి సంబంధించినటువంటిది కాదు, పేద ప్రజలకు సంబంధించినటువంటిది కాదు. మాటలు చెప్పడం తప్ప చర్యలు మాత్రం విరుద్ధముగా ఉంటాయి. ఎందుకంటే మనం చెప్పే సోషలిజం, ఏ రూపంలో సోషలిజంను అమలుపరుస్తున్నారని అడుగుతున్నాను. ఇవ్వాళ సిల్కు చేనేత పరిశ్రమ చాలా బ్రహ్మాండమైన పరిశ్రమ తరతరాలుగా ఈ దేశంలో ఉంది. ఈనాడు దాదాపు విదేశాలకు మన రాష్ట్రం నుండి సిల్కు 12 కోట్ల రూపాయల నుంచి 40 కోట్ల రూపాయల వరకు ఎగుమతి చేస్తున్నాం. ఇవ్వాల ధర్మవరం సిల్కు చేనేతపరిశ్రమ. ఉప్పాడ సిల్కు చేనేత పరిశ్రమ, పెద్దాపురం సిల్కు చేనేత పరిశ్రమలలో వారందరూ నిరుద్యోగులుగా వున్నారు. ఎందుకు ఉన్నారు? ఇండిజీనస్ సిల్కు లేదు. ఇండీజినస్ సిల్కు లేనందువల్ల, ఇంపోర్టును బాన్ చేసినందువల్ల. ఒక కె.జి. 140 రూపాయలు అమ్మేది 250 రూపాయలు అమ్ముతున్నది. అప్పటికి కూడా సిల్కు దొరకటంలేదు. అందువల్ల బంగారం లాంటి హస్తకళ ఎంతోకాలం నుంచి వస్తున్న సాంప్రదాయకమైన కళ ఈ ప్రభుత్వం అవలంబించే విధానంవల్ల సర్వనాశనం అయిపోతున్నది. ఇది చిన్నపరిశ్రమ కాదు. 40 కోట్ల రూపాయలు ఫారిన్ ఎక్స్చేంజి సంపాదించే సిల్కు పరిశ్రమ.

పోయిన బడ్జెటు సమావేశంలో చెప్పారు. సూరత్ నుండి 50 లక్షల రూపాయల జరీ ఈ రాష్ట్రం దిగుమతి చేసుకుంటున్నారని చెప్పారు. ఎందుకంటే నూరో నంబరు చీరలకు, 80 నంబరు జరీ చీరలకు చేనేత పరిశ్రమలో గోల్డ్ జరీ ఉపయోగిస్తారు. లేసులను ఉపయోగిస్తారు. యితర విధాలుగా ఉపయోగిస్తారు. ఇలాంటి 50 లక్షల రూపాయల జరీ సూరత్ నుంచి తెచ్చుకోకుండా యిక్కడ జరీ మాన్యుఫాక్చరింగు యిండస్ట్రీ పెట్టాలని పోయిన బడ్జెటులో చెప్పి ప్రభుత్వానికి డబ్బులేదని మా ఖర్చులతో మేమే సూరత్ వెళ్ళి స్టడీ చేస్తాము. రిపోర్టు యిస్తామని చెప్పాము. స్టడీ చేసి నేను సెప్టెంబరులో కమిటీకి కన్వీనరు అనండి లేక చైర్మను అనండి ఒక రిపోర్టు సబ్మిటు చేశాను. అది బుట్టదాఖలా అయినదా ? ఉందా ? బ్రతికి వుందా లేక ఆ రిపోర్టు చచ్చిపోయిందా అని అడుగుతున్నాను. ఎందుకు గాలికబుర్లు చెబుతారు ? ఊకదంపుడు ప్రసంగాలవల్ల ప్రయోజనం ఏమిటి ? మరొక విషయం చెప్పాలి. హైడ్రాస్ ధర పెరుగుతున్నది. అది చేనేత పరిశ్రమకు చాలా అవసరం. హైడ్రాస్ ఫాక్టరీ పెడతామని విజయవాడలో చేనేత మగ్గాలకు సంబంధించిన పరిశ్రమల మంత్రి బ్రహ్మాండమైన స్టేటుమెంటు యిచ్చారు. ఆరు మాసములయినది. ఎక్కడ వుంది అని అడుగుతున్నాను. దాని తాత్పర్యం ఎమిటి ? ఏమి చేశారు ? దాని తర్వాత పర్టిక్యులర్సు అన్నీ తెప్పించాం. లైసెన్సు అంతా పూర్తి అయిపోయింది దీనికి కావలసిన 88 లక్షల రూపాయలు క్యాపిటల్ ఏవిధంగా సేకరించబోతున్నారు ? ఈ వాటికి కూడా జరీ యిండస్ట్రీ గురించి గతసంవత్సరం చెప్పిన విషయం, తర్వాత మంత్రులు చేసిన ప్రకటనలు, హైడ్రాస్ ఫాక్టరీ గురించి ఒక మాట కూడా చెప్పలేదంటే, చేనేత పరిశ్రమల కష్టపడే వారి గురించి ఒక వర్డు చెప్పడానికి ప్రభుత్వానికి సాధ్యం కాకపోయిందంటే ఎంత నిర్లక్ష్యభావం ఎంత హేయభావంతో చేనేత పరిశ్రమ యడల వ్యవహరిస్తున్నదో అర్ధంచేసుకోవచ్చు. ఈ విధంగా రైతులను గాని చేనేత పారిశ్రామికులను గాని నిర్లక్ష్యం చేయడం వారి కోరికలను దూరముగా నెట్టడంవల్ల ప్రజాస్వామికానికి ప్రమాదం ఉంటుందని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్ష మహాశయా. ఈబడ్జెటు మనకు నాలుగవ బడ్జెటు సమావేశం. మూడు సంవత్సరాలు పూర్తి అయినాయి. ఈమూడు సంవత్సరాలలో కూడా పరిపాలనా విధానం ఏ వర్గానికి ఉపయోగపటుతూ ఉంది అనే అంశంలో ఎటువంటి అనుమానమూ లేకుండా ఈ పరిపాలనా విధానం కలిగినటువంటి వర్గాలకు ఉపయోగపడుతున్నది. పెద్ద భూస్వాములకు, కోటీశ్వరులకు, పెట్టుబడిదారులకు ఉపయోగపడుచున్నటువంటి పరిపాలనావిధానం కనుకనే ఈనాడు దేశంలో, ఈ రాష్ట్రంలో అరాచక పరిస్థితులు వచ్చాయి. అరాచక పరిస్థితులను పరిష్కరించడానికి ప్రజాస్వామికంలో ప్రభుత్వం సామాన్యమైనటువంటి ప్రజల యోగక్షేమాలను కాపాడడానికి పూనుకొంటే పరిస్థితులు బాగా వుండేది. ఇప్పుడు ఈ పరిపాలనా విధానం మారాలనేటట్లయితే సామాన్యమైన ప్రజలు ఈ ప్రభుత్వాన్ని దారిలో పెట్టగలరా లేక విప్లవ మార్గం ద్వారానే ప్రభుత్వాన్ని దారిలో పెట్టగలరా అనే ప్రశ్న వచ్చినప్పుడు ప్రజల ముందు విప్లవమార్గం

తప్ప మరొక మార్గం ప్రభుత్వాన్ని ఆర్డరులో పెట్టేటట్లులేదు. విప్లవం అనేటట్లయితే పోలీసు బలగంపైన ఆధారపడిన ప్రభుత్వం ప్రజల ప్రాణాలను అపహరించడానికి ప్రజలను అణగద్రొక్కి దౌర్జన్య పద్ధతులతో ప్రజలను అణచి ఆధిపత్యం నిలబెట్టుకొంటారు. విప్లవవిధానం అదికాదు. ఎప్పుడైతేనమ్మి ప్రజాస్వామికం విధానంలో అధికారంలోకి ప్రజల ప్రతినిధులను పంపినప్పుడు ఆధిపత్యాన్ని తీసుకునేటటువంటి పాలకవర్గం ప్రజలకు తిండి, ప్రజలకు బట్ట, ప్రజలకు జీవనోపాధి కలుగజేయని పరిస్థితిలో ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసినప్పుడు దానిని తొలగించే మార్గం ఏది అవలంబించినప్పటికి తప్పు కానేకాదు, చరిత్రలో ఈ మార్గాలున్నాయి. అటువంటి వాటికి దారి తీస్తుంది. అటువంటి పరిస్థితిని సాహసించవలసిన పరిస్థితి ఉంది. దురదృష్టవశాత్తు ఈనాడు సామాన్య ప్రజలను అడక తెరలో పెట్టే పరిపాలనా విధానంలో ఒకవంక పెట్టుబడిదారులకు, కోటీశ్వరులకు భూస్వాములకు ఉపయోగపడుతూ రెండవవంక సామాన్యప్రజలకు తిండిలేకుండా చేసి అరాచక పరిస్థితిని సృష్టించింది. తెలంగాణా ఉద్యమం బయలుదేరినది అంటే దాని స్వరూపం ఏమిటి, బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నాను. దీని బాధ్యత అంతా పాలించేవారిదే. ముందు నుయ్యి వెనుక గొయ్యి అనేటట్లు పరిపాలనా విధానం ఉన్నందువల్ల సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా అధికారాన్ని అంటిపెట్టుకొని ఫాసిస్టు విధానంవల్లనే తెలంగాణా ఉద్యమం బయలుదేరినది. ఒకమనిషిని ఒకమనిషి ద్వేషించడమే పేట్రియాటిజంగా చలామణి అయ్యే పరిస్థితులు దాపురించినవి. భారతదేశం క్లిష్ట పరిస్థితిలో ఇమిడిపోవడమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫాసిస్టు విధానం వుంటున్నది. మనిషిని మనిషి ద్వేషించడమే పేట్రియాటిజం క్రింద చలామణి అవుతున్నది. దీనిని ప్రజలు సహించి ఊరుకోరు. ప్రతిపక్షాలు సహించి ఊరుకుంటే ప్రజలకు ద్రోహం చేసినవారు అవుతారు. నిరంకుశ పోలీసు రాజ్యం సాగుతున్నప్పుడు ప్రజలకు ఇంకొక మార్గంలేదు. పోలీసులకు నిరంకుశాధికారాలు యిచ్చి నక్సలైట్లను ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఏ నక్సలైట్లను ఎదుర్కొంటున్నారు. తిండి లేకుండా వున్న ట్రయిబల్సును, షెడ్యూల్డు కులాలను వెనుకబడిన అనేక ప్రజలను మోసగించే విధానం అన్నమాట. తమ హక్కులను అడిగే ప్రజలను అణగద్రొక్కే విధానం అన్నమాట. శాసనాలు. పోలీసుబలగము, కోర్టులు ఏమనిషి అయినప్పటికి మర్డరుచేసినట్లయితే. దోపిడిచేసినట్లయితే ఆమనిషిని శిక్షించే విధానములో లేదాఅని ఈప్రభుత్వాన్ని అడుగుచున్నాను. దీని విధానములో ఆ పద్ధతులు లేవు. ఈవిధానములో ప్రజలు వారిహక్కులుగురించి అడుగకూడదు. నాక్సలైట్స్‌ని ఎదుర్కొనడానికి ఈనాడు పోలీసులను పంపిస్తున్నాము అంటున్నారు. నానియోజకవర్గములో అమాయకుడగు మత్స్యపారిశ్రామికుని పట్టుకొని చంపివేశారు. ఒకపోలీసు ఇనస్పెక్టర్ చంపివేశాడు. అంటే అటువంటి అధికారాన్ని పోలీసులకు ప్రభుత్వము యిచ్చినదన్నమాట. ఈవిధంగా చంపడముద్వారా భూమికలవారిని కాపాడుతున్నామనే విధానములోవుంది. ఏస్వరూపములో చూసినప్పటికి ఇక్కడసరియైన వాతావరణము లేదని మనవిచేస్తున్నాను. ఇక్కడమంత్రులతో చాలసమస్యలు చర్చిస్తాము. అధికారులతో చర్చిస్తాముతమరుకూడ చాల సమస్యలు చర్చిస్తూవుంటారు,

సామాన్యపౌరునికి అన్యాయము జరగకుండా న్యాయసమ్మతమైనమార్గములో చేయడానికి ఎవరుపూనుకుంటున్నారు? ఏసమస్యను ఏ మంత్రి పరిష్కరించారని అడుగుతున్నాను. ఈమంత్రులుకూడ ఈనాడు బంధీకృతులై పోయివున్నారు. బ్యూరోక్రసీ చేతులలో బంధీకృతులై పోయి సాహసములేకుండా, దానినుంచి బయటపడి ప్రజలకు సేవచేసే పరిస్థితి లేకుండావున్నారు. సామాన్యప్రజలు చేనేతకార్మికులు, వ్యవసాయకార్మికులు, చిన్నరైతులు, చిన్నతరగతిఉద్యోగులు ఏవర్గముయొక్క సమస్యలు పరిష్కారముకాకుండావున్నవి అంటే పాలకవర్గము బ్యూరోక్రసీ చేతులలో, కలిగినవారిచేతులలో, మోసపు రాజకీయనాయకత్వము చేతులలో ఇమిడి ఉందన్నమాట. ఇవతల తెలంగాణాఉద్యమము లేవనెత్తారు ఇది చాలా విపరీతమైనపరిస్థితి. దీనిని పరిష్కరించడానికి ఒక్క విప్లవమార్గముతప్ప యింకొంటి ఏమీలేదు. రక్తపాతము కాదని మనవిచేస్తున్నాను. ప్రజలు తిరుగుబాటుచేసే పరిస్థితులు ఉన్నవని అనుకొంటేనే ప్రభుత్వము లొంగివస్తుంది. ఆర్థికవిధానము ఎంత లోపభూయిష్టముగా వున్నదో చెబుతాను. కలెక్టరు వున్నారు, డిప్యూటీ కలెక్టరు వున్నారు. తహశీల్దారు వున్నారు, సైక్లోనువల్ల బాధపడిన కాకినాడ ప్రజలకు నాలుగుగింజలు ఇప్పించలేక పోయారు. మంత్రులు వచ్చారు, చీఫ్ సెక్రటరీ వచ్చారు, సెక్రటరీలు వచ్చారు. సైక్లోనువస్తే చీఫ్ సెక్రటరీ వున్నప్రాంతము బాగుపడాలి కాని అన్నమో రామచంద్రా అని అలమటించే పేదవారిసంగతి ఎవరికికావాలి? పేదవారికి నాలుగుగింజలుకూడ యివ్వలేదు. కలెక్టరు ఆర్డరు వేస్తారు. దానిని డి.ఆర్.ఓ. లెక్కచేయరు. డి.ఆర్.ఓ. ఆర్డరు వేస్తే ఆర్. డి. ఓ. లెక్కచేయరు. ఆర్. డి. ఓ. ఆర్డరువేస్తే తహశీల్దారు లెక్కచేయరు. ఈపరిస్థితులుచూసి పాలకవర్గమనుష్యులు సిగ్గుపడాలి. ఈ పరిస్థితులుచూసి పాలకర్గమనుష్యులు సిగ్గుపడకపోతే చరిత్ర గట్టి గుణపాఠము నేర్పుతుంది అని హెచ్చరిస్తున్నాను. రివ్యూ ఆఫ్ ఎకానమిక్ ట్రెండ్సు ఇన్ ఆంధ్రప్రదేశ్ 1969 అని యిచ్చిన రిపోర్టునుంచి విన్నవిస్తాను. చాలజాగ్రత్తగా వుంటారు. వారితప్పిదాలు బయటకు తెలియనివ్వరు. అగ్రికల్చర్ లో ఇండస్ట్రియల్ ప్రొడక్షనులో, లేబరు సిచ్యుయేషనలో, ఎంప్లాయిమెంటు సిచ్యుయేషనులో పెన్ సిచ్యువేషనులో ప్రభుత్వము ఏమినిర్వచించిందో చెప్పదలచుకున్నాను. దివాలాకోరు విధానాన్ని తీసుకువచ్చి పెట్టినట్లు తెలియచేస్తున్నది. అటువంటి పరిస్థితులలో What right have they got to sit in power? It is time for them to get out of this position. Whether they care or not, I do not know. But the people have got to show them a very clear-cut lesson. I am now reading from 'A Review of Economic Trends in Andra Pradesh during 1969'. This is what it says :

"The economy of coastal districts, which was already adversely affected by the earlier two cyclones, has been further seriously affected by the above-mentioned cyclone. Consequently, the overall production of foodgrains in the State in 1969-70 is likely to fall sharply."

What are the remedial measures you have taken? You have taken none at all. You have encouraged corrupt officials and you have cheated the public. That is the position. Regarding Industrial production, this is what it says:

"The average monthly production during 1969 of cotton yarn, rayon yarn, sugar, cement, paper, asbestos cement products, oxygen, D/acytelene and machine tools was higher than that in 1969, while the production of cotton fabrics, jute products, rayon fabrics, coal, cigarettes, sewing machines and detonators had declined."

So, they declined. So, the major thing is decline. Let us also see the labour situation. I will quote again;

"The Labour situation in the State during 1969 was somewhat unasatisfactory compared to that in 1968."

It is self-explanatory. It has not at all improved. As such' the labour situation is as bad as before. If you can give me time, I can as well dilate on this. I have not got time. So, I will now go to Employment Situation :

"There was slight decrease in the number of placements in the employment situation by the employment exchanges during 1969. over that which prevailed in 1968. The average number of placements per month in 1969 decreased to 1,626 against 1,829 in 1968."

These are the Government figures. Again, Sir, this is regarding Price Situation:

"The general index of wholesale prices in Hyderabad City in November 1969 was 1.6 percent higher than that in November, 1968."

That is the situation. That is the report. However much they try to whitewash the thing, the whole thing is bankrupt. Therefore, what right all these men have got to be in power ? That is the question which They have got to answer.

శ్రీ కె. మునిస్వామి :—అధ్యక్షా, అసెంబ్లీ ప్రారంభించినప్పటినుంచి నాకువున్న సమస్య ఒక్కటే. పటాస్కర్ అవార్డుప్రకారము మద్రాసుస్టేటు నుంచి సత్యవీడు తాలూకాకువచ్చిన టీచర్సు 8, 10 సంవత్సరాలైనా వారికి వున్న సమస్యలను సాల్వ్‌చేసుకొని సరియైన జీతాలు తీసుకొనే స్థితిలో లేకుండా వున్నారు. ప్రతిబడ్జెటు సెషనులోను చెబుతున్నాను. ఎడ్యుకేషను మినిస్టరుగారికి ఇదిచెప్పినప్పుడు ఆర్థికమంత్రిగారిమీదకు నెట్టివేశారు. అని రు. 5 లు తేడా వచ్చింది. అందరూ ఒప్పుకొన్నట్లుగాను, పైనాన్సు డిపార్టుమెంటులో పెండింగుగా వున్నట్లుచెప్పారు. అందువల్ల ఆర్థికమంత్రిగారు శ్రద్ధగా ఆలోచించి మద్రాసునుంచి సత్యవీడు తాలూకా వచ్చిన ఉపాధ్యాయులకు రావలసిన స్కేల్సు అవి సవరించి ఈసమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

Sri G. Siviah :—Sir, I would like to respectfully submit that Sri K. Vijayabhaskara Reddi, the Minister for Finance, tried his bes o explain the position of the State. At the same time, I have expected

him to present a budget to build up socialism in Andhra Pradesh. He has not done that. He is still in the sleepy mood of the old order. I would like to say just one sentence of Lord tennyson : "The old order changeth yielding place to new; God fulfils himself in many ways. lest one good custom corrupt the world." If he has got that in view, I think the time will come for the people to change the order.

Mr Chairman —The hon. Member will contiune his speech tomorrow. The House now stands adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned to meet at Half-past Eight of the clock on Friday the 27th February, 1970).